RNI.No.TELTEL/2000/00272

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)

You can download news from our 'AMS News Agency'

Logon to our website and registar.

www.ashishmediaservices.blogspot.com

Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.

- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్

సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :102 || హైదరాబాద్ || మంగళవారం, మే 20, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



అందాల పోటీలే కాదు..

## అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం
- ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇది
- రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్

## దేశంలో తెలంగాణ నంబర్ వన్



- గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే
- అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడింది
- పండిన సన్నబియ్యం ప్రతి పేదవాడికీ అందిస్తున్నాం
- నిత్యావసర సరకుల ధరలు పెరగకుండా నియంత్రించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్
- శాంతి భద్రతల విషయంలో దేశంలో మన రాష్ట్రం నంబర్ వన్.

నాగర్ కర్నూల్:

అభివృద్ధిలో పాలమూరు ఎంతో వెనకబడిందని.. ఈ ప్రాంత అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. పాలమూరు బిడ్డల చెమటతోనే ప్రాజెక్టుల నిర్మాణం చేస్తున్నామని.. మీరు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా ఉన్నాయని ఉద్ఘాటించారు. నల్లమల అంటే ఒకప్పుడు వెనకబడిన ప్రాంతమని, ఎవరో వచ్చి నల్లమలను అభివృద్ధి చేయాలని అనేవారే కానీ అభివృద్ధి చేయలేదని చెప్పారు. ఇవాళ(సోమవారం) నాగర్ కర్నూల్ జిల్లాలోని అమ్రాబాద్ మండలం మాచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించారు. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల సమగ్రాభివృద్ధికి రూపొందించిన 10 అంశాలతో నల్లమల డిక్లరేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రులు ఆవిష్కరించారు. అలాగే స్వయం సహాయక సంఘాలకు రూ.119 కోట్ల రుణాలు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని తాను గర్వంగా చెప్పుకుంటానని ముఖ్యమంత్రి అన్నారు. పోడు రైతులకు బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని మండిపడ్డారు. గిరిజనుల కోసం ప్రత్యేక పథకాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అని గుర్తు చేశారు. అచ్చంపేటలో ప్రతి రైతుకూ సోలార్ విద్యుత్ అందించి తీరుతామని స్పష్టం - మిగతా3లో

## ప్రమాదంలో పాలిటిక్స్

- ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు
- పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు
- ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు
- అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు.

హైదరాబాద్

ప్రమాదం అనేది తెలియకుండానే జరుగుతుంది. కానీ ప్రమాదంలోనూ రాజకీయాన్ని వెతుక్కునే వారు నేతలు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రమాదాలను ఎవరూ ఆపలేరు. పాలకులు ఎన్ని సమీక్షలు నిర్వహించినా, ఎన్ని చర్యలు చేపట్టినా అనుకోకుండా జరిగే ప్రమాదాలను ఆపడం ఎవరి తరమూ కాదు. కానీ మన రాజకీయ నేతలున్నారే.. వారికి పొలిటికల్ పుడ్డు కావాలి. ప్రమాదాన్ని ప్రమాదంలా చూడరు. అందులోనూ అధికార పార్టీ తప్పులను వెదికే ప్రయత్నాలు చేస్తుంటారు. వారి హయాంలో జరిగిన ప్రమాదాల సంగతిని మాత్రం గుర్తుకు రావు. ప్రమాద స్థలిని సందర్శించి ప్రభుత్వ వైఫల్యం అంటూ గొంతెత్తి అరవడం రాజకీయ నేతలకు ఒక ఫ్యాషన్ గా మారింది. ప్రమాదం జరిగినప్పుడు అన్ని రాజకీయ పార్టీలు బాధితులకు అండగా నిలవాలి. - మిగతా3లో



## జూన్ 2న గిరిజన యువతకు 1000 కోట్లు మంజూరు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

అచ్చంపేట

తెలంగాణ గడ్డపై దశాబ్దాలుగా ఉన్న దున్నేవానికి భూమి నినాదాన్ని ఇందిరా సౌర గిరి జిల్లా వికాసం వంటి పథకాల ద్వారా చట్టాలుగా అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. అచ్చంపేట నియోజకవర్గము లో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభ బహిరంగ సభలో అయన పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై ఉన్న నినాదాలు చట్టాలుగా మారాలంటే మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండాలి. నల్లమల డిక్లరేషన్ను తూచా తప్పక పాటించి నాలుగు సంవత్సరాల్లో ఈ రాష్ట్ర గిరిజనులకు - మిగతా3లో

## మేం పాక్‌కు ముందే చెప్పలేదు



- ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చాం
- దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుంది
- రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు

## మే 31 న టీజేఎఫ్ రజతోత్సవాలు: అల్లం నారాయణ

హైదరాబాద్, మే 19 (వుదయం పతినిధి): తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం నిర్వహించిన చారిత్రాత్మక పాత్రను తెలియజేయడం కోసం మే 31 న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నామని మీడియా అకాడమీ మాజీ చైర్మన్, ఫోరం అధ్యక్షులు అల్లం నారాయణ చెప్పారు. 2001 మే 31న ప్రారంభమైన తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ తెలంగాణ రాష్ట్రం సాధించేంత వరకు, 2014 దాకా ఎన్నో సందర్భాల్లో క్రియాశీలక పాత్ర పోషించిందని అల్లం నారాయణ తెలిపారు. వివిధ ప్రజా సంఘాలను, రాజకీయ పార్టీలను, విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకు వచ్చి తెలంగాణ ఉద్యమంలో టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించింది ఆన్నారు. మాక్ అసెంబ్లీ, ఛలో ఢిల్లీ, సాగర హారం, అసెంబ్లీ ముట్టడి వంటి కార్యక్రమాలను చేసిన ఘనత జర్నలిస్ట్ ఫోరందని అల్లం నారాయణ అన్నారు. ఉద్యమం చల్లబడ్డప్పు అల్లా టీజే ఎఫ్ కీలకపాత్ర పోషించి ఉద్యమాన్ని ముందుకు నడిపింది అల్లం నారాయణ గుర్తు చేశారు. ఇలాంటి ఎన్నో విషయాలను సమాజానికి మరోసారి తెలియజెప్పడానికి హైదరాబాద్ నెక్ల్ స్ రోడ్డు లోని జలవిహార్ లో ఈ నెల 31న టీజే ఎఫ్ రజతోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అల్లం నారాయణ తెలిపారు.తెలంగాణ జర్నలిస్టుల ఫోరమ్ చేసిన ఉద్యమం మిగతా ఉద్యమాలకు ఒక దిక్సూచి లాంటిదని







టీజే ఎఫ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్ అన్నారు. మే 31న జలవిహార్ లో నిర్వహించే టీజే ఎఫ్ రజతోత్సవాల పోస్టర్ ను సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అల్లం నారాయణ, చంటి క్రాంతి కిరణ్, టీయూ డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, ఎ. రమణ కుమార్, పి.శశికాంత్, ఎం.వి.రమణ, కోశాధికారి పి.యోగానంద్, జాయింట్ సెక్రటరి యార నవీన్ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యుడు అవ్వారి భాస్కర్, టీయూ డబ్ల్యు జే హైదరాబాద్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాకేష్ రెడ్డి, సోమేశ్వర్, కోశాధికారి బాబు రావు, కళ్యాణ్ చక్రవర్తి, చిన్న పత్రికల సంగం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఆగస్టిన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం ఆదేశాలు
- విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీంకోర్టు విచారణ
- న్యాయవ్యవస్థకు ఉన్న స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి, గౌరవాన్ని నిలబెట్టడానికి న్యాయమూర్తుల జీతాల మాదిరిగానే, పదవీ విరమణ తర్వాత ప్రయోజనాలు కూడా ఒకేరకంగా ఉండాలి

# సంపాదకీయం

## బహుప్రాయోజితాలు.. తేనెటీగలు

భూమి మీద బతికే హక్కు మానవులకు ఎంత ఉందో, మిగతా జీవులకు కూడా అంతే ఉంది. మనిషి తన కోసమే జీవిస్తా డు. కానీ మిగతా జీవరాశులు అవి జీవిస్తూ సహచర ప్రాణులకు జీవనాధారంగా ఉపయోగపడుతున్నాయి. కొన్ని జీవులు ప్రత్యేకించి, తమ కోసం కాకుండా మానవులకు మిక్కిలి ఉపయోగార్ధమే జీవిస్తాయి. అలాంటి వాటిల్లో ముఖ్యమైనవి తేనెటీగలు. వాటిని కాపాడు కోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రకృతి వరప్రసాదాల్లో తేనె ఒకటి. ఎలాంటి కల్తీకి లోనుకానిది, బలవర్ధక ఆహారం కూడా. స్వచ్ఛ మైన తేనె ఆరోగ్య ప్రదాయిని. తేనె వాడకం ఈ నాటిది కాదు. అనాది నుంచి కూడా వాడుకలో ఉంది. శిలాయుగం చివర్లోనే అడవి తేనె సేకరణ జరిగిందని చెప్పడానికి ఆధారాలున్నాయి. సుమారు పది వేల సంవత్సరాల మొదలు, యాభై వేల సంవత్సరాల ముందునుంచి తేనె మాధుర్యాన్ని చవి చూస్తూ ఉన్నారని చెప్పవచ్చు. స్పెయిన్‌లోని వలెన్సియా అనే ప్రాంతంలోని గుహలో అడవి తేనె వేటకు సంబంధించిన చిత్రాలున్నాయి. ఇవి 8 వేల సంవత్సరాల నాటివని చారిత్రకులు నిర్ధారించారు కూడా. తేనెలో కాల్షియం, రాగి, ఇనుము, మెగ్నీషియం, మాంగనీస్, భాస్వరం, పొటాషియం, జింక్, సల్ఫర్, సోడియం, సిలికాన్ వంటి ఖనిజ లవణాలు, థైమీన్, రిబోఫ్లావిన్, పైరిడాక్సిన్, పాంటోథెనిక్ యాసిడ్, నికోటెనిక్ యాసిడ్... లాంటి విటమిన్లూ పుప్పొడి ద్వారా చేరిన ప్రోటీన్లూ అమైనోఆమ్లాలూ ఎంజైములూ ఉంటాయి. తేనె సంపూర్ణ పోషక పదార్ధమని, తిరుగులేని ఔషధ గుణాలు కలిగి ఉన్నదని తెలుసుకున్నాక దాని వాడకం అధికమైంది. తేనెలో నాలుగు రకాలు ఉన్నాయి – పట్టు తేనె, పుట్ట తేనె, కర్ర తేనె, తొర్ర తేనె. పట్టు తేనె ఈగలు పెద్దవిగా ఉండి, సాధారణంగా చెట్ల కొమ్మలకు, నగరాల్లో ఇళ్ళ పై కప్పులకు తెరలను నిర్మించుకుంటాయి. పుట్ట తేనె ఈగలు అడవుల్లో తమ తెరను గుహల్లోను, చీమల పుట్టల్లోనుబీ కర్ర తేనె ఈగలు చిన్నవిగా ఉండి చెట్ల కొమ్మలకు తమ చిన్న తెరను నిర్మించు కుంటాయి. తొర్ర తేనె ఈగలు అడవుల్లో చెట్ల తొర్రల్లో నిర్మించు కుంటాయి. పట్టు తేనె రుచికి కొద్ది వగరుగా ఉంటుంది. మిగిలిన మూడు రకాల తేనెలు తీపిగా ఉంటాయి. తేనె రకాల్లో పుట్ట తేనె శ్రేష్టమని చాలా మంది భావిస్తారు. 1934, మే 20న తేనెటీగల పెంపకంలో నిపుణుడైన అంథొన్ జంసా స్లొవేనియాలో జన్మించాడు. 2017, డిసెంబరులో ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలు, మే 20ను ప్రపంచ తేనెటీగ రోజుగా గుర్తించాలన్న స్లోవేనియా ప్రతిపాదనను అమోదించాయి. మానవాళికి ఎంతో మేలు చేసున్న తేనెటీగలను కంటికి రెప్పలా కాపాడు కోవాలన్న ఉద్దేశ్యంతో ఐక్యరాజ్య సమితి ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది. 2018, మే 20న తొలిసారిగా ప్రపంచ తేనెటీగ దినోత్సవం జరుపబడింది. జీవావరణ వ్యవస్థలో తేనెటీగలు, ఇతర పరాగరేణు సంపర్క కారకాల పాత్రను గుర్తించడమే ఈ రోజు యొక్క ఉద్దేశం. తేనెటీగలు ఆర్థికపరంగా మానవులకు సహాయ పడుతున్న ఉత్పాదక కీటకాలు. ఇవి పూల నుంచి మకరందాన్ని సేకరించి తేనెపట్టులో ఉంచి తేనెగా మారుస్తాయి. ఇవి సంతానోత్పత్తి కోసం తేనెపట్టును ఏర్పరచు కొంటాయి. తేనెటీగలు సాధారణంగా ఒక రాతికిగాని, భవనాలకు, చెట్టుకు తేనెపట్టును నిర్మిస్తాయి. ఒక్కొక్క తేనెతెట్టులో దాదాపు 50వేల తేనెటీగలు ఉండొచ్చు. ఒక్కొక్క తేనెపట్టులో మైనంతో చేసిన షడ్భుజాకారపు కక్ష్యలు అనేకం ఉంటాయి. రెండు రకాలుగా: 1. తేనెను, పుప్పొడి రేణువులను నిల్వ ఉంచేవి. 2. పిండ సంరక్షణకు ఉపయోగపడేవి. ఇవికాక రాణీ ఈగ కోసం పెద్ద కక్ష్య ఒకటి ఉంటుంది. తేనెటీగ ఆహారం దాచుకునే ఒక పద్దతే తేనె తయారయ్యే ప్రక్రియ. మొదట తేనెటీగల పువ్వుల నుంచి మకరందాన్ని తాగుతుంది. తర్వాత ఆ మకరందాన్ని తన తో పాటు తేనెసంచిలో మోసుకుని తీసుకు వస్తుంది. ఈ సంచి తేనెటీగల కడుపులో జీర్ణశయానికి వెలుపల ఉంటుంది. ముందుగా తేనెటీగ కడుపులో ఉన్నప్పుడే మకరందం తేనెగా మారుతుంది. మకరందంలో ఉండే చక్కెర పదార్ధానికి రసాయనిక చర్య జరిగిన తర్వాత మధువులో ఉండే నీరు పూర్తిగా తీయ బడుతుంది. తేనెతుట్టెకు ఉన్న ద్వారాల వేడి లోపలికి ప్రవేశించడంతో ఈ నీరు పూర్తిగా అవిరైపోతుంది. దీని వల్ల తేనె చాలా కాలం నిల్వ ఉంటుంది. తేనెటీగ తేనెతుట్టెలో మకరందాన్ని తేనెగా మార్చుకుని దాచు కుంటుంది. ఒక్కోసారి తేనెటీగలకు పువ్వుల మకరందం లభించి నప్పుడు రకరకాల పురుగుల నుంచి చెట్ల నుంచి తియ్యటి ద్రవాలను సేకరిస్తుంటాయి. ఒక్క తేనెతుట్టె ఏర్పడడానికి కొన్నివందల తేనెటీగలు వేలసార్లు అటు ఇటు తిరుగు తుంటాయి. ఆహారం కోసం తేనెటీగలు ఎంతో కష్టపడు తుంటాయి. తేనెతుట్టె లోంచి తేనెను తీయడానికి రకరకాల పద్దతులను అనుసరి స్తుంటారు. తేనె పూర్తిగా పువ్వులపై ఆధారపడి ఉంటుంది. పువ్వులు ఎక్కువగా పూసేచోటే తేనె తుట్టెలు కనిపిస్తుంటాయి. తేనెకు మన ఆహార పదార్ధాలలో ప్రాధాన్యత ఎంతో ఉంది. తేనెలో విటమిన్‌లు, ఎంజైమ్‌లు, ప్రోటీన్స్, ఆసిడ్, చక్కెర మొదలైనవి ఉన్నాయి. మకరందాన్ని బట్టి తేనె రంగు ఆధారపడి ఉంటుంది.పరాగ సంపర్క ప్రక్రియ మనం తినే పండ్లు, కూరగాయలు లేదా ధాన్యాలకు దోహదం చేస్తుంది. చెట్ల మొక్కల పుప్పొడి కణాలను ఒక మొక్క నుండి మరొక మొక్కకు రవాణా చేయడానికి తేనెటీగలు సహాయ పడతాయి. ఒక తేనెటీగ ఒకే పువ్వు మీద కూర్చున్నప్పుడు, పుప్పొడి కణాలు దాని పాదాలకు, రెక్కలకు అంటు కుంటాయి. అది మరొక మొక్కకు ఎగిరినప్పుడు, పుప్పొడి కణాలు ఆ మొక్కలోకి వెళ్లి దానిని సారవంతం చేస్తాయి, దీనివల్ల పండ్లు మరియు విత్తనాలు ఏర్పడతాయి. తేనెటీగలు వ్యవసాయానికి కూడా ఇతోధిక సహకారం అందిస్తు న్నాయి. ప్రపంచ వ్యవసాయంలో 70 శాతం కీటకాలు – పురుగులపై ఆధారపడి ఉన్నాయి. తేనెటీగ ఎలాంటి వ్యాధికారక బాక్టీరియా లేదా వైరస్ ను వదలదు. నేడు తేనెటీగల లాంటి చిరు కీటకాలు వివిధ కారణాల వల్ల ప్రాణాలు విడుస్తున్నాయి. రసాయనాల వాడకం, కాలుష్యం, ముఖ్యంగా నెట్వర్క్ ల లాంటి మరెన్నో కారణాలతో మానవుని విపత్కర వింత చర్యలకు బలి అవు తున్నాయి. క్రమేపీ కనుమరుగై పోతున్నాయి.... మనం తినే వంద రకాల ఆహార పదార్థాల్లో సుమారు డెబ్బైపదార్థాలు కేవలం తేనెటీగల వల్ల కలిగే మొక్కల పరాగ సంపర్కం వల్లే ఉత్పత్తి అవుతున్నాయి. ప్రాణాన్ని ప్రసాదించే చిరు జీవులను మన చేతులారా మనమే నాశనం చేసుకోడం బాధాకరం. తేనెటీగలు, తుమ్మెదలు, తూనీగలు తదితర కీటకాలను 'పాలినేటర్స్' అని అంటాము.. పొలాల్లో ఉపయోగించే హానికార రసాయనాలు, వాయు కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, కరువు, కీటకాల నివాసాలను రూపుమాపడం తదితర కారణాల వల్ల పాలినేటర్స్ అనూహ్య స్థాయిలో మత్యువాత పడుతున్నాయని కాలిఫోర్నియా యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తేనెటీగల పెంపకం పర్యావరణం పై సానుకూల ప్రభావం చూపుతుంది. పూలు పూచే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో తోడ్పడతాయి. ఆ విధంగా,. పొద్దు తిరుగుడు వంటి పంటలలో, వివిధ పండ్ల జాతులలో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం దోహద పడుతుంది. తేనెటీగల పెంపకం వ్యవసాయాధార పరిశ్రమ. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండడంతో, తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా భావిస్తారు. తేనెటీగల పెంపకం నుంచి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె, మైనము ముఖ్యమైనవి. రైతులు అదనపు ఆదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టవచ్చు. తేనెటీగలను పొలంలో లేదా ఇంటివద్ద పెట్టెలలో పెంచవచ్చు.

# తాత్విక కవిత్వానికి మార్గదర్శి

తెలుగు సాహిత్యంలో తాత్విక భావనలకు, మానవీయ విలువలకు ఒక మౌలిక రూపాన్ని ఇచ్చిన మహాకవి అబ్బూరి రామకృష్ణారావు (మే 20, 1896 – ఏప్రిల్ 30, 1979). కవిగా, పండితుడిగా, విమర్శకుడిగా, నాటక కర్తగా, గ్రంథాలయ శాస్త్రవేత్తగా, ఆచార్యుడిగా ఎన్నో రంగాల్లో ఆయన రచనా సామర్థ్యం వెలిసింది. ఆధునిక ఆంధ్ర సాహిత్య నిర్మాణానికి ఆయన పునాది వేశారు. గురజాడ అప్పారావు, రాయప్రోలు సుబ్బారావులతో కలసి అబ్బూరిని ఆధునిక తెలుగు కవిత్వ త్రయంగా పరిగణిస్తారు. సంప్రదాయ భావనల్ని ఆధునిక విశ్లేషణతో కలిపి, తాత్విక అంశాలను కవిత్వంలో కలపడం ఆయన ప్రత్యేకత. అబ్బూరి రామకృష్ణారావు గుంటూరు జిల్లా తెనాలి తాలూకాలోని అనంతవరం గ్రామంలో 1896 మే 20న జన్మించారు. ఆయన తండ్రి లక్ష్మీనరసింహా శాస్త్రి ఒక సంస్కృత పండితుడు. చిన్నతనం లోనే తిరుపతి వెంకట కవులతో పరిచయం ఏర్పడింది. మైసూరు సంస్కృత కళాశాలలో విద్యాభ్యాసం చేసి, అక్కడ రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మతో స్నేహితుడయ్యారు. తెలుగు, సంస్కృత భాషలలో పటిమతో పాటు ఇంగ్లీషు మీద కూడా మంచి పట్టు సంపాదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో తెలుగు భాషాధ్యాపకుడిగా, అనంతరం లైబ్రేరియన్‌గా, విద్యా సంస్కర్తగా సేవలందించారు. ఆయన నాటక రంగంలో కూడా విశేషంగా పాల్గొన్నారు. నాటక రచయితగానే కాకుండా, నటుడిగా, ప్రయోక్తగా కూడా ఆయన సారథ్యం వహించారు. అభ్యుదయ రాజకీయ ఆలోచనలకు అబ్బూరి దగ్గరగా ఉన్నారు. మానవతా వాదాన్ని ఆయన రచనల్లో స్థిరంగా నిలిపారు. భారతీయ మానవతా భావనలకే కాక, మైఖేల్ బకునిన్, ఎం.ఎన్.రాయ్ వంటి అభ్యుదయ వాదుల ఆలోచనలూ ఆయన రచనల మీద ప్రభావం చూపాయి. ఎం.ఎన్.రాయ్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలుండడం వల్ల ఆయన రచనల్లో సామాజిక విశ్లేషణ గాఢంగా కనిపిస్తుంది. తెలుగు కవిత్వానికి అబ్బూరి రామకృష్ణారావు చేసిన సేవ విశిష్టమైనది. తాత్వికతతో కూడిన భావ కవిత్వాన్ని ఆయన ప్రచురించారు. నన్నయ నాటి అక్కరలలోని కవిత్వ పద్ధతులకు కొత్త దారి చూపుతూ, నూతన ఛందస్సులు, భిన్న శైలులను ఆవిష్కరించారు. ఆయన పదాల లోతు, సంస్కృత శైలి గాంభీర్యంతో కూడిన కవిత్వం తెలుగు పాఠకులపై లోతైన ప్రభావాన్ని చూపింది. "జీవిత ధ్యానం", "మార్గదర్శి", "దీపిక" వంటి కవితా సంపుటులు తాత్విక భావ జాలానికి నిలువెత్తు నిదర్శనాలుగా నిలిచాయి. భావ వ్యక్తీకరణలో ఆయన ప్రఖ్యాతి పొందిన "ఊహా గానము – పూర్వప్రేమ" పద్య గీతాలు, "మల్లికాంబ" వంటి ఖండ కావ్యాలు, "నదీ సుందరి" వంటి నాటకాలు, "మంగళ సూత్రం" వంటి కథా రచనలు తెలుగు సాహిత్యంలో విలక్షణ స్థానాన్ని సంపాదించు కున్నాయి. "సూర్యరాజు చెప్పిన కథలు", "కల్పనా కథలు", "ఎర్రగన్నేరు", "మేఘా లేఖ్యములు" వంటి రచనలు అబ్బూరి భావ పరిపక్వతను నిబద్ధతతో కలిపిన మిశ్రమంగా నిలుస్తాయి. విమర్శనా రచనలలో ఆయన ప్రవేశం సాహిత్య విశ్లేషణకు కొత్త లోతు అందించింది. కవిత్వాన్ని కేవలం హృదయ స్పందనగా కాక, తాత్వికమైన, మానవీయమైన స్పందనగా అర్థం చేసుకోవడంలో ఆయన విమర్శన శైలికి ప్రత్యేకత ఉంది. అభ్యుదయ రచయితల సంఘ నిర్మాణంలో, వారి మానిఫెస్టో రూపకల్పనలో అబ్బూరి కీలకంగా వ్యవహరించారు. శ్రీశ్రీ వంటి ఎందరో కవులు అబ్బూరి ప్రభావాన్ని గురువుగా పేర్కొన్నారు. సాహిత్య సంస్థల కార్యకలాపాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్ర సాహిత్య అకాడమీ, ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, తెలుగు సాహిత్య పరిషత్తు నాయకులుగా సేవలందించారు. విద్యారంగంలో ఆయన చేసిన సేవలు విశేషమైనవి. ఆంధ్ర విశ్వవిద్యాలయంతో పాటు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కూడా ఆయన మేధో సంపద విద్యార్థులకు ప్రసాదించారు. తాత్వికత, విమర్శ, నాటక, కవితా రంగాలలో అందించిన బహుముఖ సేవల వల్ల ఆయన తెలుగు సాహిత్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారు. 1979 ఏప్రిల్ 30న అబ్బూరి రామకృష్ణారావు కన్నుమూశారు. కానీ ఆయన రచనల కాంతి ఇంకా తెలుగు భావజాలాన్ని అలంకరిస్తూనే ఉంది. భావ ప్రకాశనకు గంభీరతను జోడించిన వారి రచనలు భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. అబ్బూరి రామకృష్ణారావు వ్యక్తిత్వం, రచనా వైవిధ్యం, తాత్విక దృక్పథం తెలుగు సాహిత్యానికి అపూర్వమైన కానుక. ఆయన వారసత్వం భావ ప్రపంచానికి మాత్రమే కాదు సామాజికంగా కూడా దారి నిర్దేశకంగా నిలిచినదే.

# ఎయిడ్స్ టీకా అందని ద్రాక్షేనా?

ఏయిడ్స్ (అక్వైర్డ్ ఇమ్యూనో–డెఫిసియన్సీ సిండ్రోమ్) వ్యాధికి కారణమైన హెచ్ఐవి (హూమన్ ఇమ్యూనో వేరస్) వైరస్ బయట పడి 30 ఏండ్లు అయ్యింది. హెచ్ఐవి–ఏయిడ్స్కు కొంత వరకు చికిత్స, నివారణ మార్గాలు ఉన్నప్పటికీ నేటికీ ఒక నిర్దిష్టమైన టీకా అందుబాటులోకి రాలేదు. ఏ క్షణంలోనైనా హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా అందుబాటులోకి రావచ్చని పరిశోధకులు, వైద్యులు, వైద్య ఆరోగ్య నిపుణులు వాగ్దానం చేస్తున్నప్పటికీ ఆ టీకా వార్త మాత్రం సత్యదూరంగానే కనిపిస్తున్నది. హెచ్ఐవి–ఏయిడ్స్ నేటికీ ఒక ప్రధాన ప్రజారోగ్య సమస్యగా పౌర సమాజాన్ని పట్టి పీజిస్తున్నది. నేటికీ దక్షిణ ఆఫ్రికాలో 7.7 మిలియన్ల హెచ్ఐవి–ఏయిడ్స్ రోగులు ఉన్నారని, ప్రపంచవ్యాప్తంగా 39.9 మిలియన్ల అభాగ్యులు దీని విషవలయంలో చిక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నారని తెలుసుకోవాలి.నేడు హెచ్ఐవి సోకిన వారికి ఆంటీ–రిట్రో వైరల్ థెరపీ అందుబాటు లో ఉన్నప్పటికీ పూర్తి స్థాయి హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా మాత్రం నేటికీ అందుబాటులోకి రాలేదు. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా ప్రాధాన్యాన్ని గుర్తించిన నాటి అమెరికన్ అధ్యక్షుడు బిల్ క్లింటన్ చొరవతో 1998 నుంచి ప్రతి ఏట 18 మే రోజున ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం లేదా ప్రపంచ హెచ్ఐవి టీకా అవగాహన దినం పాచించుట ఆనవాయితీగా మారింది. 18 మే ఒక ప్రపంచ ఏయిడ్స్ టీకా దినమా కాదు, హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడానికి మరోసారి పునరంకితం కావలసిన సందర్భమనివతెలుసుకోవాలి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా సుసాధ్యం కావడానికి పరిశోధకులు, వైద్య వృత్తి నిపుణులు, క్లినికల్ రడపరీక్షల విభాగాలు, పౌర సమాజం సమైక్యంగా నిలువవలసిన అవసరాన్ని గుర్తు చేస్తున్న ప్రపంచ ఏయిడ్స్ టీకా దినం మన సహకారాన్ని కోరుతున్నది. నేటికీ హెచ్ఐవి–ఏయిడ్స్ రోగంతో పాటు క్యాన్సర్, డెమెన్సియా, పార్కిన్సన్, అస్తమా లాంటి పలు వ్యాధులకు నిర్దిష్టమైన చికిత్సలు కాని, టీకాలు కాని అందుబాటులో లేవు, ఉపశమన దక్షత మాత్రమే కలిగించే చికిత్సలు ఉన్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్కు టీకాను రూపొందించడానికి ప్రధాన అడ్డుగా నిలుస్తున్నది హెచ్ఐవి వైరస్ త్వరగా మ్యుటేషన్ కావడమనే లక్షణమే అని గమనించాలి. అయినప్పటికీ ఎంఆర్ఎన్ఎ, బిఎన్ఎబిఎస్, మెసాయిక్, విఆర్సి01, ఎఎంపి ట్రయల్స్ లాంటి పద్దతుల ద్వారా హెచ్ఐవి–ఏయిడ్స్ ఆరోగ్య సమస్యకు టీకాలను రూపొందించా ప్రయత్నాలు వేగంగా జరుగుతున్నాయి. హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా రూపొందించడంలో ప్రతిబంధకాలు నిధుల కొరత, అపోహలు, సమాచార కొరత లాంటివి నిలుస్తున్నాయి. శాస్త్రజ్ఞుల సమాజం పట్టుదలతో టీకా పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ పౌర సమాజ సంఘీభావం, వ్యాప్తిని అడ్డుకోవడం, అందుబాటులో ఉన్న చికిత్సలను విధిగా తీసుకోవడం, టీకా రూపొందించడానికి అవసర పాలసీలను తీసుకురావడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పట్ల నెలకొన్న అపోహలను రూపుమాపడం, రోగులకు భరోసా కల్పించడం, హెచ్ఐవి–ఏయిడ్స్ పరీక్షలు చేయించుకోవడం, టీకా రూపకర్తల కృషిని గుర్తించడం నిరంతరం కొనసాగాలి. హెచ్ఐవి–ఏయిడ్స్కు సరైన నిర్దిష్టమైన చికిత్సలు లేదా టీకాలు లేకపోయినప్పటికీ ఉపశమన లేదా నియంత్రణకు వైద్యం ఇవ్వడం జరుగుతోంది. నేడు శాస్త్రజ్ఞులు, వైద్య నిపుణులు, క్లనికల్ పరీక్షల విభాగాలకు సవాలుగా నిలుస్తున్న హెచ్ఐవి–ఏయిడ్స్ టీకా కలలు త్వరలోనే సుసాధ్యం కావాలని, హెచ్ఐవి–ఏయిడ్స్ మరణాలు లేని ప్రపంచం రావాలని కోరుకుందాం, మన వంతు కర్తవ్యాలను నిర్వహిద్దాం. హెచ్ఐవిని అడ్డుకొని, ఏయిడ్స్కు చరమగీతం పాడే రోజు రావాలని ఆశిద్దాం.

# తెలుగు చిత్ర సీమలో వెలుగులు నింపిన "సిరి వెన్నెల"

### మే 20... సిరి వెన్నెల సీతారామ శాస్త్రి జయంతి

సిరివెన్నెల సీతారామశాస్త్రి అసలు పేరు చంబోలు సీతారామ శాస్త్రి. విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి మండలంలో మే 20, 1955 వ తేదీన వేద పండితుడు, డా.సి.వి.యోగి, అమ్మాజి (సుబ్బలక్ష్మి)కి జన్మించారు. అనకాపల్లి లోని మున్సిపల్ స్కూల్‌లో పాఠశాల విద్యను పూర్తి చేశారు. ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో చేరి, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువును మధ్యలోనే ఆపేశారు. అనంతరం అనకాపల్లిలోని బీఎస్ఎన్ఎల్ శాఖలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో ఆర్ఎస్ఎస్‌లో చురు కైన పాత్ర పోషించారు. చిన్నతనం నుంచి సందేశాత్మక, దేశభక్తి గీతాలు రాయడం సీతారామశాస్త్రికి అలవాటు. అనేక కార్యక్రమాల్లో సైతం సొంతంగా పాటలు రాసి అలపించేవారు. 1983లో కాకినాడలో జరిగిన ఒక కార్యక్రమంలో సినీ దర్శకుడు కళాతపస్వి కె.విశ్వనాథ్ ను కలిసే అవకాశం కలుగగా, సీతారామ శాస్త్రి ప్రతిభను కె.విశ్వనాథ్ గుర్తించారు. ఆయన చిత్రంలో పాటలు రాసే అవకాశం ఇచ్చారు. సిరివెన్నెల సినిమాలో ఆయన రాసిన పాటలు ఎంతగానో జనాదరణ పొందాయి. అలా ఆ సినిమా పేరే సీతారామశాస్త్రి ఇంటి పేరుగా మారింది. రాసిన తొలి పాట 'విధాత తలపున'కే నంది అవార్డు దక్కించుకున్న ఘనత సీతారామ శాస్త్రికే దక్కిన అరుదైన గౌరవం. మూడున్నర దశాబ్దాల సినీ జీవితంలో 800కు పైగా చిత్రాలలో, సిరివెన్నెల మూడు వేలకు పైగా పాటలు రాశారు. విరించినై = బ్రహ్మను నేనై, విర చించితిని = రచించితిని, ఈ కవనం = ఈ కవిత్వం, విపంచినై = వీణనై, వినిపించితిని = వినిపిస్తున్నా, ఈ గీతం =ఈ పాటను అంటూ బ్రహ్మగా కొంగ్రొత్త రచనల పరంపర సృష్టించి, చదువుల తల్లి వీణ సాయంతో వినిపించడం ప్రారంభించిన సిరివెన్నెల సినీ లోకానికి, తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచిపోయే సుమధుర



గీతాలెన్నింటినో రాశారు. తెలుగులో ప్రజానీకానీకి తెలిసిన, తెలియని సాహిత్య ప్రక్రియలన్నింటినీ పలకరించారు, ప్రజల హృద యాలకు చేర్చారు సిరివెన్నెల. విధాత తున ప్రభవించినది... అంటూ ఆయన రాసిన మొదటి పాటే తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో ఆయనకు స్థానం సంపాదించి పెట్టింది. విధాత త౹న ప్రభవించినది.. సిరివెన్నెల రాసిన తొలి పాట. చివరిసారిగా.. అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ చిత్రంలో చిట్టు అడుగు అనే పాట రాశారు. చాలా రకాల పాటలను రాసారు. సంప్రదాయ కవిత్వం దగ్గర నుండి జానపద గీతాల వరకు అన్నింటి లోనూ తన ప్రతిభను నిరూపించు కున్నారు. పండితుల నుండి పామరుల వరకు అందరిని అలరించిన విశిష్ట శైలి ఈయన సొంతం. తన ఉత్తమ విమర్శకు రాలిగా తన భార్య 'పద్మావతి'ని పేర్కొనే సీతారామశాస్త్రి తన గురువుగా శ్రీ వై. సత్యారావు అని చెప్పేవారు. ప్రముఖ తెలుగు, హిందీ చలనచిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన గాయం తెలుగు సినిమాలో నిగ్గదీసి అడుగు ఈ సిగ్గు లేని జనాన్ని... అని పాట పాడే ప్రభావ శీలమయిన పాత్రలో తను వ్రాసి నటించగా, తను వ్రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం లభించటం విశేషం. సినీ సాహిత్య రంగంలో చేసిన సేవలకు గానూ కేంద్ర ప్రభుత్వం సిరివెన్నెల సీతారామశాస్త్రిని పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఆయన సినీ కెరీర్‌లో మొత్తం 11 నంది అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అందు కున్నారు. ఉత్తమ గేయ రచయితగా :1986 సిరివెన్నెల, 1987 – శ్రుతిలయలు, 1988 – స్వర్ణకమలం, 1993 – గాయం, 1994 – శుభలగ్నం, 1995 – శ్రీకారం, 1997 – సింధూ రం, 1999 – ప్రేమకథ, 2005 – చక్రం, 2008 – గమ్యం, 2013 – సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు చిత్రాలలో ఆయన రాసిన పాటలకు , ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారాలు, ఆయనకు లభించాయి. 2005 – నువ్వొస్తా నంటే నేనొద్దంటానా, 2008 – గమ్యం – ఎంతవరకు, 2009 – మహాత్మ – ఇందిరమ్మ, 2015 – కంచె దక్షిణాది ఫిల్మ్‌ఫేర్ పురస్కారాలు పొందారు. తెలుగు సినీ వినీలాకాశంలో మూడున్నర దశాబ్దాల పైగా వేలాది పాటలు రాసిన చేయి తిరిగిన కలంగా, తెలుగు పాటల పూదో టలో ఒక ఆకర్షణీయ, అందమైన పుష్పమై నిలిచిన ప్రముఖ సినీ గేయ రచయిత సిరివెన్నెల సీతారామ శాస్త్రి ఊపిరితిత్తుల క్యాన్సర్ కారణంగా హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో 2021 నవంబర్ 24న చేరి, నవంబర్ 30 సాయంత్రం ఆరోగ్య పరిస్థితి ఒక్కసారిగా విషమించి మరణిం చారు. అనుక్షణం గుర్తుకు వచ్చే అద్భుత గీతాలను తెలుగు వారికి అందించి భువిని వదిలి శాశ్వతంగా వెళ్ళి పోయారు.

# ఆంధ్రులకు గర్వకారణం..

### 'ఆంధ్రకేసరి' ప్రకాశం మే 20... ఆంధ్రకేసరి టంగుటూరి వర్ధంతి

టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండోయేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంతరావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయశాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకమారు ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్కచేయని ఆంధ్రనాయకులలో మొదటివారు ప్రకాశం. 1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చాడు. అతని సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. శ్రీయుతులు ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగాడమ్మ. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు. స్వంత పార్టీలోని అంతర్గత రాజకీయాలకు ఆయన ప్రభుత్వం బలయ్యాక, పార్టీ నుండి బయటకు వచ్చి, స్వంతంగా ప్రజాపార్టీని స్థాపించారు. సామాన్య ప్రజల సంక్షేమార్ధమై ప్రకాశం, తన వ్యక్తిగత భద్రతను, జవహర్ లాల్ నెహ్రూ చేసిన హెచ్చరికలనూ, లెక్కచేయకుండా 1948లో నిజాం పాలనలో ఉన్న హైదరాబాదు రాష్ట్రాన్ని సందర్శించారు. నిజాం సహాయ సహకారాలతో సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న రజాకార్ల నాయకుడు ఖాసిం రిజ్వీని కలిసి, రిజ్వీ తన అదృష్టాన్ని చాలా దూరం లాగుతున్నాడని హెచ్చరిక చేశారు. ప్రకాశం ధైర్యానికి మెచ్చుకోలుగా రజాకార్లు ఆయనకు గౌరవ వందనం సమర్పించారు. 1953 అక్టోబర్ 1 న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు దానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం నియమితుడయ్యాడు. రాష్ట్రావతరణ మొదటి వార్షికోత్సవ సమయంలో 2000 మంది ఖైదీలకు క్షమాభిక్ష, తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం స్థాపన, సేద్యపు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, విజయవాడ వద్ద కృష్ణా నదిపై బారేజి నిర్మాణం వీటిలో ప్రముఖమైనవి. ప్రకాశం లక్షలార్జించినా, చివరికి ఏమీ దాచుకోలేదు. చరమదశలో రాష్ట్ర ప్రభుత్వం ప్రకాశంకు నెలకు రు.750/– గౌరవభృతి సొంత వాడకానికి ఒక కారు ఇచ్చింది. దానిలో పెట్రోల్ పోయించు కోలేని దయనీయ స్థితి. ఆంధ్రజాతికి తిరుగులేని నాయకుడుగా వెలిగిన ప్రకాశం తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానాన్ని పొంది, 1957 మే నెల 20వ తేదీన దివంగతు లయ్యారు.

# మహా కుంభమేళ ఉత్సవం లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి



మే 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): శ్రీ శ్రీ శ్రీ సపరివార సమే తో ఆత్మలింగేశ్వర స్వామి వారి సపహ జీర్ణోదరణ పూర్వక ప్రతిష్ట మహాకుంభమేళ మహెూత్సవము లో ఆలయ ధర్మకర్త శ్రీ మచ్చా శ్రీనివాసరావు ఆహ్వానంతో జిల్లా ప్రముఖులు కొత్వాల శ్రీనివాసరావు నాగ సీతారాములు తో కలిసి పాల్గొన్న దమ్మపేట మాజీ జడ్పిటిసి జిల్లా ప్రముఖులు పైడి వెంకటేశ్వరరావు ఈ కార్యక్రమంలోఆలయంలో నూతనంగా ప్రతిష్ట చేయుచున్న ఉత్సవ విగ్రహాలను దర్శించుకున్న సమయంలో ఆలయ ధర్మకర్త మచ్చా శ్రీను మాట్లాడుతూ నాడు పైడి వెంకటేశ్వరరావు పంపిన వెదురు బొంగులతో ప్రారంభించిన ఈ గుడి నేడు కుంభాభిషేకం చేసే వరకు వచ్చిందని ఆనాటి స్మృతులు గుర్తు చేసుకుంటూ సంతోషం వ్యక్తం చేశారు మాజి జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో నాటి నుండి నేటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఆలయాల అభివృద్ధికి కృషి జరిగిందని మహాశివుడు కృపా కటాక్షాలతో జిల్లా అభివృద్ధిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు శక్తినివ్వాలని అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా శివయ్య ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, గిరిజన సంఘ జిల్లా నాయకులు ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ములకలపల్లి మండల బీసీ సంఘ నాయకులు సురభి రాజేష్,తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం



మే 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి ): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ పట్వారి గూడెం , పాఠశాలలో వేసవి శిక్షణ తరగతులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి సమక్షంలో మే, నెల 5వ తేదీ నుండి 21వ తేదీ వరకు వేసవి శిక్షణ కార్యక్రమం నిర్వాహంచబడింది.. ఈ సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగకారంగా ఉంది అన్ని తల్లిదండ్రులు కొనియాడారు, వేసవిసెలవులలో విద్యార్థులు సెల్లఫోన్లకు,టీవీలకు దూరంగా ఉండగలిగారు అన్ని అమ్మ ఆదర్శం కమిటీ చైర్మన్ కోటేశ్వరరావు,తెలియచేసారు. వేసవికాలంలో విద్యార్థులకు పలు అంశాల పైన శిక్షణ ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేకమైన దృష్టి సారించి ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ విభాగాలలో శిక్షణ ఇచ్చి వారిని ఆటపాటలతో కంప్యూటర్ విద్యతోపాటు వ్యాయామ విద్య డ్రాయింగ్, పేపర్ తో బొమ్మలతయారీ,కుట్లు అల్లికలు, సైన్స్ ఎక్సపర్మెంట్స్ చేపించడం, స్పోకెన్ ఇంగ్లీష్,నేర్పడం, మాల్గుడి కథలు చూపించడంతో విద్యార్థులు ఎంతో సంతోషం చూపించారు అని ప్రధానోపాధ్యాయురాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులకు మెమంటోస్, జ్ఞాపికలు విద్యార్థులు అందర కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు ,అమ్మ ఆదర్శం కమిటీ సభ్యులు, టీచర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వకార్యాలయం సిబ్బందికి బీపీ, షుగర్ పరీక్షలు






మధిర మే 19 (వుదయం ప్రతినిధి) మధిర లో పీహెచ్ సీ దెందుకు రు వైద్య బృందం డా పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ బానోత్ కళావతి భాయ్, జిల్లా అ సాంక్రా మిక వ్యాధులు నియంత్రణ పోగ్రామ్ అధికారి డా రామారావు ఆదేశాలు మేరకు వివిధ ప్రజా సమూహ ప్రాంత లో ఉచితం గా బీపీ షుగర్ పరీక్షలు హెల్త్ క్యాంపు లు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా ముందు గాతాషీల్ ధార్ కార్యాలయం సిబ్బంది మరియు గ్రీవెన్స్ కూ హాజరు ఐనా కొంతమంది ప్రజలు కూ, అదే విధంగా ఎంపీడీఓ కార్య లయం లో సిబ్బంది కీ ఐకేపీ సిబ్బంది కొంతమంది కీ షుగర్ బీపీ శ్రీనింగ్ క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమం లో ఎన్ సిడి నాన్ కమ్యూనిక బుల్ డీ సీ జ్ నోడల్ ఆఫీసర్ ఆర్వి సుబ్బలక్ష్మి, క్యాంపు ఏర్పాటు మొనటి రింగ్ అధికారికమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లముడి వెంకటేశ్వర్లు, ఆరోగ్య పరి వేక్ష కులు దెందుకూ రు సెక్టర్ లంకా కొండ య్యమధిర 2 ఎస్సీ కాలనీ సబ్ సెంటర్ ఏఎన్ఎం లు వి విజయకుమారి, జె విజయలక్ష్మి ఆశ కార్యకర్తలు పాపట్ల లక్ష్మి, సమీప, మార్తామ్మ తదితరులు పాల్గొన్నారు

# సేవ చేయాలనే మునిపల్లి ఫణీత ఆలోచన చాలా గొప్పది

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి మే 19(వుదయం ప్రతినిధి) సేవ చేయాలనే మునిపల్లి ఫణీత ఆలోచన చాలా గొప్పది అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు శ్రీ సేవా మార్గ్ స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకురాలు మునిపల్లి ఫణీత అమిత్‌బాబు వివాహ వార్షికోత్సవం రోజున ఇచ్చిన హామీ మేరకు కరీంనగర్ పట్టణంలోని బీసీ స్టడీ సర్కిల్ పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నట్లు వెల్లడించారు ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగం సంపాదించుకోవాలనే ఆలోచన చేస్తున్నారని, ఆ దిశగానే తల్లిదండ్రులు సైతం ఉన్నారని అన్నారు. కానీ చదువు అనేది అనేక రకాలుగా ఉపయోగపడుతుందని, మన కాళ్లపై మనం నిలబడేలా చేస్తుందని, సమాజంలో మార్పు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు అయితే మునిపల్లి ఫణీత ఏనాడు బీదరికం అనుభవించలేదని, గొప్పగా చదువుకుని విదేశాలకు వెళ్లి అక్కడి స్థితి గతులు, మన దేశంలోని పరిస్థితులను అర్థం చేసుకున్నారని అన్నారు. దేశంలోని హిందు ముస్లిం క్రైస్తవుల ఆరాధించే భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లో పొందుపర్చినట్లుగా మన సంపాదనలో కొంతైనా ఇతరులకు సాయం చేయాలని సేవలు అందించాలని ఉంటుందని, ఆ సూక్తులను ఆమె పాటిస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తుందని కొనియాడారు. బీదలకు సేవ చేయాలని ఫణీత ఆలోచన చాలా గొప్పదన్నారు. ఉన్నత చదువులు చదవి ఉద్యోగాలు చేసే వారిలో తమ ఉద్యోగాన్ని మానవీయకోణంలో చూసే వాళ్లు గొప్పగా పని చేస్తారనే విషయాన్ని గుర్తించాలన్నారు. బీసీ స్టడీ సర్కిల్‌లో అనేక మంది బీదవాళ్లే చదువుకుంటున్నారని, రాబోయే రోజుల్లో ఉద్యోగాలు సాధించి రేపటి తరంలో బీదరికం ఉండకూడదనే ఆలోచనతో ముందుకు సాగాలని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పిలుపునిస్తూ ప్రకటనలో పేర్కొన్నారు.

# రైతులకు అవగాహన సదస్సు కల్పించిన ఆర్డిఓ



హుస్నాబాద్ మే :19 (వుదయం ప్రతినిధి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ పరిధిలోని గౌరవేల్లి ప్రాజెక్టులో ఎడమ కాలువనిర్మాణం నిమిత్తం భూములు సేకరిస్తున్న కొహెడ మండలం లోని నారాయణపూర్,నకిరే కొమ్ముల వింజపల్లి మరియు సముద్రాల గ్రామాల రైతులకు కాలువలో పోతున్న విస్తీర్ణము మరియు పేర్లు గాని ఏమైనా స్ట్రక్చర్స్ అనగా నివాస గృహములు గాని పైప్ లైన్లు గాని పశువుల కోట్టాలు చెట్లు గాని ఏమైనా మిస్ అయిన తెలుపగలరని నోటీసులు ఇచ్చి ఈరోజు ( అవార్డు ఎంక్వేరీ) మీటింగ్ నాలుగు గ్రామాల రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి వి.రామ్మూర్తి ముఖ్యఅతిథిగా హాజరై ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తూ ఇట్టి కెనాల్ కాలువల్ల రేపు రాబోవు రోజులలో ఇట్టి కెనాల్ తో ప్రజలకు చాలా లాభం జరుగును అని తెలిపినారు ఇట్టి కెనాల్ కాల్వ వల్ల రైతులకు జరుగు నష్టం పైన మీకు ఉన్న అభ్యంతరంలో పైన తెలుపగలరని కోరినారు.అట్టి వివరముల పైన రెవిన్యూ డివిజనల్ అధికారి క్లుప్తంగా వివరించినారు. ఇట్టి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ డీ ఈ శ్రీమతి రేష్మ , ఏ ఈ ఈ శ్రీనాథ్ ,డిప్యూటీ తహసిల్దార్ అరవింద్ . కొహెడ మండల సీనియర్ సహాయకులు ఆకుల రాములు మండల గిర్దవార్ బూడిద ఎల్లయ్య రెవెన్యూ సిబ్బంది మరియు నాలుగు గ్రామాల రైతులు హాజరైనారు.

# గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులను పరామర్శించిన ఎమ్మెల్యే జారె



మే 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): నాంపల్లి కేర్ ఆసుపత్రిలో దమ్మపేట మండలానికి చెందిన గుండె సంబంధిత వ్యాధిగ్రస్తులను అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ పరామర్శించారు ఈ కార్యక్రమంలో నాంపల్లి కేర్ ఆస్పత్రి ని సందర్శించి అశ్వారావుపేట మండలం జమ్మిగూడెం గ్రామానికి చెందిన వెంకటలక్ష్మి, దమ్మపేట మండలం నాయుడుపేట గ్రామానికి చెందిన రఘు, గుండె సంబందిత వ్యాధితో బాధపడుతూ వైద్యం పొందుతుండగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు డాక్టర్ల ద్వారా తెలుసుకొని మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

# మడుపల్లిలో వీధి కుక్కల భీబత్సం



మధిర మే 19 (వుదయం ప్రతినిధి) మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో ఆదివారం ఒక్కరోజే ఆరుగురు మీద కుక్కలు దాడి చేసి భీబత్సం సృష్టించినయి. గతంలో కూడా మడుపల్లి గ్రామం లో కుక్కల దాడికి ఇద్దరు మరణించిన చేదు జ్ఞాపకం వుంది. ఆదివారం సాయంత్రం వరుసగా దాదాపు ఆరుగురి మీద దాడి చేసినాయి. వీరిలో మేడికొండ. రమణమ్మ (65), మేడికొండ. మురళీధర్ (45)ఎస్.కె మస్తాన్ (26) వీరందరు నిన్న సాయంత్రమే 7 గంటల సమయం లో మధిర ప్రభుత్వ దవఖానాలో యాంటీ రేబిస్ వాక్సిన్ తీసుకున్నారు.మడుపల్లి లో కుక్కల బెడదతో బిక్కు బిక్కు మంటూ ప్రజలు వాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ కుక్కల బెడద నుండి విముక్తి కలిగించమని ప్రజలు వాహనదారులు వేడుకుంటున్నారు.

# మధిర లో ఘనంగా లింగాల కమల్ రాజు, వసంత రాణి గార్ల పెళ్లిరోజు వేడుకలు.



మధిర మే 19 (వుదయం ప్రతినిధి) మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి, మాజి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, వసంత రాణి గార్ల పెళ్లిరోజు సందర్భంగా మధిర బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి నివాసం వద్ద ఘనంగా పెళ్లి రోజు వేడుకలు నిర్వహించడం జరిగింది.వేడుకలలో బి ఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరై కేక్ కట్ చేపించి వారికి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పెళ్లి రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.

# ఘనంగా కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి



మే 19 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామంలో సోమవారము నాడు సిపిఎం పార్టీ దమ్మపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం సుందరయ్య భవనములో దక్షిణ భారత కమ్యూనిస్టు నిర్మాత స్వాతంత్ర సమరయోధుడు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం ఇచ్చిన మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40. వ. వర్ధంతి ఘనంగా నిర్వహించారు మొట్టమొదట సుందరయ్య చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు ఎంద్రాతి అప్పారావు, పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం మండల కమిటీ సభ్యులు రావుల శోభన్ బాబు, అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది ఈ సభలో ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ రావు. మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ సీనియర్ ఎంద్రాతి అప్పారావు వక్తలుగా మాట్లాడుతూ విప్లవ దీక్షకు ఆయన యొక్క ఉదాహరణ సమ సమాజ నిర్మాణమే జీవిత లక్ష్యంగా జీవితాంతం కృషి చేసిన మహానేత సుందరయ్య భూస్వామ్య కుటుంబంలో పుట్టి భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా చిన్న వయసులోనే ఎదురు తిరిగి పేదలకు కూలీలకు కూలి రేట్లు పెరగాలని భూమిలేని పేదలకు భూములు పంచాలని తన వాటాకు వచ్చిన భూమి మొత్తాన్ని పేదలకు పంచిన మహానుభావుడు కామ్రేడ్ సుందరయ్య వ్యవసాయ కార్మికులకు వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించిన మహా నేత కులాలకు వ్యతిరేకంగా తన పేరు చివర ఉన్న రెడ్డి పదాన్ని తొలగించి సుందరయ్యగా ఉన్నాడు తనకు సంతానం కలిగితే స్వార్థం పెరుగుతుందని పిల్లలు పుట్టకుండా తనే ఆపరేషన్ చేయించుకున్నారు ఆడంబరం లేకుండా నిరాడంబర జీవితాన్ని గడిపారు పార్లమెంట్ సభ్యులుగా శాసన సభ్యులుగా కలిసి పార్లమెంటుకు అసెంబ్లీకి సైకిల్ పై వెళ్లిన గొప్ప నేత 1946 నుండి 51 వరకు జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి సుందరయ్య నాయకత్వం వహించారు ఆనాటి ప్రజాకారులు అమానుషం భూస్వాముల అకృత్యాలు దేశముక్కుల విసిగిపోయిన ప్రజలు కమ్యూనిస్టులతో కలిసి కదం తొక్కడంతో కీలక పాత్ర సుందరయ్య తీసుకున్నారు ఈ ఉద్యమానికి నాయకత్వం వహించారు ఆ ఉద్యమంలో పేదలకు 10 లక్షల ఎకరాలు పంచారు 1952 ఎన్నికల్లో సుందరయ్య గారి నాయకత్వంలో కమ్యూనిస్టులకి మంచి ఫలితాలు వచ్చాయి ఆ సందర్భంలో అసెంబ్లీలో పార్లమెంట్లో సైకిల్ మీద ప్రయాణం చేసి తనదైన శైలిలో స్పందించారు భారత కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన సిద్ధాంత పోరాటంలో విడిపోయి సిపిఎం పార్టీని స్థాపించిన గొప్ప నేత సుందరయ్య 64 లో మార్క్సిస్ట్ పార్టీ ఏర్పడి నుండి చివరివరకు జీవితాంతం పార్టీ కోసం కృషి చేశారు జీవితమంతా కచ్చితంగా క్రమశిక్షణ కమ్యూనిస్టు విలువలను పాటించిన నాయకుడు అసాధారణమైన త్యాగాలు చేసిన అత్యున్నత నేత ఆదర్శ నిజమైన కమ్యూనిస్టు గొప్ప నేత అని ఘనంగా నివాళులర్పించారు ఇంకా ఈ సభలో మండల కమిటీ సభ్యులు పిల్లి నాయుడు, మొరంపూడి కేశవరావు, ఆబోతు చెన్నకేశవులు, కొప్పుల శ్రీనివాసరావు, మోరంపూడి సూర్యనారాయణ,మొరంపూడి రామ మోహన్ రావు, పర్వతనేని కాంతారావు, కొండారు ఎల్లమంద, మురహరి రఘు, నారపోగు అనిల్ కుమార్, కె సుమంత్, కళ్ళ కో పూర్ణాచారి, మర్రి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# భక్తుల తాకిడితో కుంభమేళాను తలపించిన కాళేశ్వరం





జయశంకర్ భూపాలపల్లి మే 19(వుదయం ప్రతినిధి) సరస్వతి పుష్కరాలలో భక్తుల తాకిడితో కాళేశ్వరం కుంభమేళాను తలపిస్తుంది సోమవారం ఉదయం నుండే పుష్కర స్నానాల కోసం భక్తులు పెద్ద సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంన్నారు. ఉదయం నుండే వేలాదిగా భక్తులు పుష్కర స్నానాలు ఆచరించడానికి తరలివచారు. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో భక్తులు తెల్లవారుజామునే కాళేశ్వరంకు చేరుకున్నారు కాళేశ్వరంలోని ప్రతి మూల కోణం భక్తులతో నిండిపోతోంది. ప్రధాన ఘాట్‌లు, స్నానాల ప్రాంతాలు, దేవాలయం పరిసరాలు జనసంద్రమయంగా మారాయి కుంభ మేళాను తలపించేలా కాళేశ్వరం కలకలలాడింది భక్తుల సౌకర్యార్థం అధికారులు మొబైల్ వాహనం ద్వారా పుష్కరాలకు వచ్చు ప్రజలకు వైద్య సిబ్బంది ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లతోపాటు వైద్య సేవలు అందించే కార్యక్రమం చేపడుతున్నారు సింగరేణి సంస్థ సహకారంతో స్టాళ్లు ఏర్పాటు చేసిన కేంద్రంలో భక్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు దుమ్ము, ధూళి నియంత్రణకు ట్యాన్ కర్లు ద్వారా రోడ్లపై నీళ్లు చల్లుతు చెర్యలు చేపట్టారు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది ముమ్మరంగా వ్యర్థాలను తొలగించే కార్యక్రమాలను చేపట్టారు దేవాలయం ఆవరణతోపాటు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణల వద్ద చలివేంద్రలు ఏర్పాటు చేసి భక్తులకు మంచినీటి సరఫరా చేస్తున్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నేతృత్వంలో భక్తుల సౌకర్యార్థంగా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో పుష్కర స్నానాలు ప్రశాంతంగా కొనసాగాయి. ఇదిలా ఉంటే జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ ఉదయం నుండి సరస్వతి ఘాట్ లో పారిశుద్ధ్య, స్నానాలు ఘాట్లు పరిశీలంచారు. ఏర్పాట్లు పై అధికారులకు అక్కడికక్కడే వాకి టాకి ద్వారా ఆదేశాలు జారీ చేశారు

# కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

## కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్





జయశంకర్ భూపాలపల్లి మే 19(వుదయం ప్రతినిధి) కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని అద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు సోమవారం కాళేశ్వరంలో బండి సంజయ్ కుమార్ దంపతులు పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మంత్రి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ. 35 కోట్లు మాత్రమే కేటాయించారని అట్టి నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు కేంద్ర ప్రభుత్వం అద్భుతమైన ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు.సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తీరాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్,రాహుల్ శర్మ, ఎస్పీ,కిరణ్ ఖరే ఉన్నతాధికారులు కేంద్ర మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు భారతీయ జనతా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు వేగవంతమైన దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి మే 19(వుదయం ప్రతినిధి) భక్తులకు వేగవంతమైన దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు అర్చకులకు ఆదేశించారు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం ఉదయం సరస్వతి ఘాటు ప్రాంతంలోని సమాచార కేంద్రాలు మరియు దేవాలయాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు వేగవంతమైన దర్శనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఘాట్ల వద్ద ఎలాంటి అపరిశుభ్రత లేకుండా ఉండేలా చూడాలని, వ్యర్థాలను తొలగించి పరిశుభ్రత పాటించాలన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను గ్రామపంచాయతీ ఏర్పాటు చేసిన డస్ట్ బిన్‌లలో వేయాలని సూచించారు. నదీ పవిత్రతను కాపాడేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అలాగే, సమాచారం కేంద్రాల నుండి నిరంతరంగా ప్రకటనలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. దీంతో రద్దీని సమర్థవంతంగా నియంత్రించవచ్చని కలెక్టర్ తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# సరస్వతీ పుష్కరాలలో వైద్య సేవలు అభినందనీయం




జయశంకర్ భూపాలపల్లి మే 19(వుదయం ప్రతినిధి) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం లో జరిగే సరస్వతీ పుష్కరాలలో వైద్య అధికారులు వైద్య సిబ్బంది అందించే వైద్య సేవలు అభినందనీయమని పుష్కరాలలో వచ్చిన భక్తులు అంటున్నారు కాళేశ్వరం లో గత ఐదు రోజులుగా జరిగే సరస్వతి పుష్కరాలలో వైద్య సిబ్బంది అందించే సేవలు మరవలేనివని పలువురు బాధితులు అంటున్నారు సరస్వతి పుష్కరాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో భక్తులకు మొబైల్ బైక్ ల ద్వారా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందించడం 108 వాహనాలను అందుబాటులో ఉంచి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించే కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది సోమవారం పలువురు భక్తులకు పుష్కరాలలో అనారోగ్య సమస్యలు తలెత్తడంతో 108 సిబ్బంది తోపాటు వైద్యులు వైద్య సేవలు అందించారు మరోవైపు సరస్వతీ పుష్కరాల సందడి వాతావరణంలో విధులు నిరవహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ పాండు నాయక్ కు గుండె పోటు రావటం తో స్పృహతప్పి పడిపోవటం జరిగిందని వెంటనే అక్కడ వున్న వైద్య సిబ్బంది ,వైద్యుడు డాక్టర్ రఘు రామ్,స్పందించి బాధితునికి అత్యవసర చికిత్స అందించటంతోపాటు సిపిర్ చేయటంతోపాటు వెంటనే ఆయనను మహాదేవపూర్ సి హెచ్ సి కు తరలించి ప్రాణాలు కాపాడటం జరిగిందాని.తన ప్రాణాలు కాపాడినందుకు హెడ్ కానిస్టేబుల్ పాండు నాయక్, డాక్టర్ రఘురాంకి మరియు వైద్య సిబ్బందికి ,108 సేవకు కృతజ్ఞతలు తెలిపినట్లు వైద్య సిబ్బంది తెలిపారు దాంతోపాటు పుష్కరాలలో వైద్య సిబ్బంది అధికారులు అందించే వైద్య సేవలు అభినందనీయమని భక్తులంటున్నారు

# గుండేటి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వన్నాల!



వరంగల్, మే 19(వుదయం జిల్లా ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్ కార్పొరేటర్,స్టాండింగ్ కమిటీ పూర్వ చైర్మన్ గుండేటి నరేంద్ర కుమార్ ను ఆయన నివాసంలో వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు సోమవారం పరామర్శించారు.డబ్బులు అడిగితే ఇవ్వలేదని అక్కసుతో 20 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ చెందిన ఒక మహిళ నాయకురాలు ఆదివారం ఆయన నివాసానికి వచ్చి మాట్లాడే పని ఉందని చెప్పి తనపై అఘాయిత్యానికి పాల్పడ్డారని 100 డైల్ చేసి పిర్యాదు చేయడంతో గుండేటి నరేంద్ర కుమార్ ను మిల్స్ కాలనీ పోలీసులు ఆదివారం అదుపులోకి తీసుకున్నారు.పొద్దంతా అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.విచారణ అనంతరం చివరకు ఆదివారం రాత్రి గుండేటి నరేంద్ర కుమార్ ను పోలీసులు వదిలిపెట్టారు.గుండేటి నరేంద్ర కుమార్ అరెస్ట్ తో వరంగల్ నగరంలోని సంచలనం సృష్టించింది.పద్మశాలి సామాజిక వర్గం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.గుండేటి నరేంద్ర కుమార్ ను పోలీసులు అరెస్టు చేసిన విషయం చర్చనీయాంశంగా మారింది.ఈ విషయం తెలిసిన వెంటనే వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు వన్నాల శ్రీరాములు హుటాహుటిన మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ చేరుకుని జరిగిన విషయాన్ని తెలుసుకుని,వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్,మిల్స్ కాలనీ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రత్నం లను నేరుగా కలిసి తన పూచీకత్తుపై విడుదల చేయాలని కోరారు.ఈ మేరకు వరంగల్ ఏసీపీ నందిరామ్ నాయక్ విచారించిన అనంతరం వదిలి వేస్తానని హామీ ఇచ్చారు.తర్వాత మిల్స్ కాలనీ పోలీసులు సుదీర్ఘంగా విచారణ చేపట్టి చివరకు గుండేటి నరేంద్ర కుమార్ ను ఆదివారం రాత్రి వదిలి పెట్టారు.కాగా మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సోమవారం గుండేటి నరేంద్ర కుమార్ ను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల శ్రీరాములు, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి,ఢీంబాయ్ టీవీ న్యూస్ ఛానల్ సీఈవో వేముల సదానందం నేత, పద్మశాలి సంఘం నాయకులు వన్నాల భాస్కర్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వన్నాల శ్రీరాములు మాట్లాడుతూ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ను ఒక రోజంతా అదుపులోకి తీసుకుని నిర్బంధించడాన్ని ఖండించారు.

# ఓబీసి అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జ్ గా తురాయి రజిని నియామకం



హనుమకొండ, మే 19(వుదయం జిల్లా ప్రతినిధి) : నేషనల్ ఓబీసీ వరంగల్ తూర్పు, పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్చార్జిగా వరంగల్ బ్యాంక్ కాలనీకి చెందిన తురాయి రజిని ని నియమిస్తూ ఓ బి సి నేషనల్ కమిటీ చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి, నేషనల్ ఓబీసీ కమిటీ వైస్ చైర్పర్సన్ శ్రీనివాసచారి సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకం ఉంచి ఓబీసీ ఇన్చార్జి గా నియమించడం పట్ల తురాయి రజిని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గంల ఓబిసి ల బలోపేతానికి కృషి చేస్తూ తాను నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ఓబీసీ కమిటీ పెద్దలకు,హనుమకొండ,వరంగల్ నియోజకవర్గ ఓబిసి బంధుమిత్రులకు రజనీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# కాతదారుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం కల్పించండి



బెల్లంపల్లి, మే19 (వుదయం ప్రతినిధి) తాండూరు మండలంలోని తెలంగాణ దక్కన్ గ్రామీణ బ్యాంక్, యూనియన్ బ్యాంకు, ఎస్బీఐ బ్యాంకుల వద్ద వాహన పార్కింగ్ సౌకర్యం కల్పించాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ సోమవారం నయబ్ తహశీల్దార్ ప్రసాద్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్ మాట్లాడుతూ.. వివిధ పనులు నిమిత్తం బ్యాంకులకు వచ్చే కాతదారుల వాహనాలు పార్కింగ్ షెడ్ లేకపోవడంతో రోడ్డుపైనే పార్కింగ్ చేయాల్సి వస్తుందని దింతో పోలిసులు జరిమాన విధిస్తున్నారని దీనివల్ల కాతదారల జేబుకు చిల్లు పడి ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు.

# జిల్లా వైద్యాధికారిని కలిసిన ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్



నారాయణపేట టౌన్ మే 19 (వుదయం ప్రతినిధి) ఈఎంఆర్ఐ సంస్థ 108/102 అంబులెన్స్ ల ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి నారాయణపేట జిల్లా డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ ను సోమవారం కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ జిల్లాలో ఉచిత సేవలు అందిస్తున్న 108/102 సేవల గురించి,అంబులెన్స్ లో ఉన్న పరికరాలు,మందుల గురించి వివరించారు.అత్యవసర సమయంలో ప్రజలు 108 కాల్ చేస్తే, తక్షణమే స్పందించి సేవలు అందిస్తామని, ఈ సందర్భంగా జిల్లా డీఎంహెచ్ఓ జయచంద్ర మోహన్ ప్రజలకి 108/102 అంబులెన్స్ ల ద్వారా మరింత మెరుగైన సేవలను అందించాలని సూచించారు.

# తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన జ్యోస్న



బెల్లంపల్లి, మే19 (వుదయం ప్రతినిధి) తాండూరు తహసీల్దారుగా యూ జ్యోస్న సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దారుగా పనిచేసిన ఇమ్రాన్ ఖాన్ ఆదిలాబాద్ జిల్లాకు బదిలీపై వెళ్లారు. బెల్లంపల్లి తహసీల్దారుగా పనిచేసిన జ్యోస్న బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన తహసిల్దార్‌కు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



రాయపర్తి మే 19 (వుదయం ప్రతినిధి ): మండల కేంద్రంలోని కొండూరు గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ల్యాదల్ల.యాకయ్య కుమారుడిని వివాహా వేడుకలు వారి గృహంలో జరగగా నూతన వధూవరులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తో పాటు ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి , మాజీ ఎంపీపీ అనీమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, మాజీ సర్పంచ్ కర్ర సరిత రవీందర్ రెడ్డి, కొమ్ము రాజు, వేణుగోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ సోషల్ మీడియా నాయకులు మరియు వారి బంధువులు పాల్గొన్నారు.

# ఈ సబ్ స్టేషన్ నిర్మాణంకు రైతులు వర్షం వ్యక్తం ...

-ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులందరికీ అందిస్తాం...
-ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి..



రాయపర్తి మే 19 (వుదయం ప్రతినిధి):మండలం,జగన్నాథపల్లి గ్రామంలో సుమారు 2 కోట్ల 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న 33/11 కె.వి. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనుల శంకుస్థాపన లో కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశశ్విని ఝాన్సీ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి గ్రామంలోకి వస్తున్న ఎమ్మెల్యే కి అధికారులు, స్థానిక నాయకులు,ప్రజలు,పూల గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు,విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.మండల నాయకులు నంగునూరి అశోక్ కుమార్-శారద దంపతులు,ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి కి శాలువాలతో సత్కరించి,ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా యశశ్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరికి నాణ్యమైన విద్యుత్ అందిచడమే లక్ష్యంగా హై ఓల్టేజ్ సమస్యను నివారించడానికి గ్రామంలో విధ్యుత్ ఉపకేంద్రాన్ని ఎర్పాటు చేస్తున్నామని ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు,త్వరితంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలుజారీచేసినట్లు,సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు విద్యుత్ ఉపకేంద్రాని ఏర్పాటు చేస్తున్నట్లు, ఈ ఉపకేంద్రం చుట్టుపక్కల గ్రామాల వారికి ఎంతో ఉపయోగకరంగాఉంటుందని,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలిపారు,ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రేడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ప్రజా ప్రభుత్వ%శీ% స్వల్ప కాలంలోనే అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, యువత భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మార్చానికి రాజీవ్ యువ వికాసం, ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత సన్నబియ్యం, మహిళ అభ్యర్థికి పెద్దపీఠ వేసన్రా మహాలక్ష్మి పథకాలు దేశానికిఆదర్శమని,నాయకులందరూ ప్రజలకు పథకాల పట్ల అవగాహన కల్పించాలని కోరారు,ప్రజలందరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని తెలిపారు, రాబోయే స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, విద్యుత్ అధికారులు డిఈ,ఏ ఈ, బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్,మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, టీపీసీసీమాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,మండల నాయకులు నంగునూరు అశోక్, ఉల్లెంగల నర్సయ్య , రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎనగందల మురళి పెండ్లి మహేందర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, దామోదర్ ,కాజామియా, హరిలాల్, కందుకూరి కృష్ణ, రవి, గూడెల్లి శ్రీనివాస్,అధికారులు,పార్టీ కార్యకర్తలు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అధిక దిగుబడులు సాధించినా గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న రైతులు.

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాదినేని రమేష్,బొంతు రాంబాబు



మధిర మే 19 (వుదయం ప్రతినిధి) వ్యవసాయ సాగులో రైతులు పంట అధిక దిగుబడులు సాధించినా ప్రభుత్వాలు సరైన గిట్టుబాటు ధరలు కల్పించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు ప్రభుత్వాలను విమర్శించారు. మండల కేంద్రమైన ఎర్రుపాలెం లోగల జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల నందు కన్నెబోయిన శ్రీనివాసరావు అధ్యక్షతన తెలంగాణ రైతు సంఘం మండల సదస్సును నిర్వహించారు. సిపిఎం పార్టీ ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సు లో రాంబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్య పరుస్తుందని భారత వ్యవసాయ రంగంపై సామ్రాజ్యవాదులు కన్నువేశారని మోడీ వాళ్లకు వత్తాసు పలుకుతున్నారని అన్నారు.మిరప విత్తనాలను గ్రాములలో అమ్ముతున్నారని కంపెనీల విత్తనాలను కొన్ని బ్రాండ్లకు డిమాండ్ సృష్టించి అధిక ధరలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. తక్కువ ధరల పేరిట కల్తీ విత్తనాలను అంటగట్టి లాభపడుతున్నారని ప్రతి సంవత్సరం రైతులు కల్తీ విత్తనాలు కొని నష్టపోతున్నారని అన్నారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు అధిక రేట్లకు కొనుగోలు చేసి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా అప్పుల ఊబిలోకి కూరుకుపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రెండున్నర లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టుకు గోదావరి జలాలు తరలింపు చేయాలంటే పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయడం తప్ప మరో మార్గం లేదన్నారు. గోదావరి జలాలను పాలేరు రిజర్వాయర్ కు తీసుకురాకుండా అనేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ఎర్రుపాలెం మండలానికి సాగర్ జలాలు మూడవ జోన్ నుండి రెండవ జోన్ లోకి మారుస్తానని చెప్పటం కాదని పనిచేసి నీళ్లు తెప్పించాలని అన్నారు. భారతదేశ వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లు శాసిస్తున్నారని అన్నారు. జూన్ రెండవ తారీకు నుండి జరగనున్న భూభారతి సదస్సులో రైతులకు సంబంధించిన భూ సమస్యలకు దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. జూన్ 9వ తారీఖున జరగనున్న దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలని కోరారు. సుందరయ్య వర్ధంతి నాడు అఖిలభారత కిసాన్ సభ నిర్వహించుకోవడం ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళులు అన్నారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం ముందు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం తాసిల్దార్ మన్నే ఉషా శారదకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, డి వై ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతురావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగుర్తి సంజీవరావు, గామాసు జోగయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, దూదిగం బసవయ్య, రామిశెట్టి సురేష్, షేక్ నాగులమీరా, బేతి శ్రీనివాసరావు, గౌ రాజు రాములు, కూడెల్లి నాగేశ్వరరావు, చిత్తారు కిషోర్, రామిశెట్టి కోటేశ్వరరావు, వెంకట నారాయణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వయోవృద్ధులకు డే కేర్ కేంద్రం మంజూరు...

-సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమం కోసం బహుళ సేవల డే కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ తెలిపారు సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశంలో డే కేర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం వివరాలను వెల్లడించారు తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చేసిన వినతి మేరకు కుటుంబ సభ్యులు ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లడంతో ఒంటరి జీవితాన్ని గడుపుతున్న వృద్ధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ వ్యాప్తంగా 37 డే కేర్ కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు పగలంతా వృద్ధులు ఈ కేంద్రాల్లో సేదతీరవచ్చునని అటల్ వయో అభ్యుదయ యోజన నిబంధనల మేరకు ఈ డే కేర్ సెంటర్ల నిర్వహించేందుకు సిద్ధం చేసిన దస్త్రంపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సంతకం చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం అనంతరం ఈ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారని వివరించారు వృద్ధుల్లో ఒంటరి భావనను పోగొట్టేందుకు ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయని వీటిని వయోవృద్ధుల సంక్షేమ శాఖ నిర్వహించనుందని నిర్వహణకు ప్రభుత్వం ఏటా 4.61 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని ఒక్కో కేంద్రంలో 50 మందికి సదుపాయాలు హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ హనుమకొండ జిల్లాల్లో రెండేసి చొప్పున మిగతా 29 జిల్లాల్లో ఒకటి చొప్పున ఈ కేంద్రాలను ఏర్పాటు చేస్తారు ఒక్కో డే కేర్ సెంటర్లో 50 మందికి అవసరమైన ఏర్పాట్లు ఉంటాయని కిచెన్ వైద్యుల గది విశాలమైన హాల్ క్యారమ్స్ టెన్నిస్ చెస్ వంటి ఆట వస్తువులు లైబ్రరీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారని ప్రతివారం రెండు సార్లు వైద్యులతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా ఇస్తారు ఇక్కడికి వచ్చే వృద్ధులకు రాగి జావ పండ్లు పండ్ల రసాలు ఉప్మా టీ బిస్కెట్లు అందించేలా ప్రణాళికలు రూపొందించారని ఈ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో డే కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం పట్ల తమ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ పక్షాన వారికి హరి ఆశోక్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు ఉపాధ్యక్షులు పి హన్మంత రెడ్డి ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జల బుచ్చిరెడ్డి జగిత్యాల రూరల్ మండలం అధ్యక్షులు నక్క ఇంద్రయ్య జగిత్యాల పట్టణ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది పి సతీష్ రాజు మహిళా నేతలు కరుణ విజయలక్ష్మి రాధ మంజరి పద్మ తదితరులు పాల్గొన్నారు

# సిరికొండ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం...



కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలల ఎన్రోల్మెంట్లో భాగంగా ఇంటింటికి తిరిగి విద్యార్థులను అడ్మిషన్ తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రుల అవగాహన ను కల్పించడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా నిలిచాయని, విద్యార్థుల్లో గుణాత్మకమైన విద్యను సాధించడానికి ఉపాధ్యాయులు నిరంతరం శిక్షణను పొందుతూ ఆట పాటల ద్వారా ఉల్లాస భరితమైన తరగతి గదిని నిర్మిస్తున్నారని మండల విద్యాధికారి లోకిని శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా మాజీ మండల పరిషత్ అధ్యక్షులు లింబాద్రి మాట్లాడుతూ మన ఊరి పాఠశాలలను కాపాడుకోవాలని తల్లిదండ్రులు కోరారు మాజీ విద్యా కమిటీ చైర్మన్ జలంధర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు రవికుమార్ చంద్రశేఖర్ రావు అనిత విజయ కవిత శ్రీనివాస్ అశోక్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వసంత భవాని విష్ణు మహేందర్ రావు తక్కలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ భారతి జయలక్ష్మి అంబటి రవి మహేష్ రమేష్ కాంప్లెక్స్ సిఆర్పి విజయ్ అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

# ప్రవేట్ స్కూల్ బస్సులు అన్ని రకాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలి.

జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్



కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల కోరుట్ల మేడిపల్లి కథలాపూర్ మెట్పల్లి ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మండలాల ప్రవేట్ స్కూల్ యాజమాన్యాలు సకాలంలో స్కూల్ వాహన పత్రాలు చేసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ తెలిపారు సోమవారం కోరుట్ల రవాణా శాఖ కార్యాలయంలో లో కోరుట్ల యూనిట్ ఆఫీస్ పరిధిలో గల స్కూల్ యాజమాన్యాలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి భద్రు నాయక్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్ బస్సులకు సంబంధించి వాహనాలను ఫిట్నెస్ పర్మిట్ రిజిస్ట్రేషన్ పొల్యూషన్ టాక్స్ వాహన డ్రైవర్ కు తగిన అర్హతలు గల లైసెన్సు కలిగి ఉండాలని కోరారు ప్రవేట్ స్కూల్ బస్సులో హెవీ లైసెన్స్ పొంది కనీసం ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన డ్రైవర్ల మాత్రమే ఉపయోగించుకోవాలని ప్రవేట్ స్కూల్ బస్ నడిపేందుకు డ్రైవర్లు 60 సంవత్సరాల పైబడిన వారు ఉండకూడదని ప్రవేట్ స్కూల్ బస్సుల్లో మెడికల్ ఎమర్జెన్సీ ఫస్ట్ అండ్ కిడ్స్ ఫైర్ ఎగ్జిట్స్ తప్పక కలిగి ఉండాలని తెలిపారు స్కూల్ బస్సుల పట్ల స్కూల్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకోవాలని బస్సుల యొక్క ఫిట్నెస్ ఇన్సూరెన్స్ బస్సుకు సంబంధిత ధ్రువపత్రాలు సకాలంలో కలిగి ఉండాలని లేకుంటే స్కూల్ బస్సుల పట్ల కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ కానిస్టేబుల్స్ గిరీష్ వజ్ర రవాణా శాఖ సిబ్బంది వివిధ పాఠశాల యాజమాన్యాలు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి నాలుగు రోజుల జైలు శిక్ష

జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) జిల్లా సుపరింటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్న వెలుగుమట్ల గ్రామానికి చెందిన ఆళ్ల రవీందర్ (45) మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుపడగా అతనిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి కరుణాకర్ ముందు హాజరు పరచగా అతనికి నాలుగు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు అనంతరం గొల్లపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన వారు ప్రమాదాలను ఎదుర్కోవడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు హాని కలగడం జరుగుతుంది కావున దీనిని తీవ్రంగా పరిగణిస్తూ అందరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని లేకపోతే కఠిన చర్యలు తప్పవని సూచించారు

# అక్రమ మైనింగ్ పై కలెక్టర్కు ఫిర్యాదు

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) మెట్పల్లి కమ్మర్పల్లి జాతీయ రహదారిపై గల మేడిపల్లి గ్రామ శివారులో రాత్రింబవళ్లు అక్రమంగా మట్టిని తరలిస్తూ కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొందరు డ్యూటీ చేస్తున్న విషయాన్ని సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ని కలిసి ఫిర్యాదు చేసినట్లు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తెలిపారు తక్షణమే మైనింగ్ ఆపి ప్రజల సంపదను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు కాంగ్రెస్ అంటేనే అక్రమాలకు కేరాఫ్ అని ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే కాంగ్రెస్ నాయకులకు లాభం టిఆర్ఎస్ గెలిస్తే ప్రజలకు లాభమని ముందే చెప్పాం అని గుర్తు చేశారు

# గ్రీవెన్స్ డే...

-బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు...
-జిల్లా సుపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్
-బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం



జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే లక్ష్యమని జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా తేదీ 19 5 2025 సోమవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 18 మంది ఆర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి ఫిర్యాదులను పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగ్లో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్లైన్లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ.

-ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



మెట్ పల్లి మే 19 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణ ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మెట్పల్లి పట్టణ మెట్పల్లి మండలానికి చెందిన ఒక కోటి 26 లక్షల 14వేల 616 రూపాయల విలువగల 126 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ వివిధ శాఖల అధికారులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి.

-ప్రజావాణి ఫిర్యాదులు 43
-జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు వినతులను జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 43 పిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత ఆర్డీఓలు మధు సుధన్ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా అధికారులు తహసీల్దర్లు కలెక్టరేట్ పర్యవేక్షకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రోళ్లవాగు ప్రాజెక్ట్ పరిశీలన...

-రోళ్ళ వాగు ప్రాజెక్టు ద్వారా మండలంలోని 35 వేల ఎకరాలకు సాగునీరు.
-రోళ్ళవాగు ప్రాజెక్టును త్వరలోనే పూర్తి చేస్తాం...
-ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల పరిధి కోనాపూర్ గ్రామంలో గల రోళ్ళవాగు ప్రాజెక్టును సోమవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అనంతరం ప్రభుత్వ వ్యప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు ప్రాజెక్టును ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని రోడ్ల వాగు ప్రాజెక్ట్ నిజామాబాద్ జిల్లాలో ఉన్నప్పటికీ ఎక్కువగా భాగం కథలాపూర్ మండల పరిధిలో సాగు నీరు అందుతుంది రోల్లవాగు ప్రాజెక్టు వేములవాడ నియోజకవర్గ పరిధిలోని సుమారు 3500 ఎకరాలకు సాగునీరు అందుతుంది ఈ ప్రాజెక్టుపై చాలాసార్లు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రితో మాట్లాడడం జరిగిందని కోనాపూర్ ప్రాజెక్ట్ లోని హెడు రెగ్యులేటర్ కాలువలు మత్తడిది పరిశీలించడం జరిగింది పాడైన హెడ్ రెగ్యులేటర్ మత్తడి పై నూతన నిర్మాణంలో కాలువలను వెంటనే శుభ్రం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు అవి పూర్తి అయితే కథలాపూర్ మండల పరిధిలోని భూషణ్రావుపేట ఊట్పల్లి పెగ్గర్ల%జూ% చింతకుంట గ్రామాల పరిధిలో సాగునీటికి ఎలాంటి ఇబ్బందులుఉండవన్నారు తద్వారా భూగర్భ జలాలు కూడా పెరగడం జరుగుతుందని కాల్వ మరమతుకు గతంలో 21 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ప్రాజెక్టు కోణాపూర్ నిజామాబాద్ జిల్లాలో ఉండడంవల్ల ఆయకట్టు ఎక్కువ వరకు వేములవాడ నియోజకవర్గ భాగంలో ఉండడం వల్ల రైతులకు ఇబ్బంది తలెత్తుతుంది నిర్వహణ బాధ్యతలు ఎవరికో ఒకరికి ఇచ్చేలా అధికారులు చూడాలని రోళ్ళ వాగు ప్రాజెక్ట్ ఉపయోగంలోకి తేవాలని రోడ్లవాగు ప్రాజెక్టు సామర్థ్యం పెంచే అవకాశాలు పరిగణలోకి తీసుకోవాలన్నారు ప్రజా ప్రభుత్వంలో రైతులకు పెద్దపీట వేయడం జరిగిందని రైతులకు రుణమాఫీ ఉచిత విద్యుత్ ఇవ్వడం జరిగిందని ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా మన ప్రాంతంలో 1737 కోట్లతో సాగునీటి కోసం భూమి పూజ నిర్వహించారు గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కలిగేట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పరులు పూర్తికాలేదు నేడు ప్రజా ప్రభుత్వంలో కలిగుట సూరమ్మ చెరువు రిజర్వాయర్ పనులు శనవేగంగా కొనసాగుతున్నాయని మొదటి ప్రాధాన్యత క్రమంలో పూర్తిచేసే ప్రాజెక్టులో కలిగుట సూరమ్మ చెరువు పెట్టడం జరిగిందన్నారు రైతులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు చాలా సంవత్సరాలుగా రైతులు ఎదురుచూస్తున్న రోడ్ల వాగు ప్రాజెక్టు పనులు చేపట్టడం జరుగుతుందని వర్షాకాలం నీటిని ఓడిసి పట్టడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కథలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి అజీమ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలకు అండగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



రాయపర్తి మే 19 (వుదయం ప్రతినిధి):మండల మహబూబ్నగర్ ఆరెగూడెం కేశవాపురం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ ఇమామ్ బి ఇటీవల అనారోగ్యం తో మృతిచెందగా వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆదేశాల మేరకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరు పాటీ శ్రీనివాసరెడ్డి పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సరుకులు అందించారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బందెల బాలరాజ్, సంధి దేవేందర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్, ముద్రబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, చిలువేరు సాయి గౌడ్, కొమ్ము రాజు, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, జాటోత్ అనిల్, బల్లెం యాదగిరి, స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -నేడు ముత్యం పల్లి రైతు వేదికలో అన్నదాతలకు అవగాహన కార్యక్రమం

కాసిపేట మే 19 (వుదయం విలేకరి) ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని పరిశోధన ఫలితాలను క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించాలనే సదుద్దేశంతో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు నేరుగా రైతులకు వ్యవసాయ విజ్ఞానాన్ని అందించడానికి వ్యవసాయ శాఖ సంయుక్త సహకారంతో నేడు ఉదయ 8.00 గంటలకు రైతు వేదిక ముత్యంపల్లి లో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి చల్లా ప్రభాకర్ తెలిపారు వానాకాలం ప్రారంభంలోనే రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో రైతులకు వ్యవసాయంలో వస్తున్నటువంటి నూతన సాంకేతిక అంశాలను అవగాహన పరచడంతో పాటు అధిక దిగుబడులను ఇచ్చేటువంటి నూతన వంగడాలు రకాల పై శిక్షణతో పాటుగా ముఖ్యంగా యూరియా వాడకం తగ్గించడం, మోతాదుకు మించి రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి, విత్తన కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, భూగర్భ జలాల పరిరక్షణ కోసం సాగు నీటి వినియోగం పై అవగాహన, పంటల మార్పిడి, చెట్ల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల గూర్చి విస్తృతంగా రైతులకు అవగాహన కల్పించడంలో భాగంగా రైతు వేదిక లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమానికి ముత్యంపల్లి రైతు వేదిక పరిధిలో గల రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని వ్యవసాయ సాంకేతిక అంశాలపై విస్తృత అవగాహన పెంచుకోవాలని రైతులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి కోఆర్డినేటర్ శాస్త్రవేత్తల బృందం డాక్టర్ శోభారాణి ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం రైతు వేదికకు విచ్చేసి రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వారితో పాటు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు

# విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా అని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 24 వేల ప్రభుత్వ పాఠశాలలో 21 లక్షల మంది పిల్లలకు ఉదయం వేళలో విద్యార్థులకు పోషక ఆహారం పానీయం రాగిజావ పంపిణీ చేయుటకు ఎం ఓ యు కొరకై వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ బాధ్యులు ఊటూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 22 నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు...

**-పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి...**
**-జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత**



జగిత్యాల మే 19 (వుదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు తేదీ 22 5 2025 నుండి 28 5 2025 వరకు ఆదివారం తో సహా అనగా తేదీ 25 5 2025 ఆదివారం కూడా జరగనున్నాయి ఇట్టి పరీక్షలు ప్రతిరోజు ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులకు 9 గంటల నుండి 12 గంటల వరకు రెండవ సంవత్సర విద్యార్థులకు మధ్యాహ్నము 2 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు జరుగుతాయి కావున మొదటి సంవత్సరం విద్యార్థులు ఉదయం 8 గంటల 30 నిమిషాల వరకు సంబంధిత పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని రెండవ సంవత్సర విద్యార్థులు మధ్యాహ్నం రెండు గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు పరీక్షలకు సంబంధించి వివిధ జిల్లా శాఖ అధికారులతో సమన్వయ సమావేశం సోమవారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత అధ్యక్షతన నిర్వహించారు పరీక్ష నిర్వహణకు అవసరమైన సహాయ సహకారాలు వివిధ శాఖల అధికారులు అందించాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతని పరీక్షల కన్వీనర్ బి నారాయణ కోరారు ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు జిల్లా శాఖల అధికారులు తమ సహకారాన్ని కన్వీనర్ కోరినట్లుగా అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బిఎస్ లతా ఆదేశించారు విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని పరీక్షలు సీసీ కెమెరాలు నిఘా నేతృత్వంలో జరుగుతున్నాయి కావున విద్యుత్ సరఫరా ఆటంకం లేకుండా చూడాలని ఆదేశించారు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు ఆరోగ్య సమస్య వచ్చినట్లయితే తక్షణమే వారికి చికిత్స ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్ఓ ని ఆదేశించారు ఫైర్ డిపార్ట్మెంట్ వారికి ప్రమాదాలు జరగకుండా సంబంధిత కళాశాల యాజమాన్యాలకు సూచనలు చేయాలన్నారు ఆర్టీసీ అధికారులు వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులను సకాలంలో చేరవేసే విధంగా వివిధ డిపో మేనేజర్లకు సూచించాలని జగిత్యాల డిపో మేనేజర్ ను ఆదేశించారు పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాటు జరగకుండా పరీక్షలు నిర్వహించాలని జిల్లా పరీక్షల కమిటీకి సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారి అగ్నిమాపక శాఖ అధికారి విద్యుత్ శాఖ ట్రాన్స్కో అధికారి పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారి డిఎంహెచ్ఓ అధికారి జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఆర్ఎంపి రాజ గంగారం మృతి జిల్లాకి తీరని లోటు...

**అంత్యక్రియలో జిల్లా ఆర్ఎంపి పిఎంపి సంఘం అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి ఆర్గనైజర్ సెక్రెటరీ నాగరాజు**



కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణానికి చెందిన రాపల్లి రాజగంగారం అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు సోమవారం కోరుట్ల పట్టణంలో ఆయన అంతక్రియలు నిర్వహించారు జిల్లా ఆర్ఎంపీ పిఎంపి అసోసియేషన్ సంఘాల నాయకులు ఇట్టి అంత్యక్రియలో పాల్గొన్నారు జగిత్యాల జిల్లాలోని కోరుట్ల పట్నం తో పాటు మండలంలోని గ్రామాల సామాన్య ప్రజలకు ఆయన అందించిన సేవలు మరువలేనివన్నారు జగిత్యాల జిల్లా ఆర్ఎంపి పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఐలేని రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా జగిత్యాల పాత తాలూకా గ్రామీణ సంఘాల బలోపేతానికి నిర్విరామ కృషి చేశారని కొనియాడారు సాధారణ ఆర్ఎంపి నుండి తన పిల్లలను ఉన్నత వైద్యులుగా తీర్చిదిద్ది కోరుట్లలో నాలుగు దశాబ్దాల క్రితం సాధారణ ఆర్ఎంపీగా తన సుదీర్ఘ ప్రస్థానం నుండి సామాజిక సేవ ప్రజా సంఘాల్లో కడవరకు అందవేసిన చేయిగా వ్యవహరిస్తూనే తన పిల్లలను ఉన్నత వైద్యులు గా తీర్చిదిద్దిన ఘనత రాజ్యాగంగారామ్ కే దక్కుతుందన్నారు ఇట్టి అంత్యక్రియలో రాజేశ్వర్ రెడ్డి నాగరాజు లతోపాటు శ్రీపతి కొక్కుల శ్రీనివాస్ రామ్మోహన్ అబ్దుల్లా చంద్రప్రకాష్ అశోక్ నర్సింలు శ్రీనివాస్ లక్ష్మణ్ రమేష్ జిల్లాలోని ఆర్ఎంపీలు పాల్గొన్నారు

# జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్.





వేంసూరు మే 19 (వుదయం ప్రతినిధి) వేంసూరు మండల పరిధిలోని భరిణిపాడు గ్రామంలో రైతులకు సబ్సిడీపై జీలుగు విత్తనాలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపిణీ చేశారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర %శీ% లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తున్నారని. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వైస్ చైర్మన్ వెంకటప్పరెడ్డి, కందుకూరు సొసైటీ చైర్మన్ గొర్ల సంజీవ రెడ్డి, సొసైటీ కూరపాటి నాని, ఏవో రామ్మోహన్ ఏఈఓ రీమా ప్రభుత్వ అధికారులు, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు పుచ్చకాయల సోమిరెడ్డి మరియు వేంసూరు మండలం, భరిణిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు బట్టల పంపిణీ.

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్**



మెట్ పల్లి మే 19 (వుదయం విలేఖరి) మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో పనిచేస్తున్న హమాలీ చాట దడువాయి కార్మికులకు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ బట్టలు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డు లో పని చేసే కార్మికులకు ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం బట్టలు పంపిణీ చేయడం జరిగిందని అలాగే కార్మికులు ఎండలో నీరసించిపోకుండా ప్రతీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రతిరోజు అందజేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ తిప్పిరెడ్డి అంజిరెడ్డి కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి పాలకవర్గ సభ్యులు అందె భరతరాణి పుల్లూరి నవీన్ సంకు గంగాధర్ పుల్ల శేఖర్ గౌడ్ పిడుగు అమ్మలాల్ అనిల్ రెడ్డి రాజశేఖర్ గుగులావత్ ప్రభాకర్ మానాల లింగారెడ్డి ఆపరేటర్ సతీష్ హమాలీ చాట దడ్వాయి కార్మికులు పాల్గొన్నారు

# డాక్టర్ గంగాసాగర్ ని సన్మానించిన మండల ఆర్ఎంపి పిఎంపి నేతలు.



మెట్ పల్లి మే 19 (వుదయం విలేఖరి) ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ సభ్యులుగా నియమితులైన మెట్పల్లి పట్టణ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ ని మెట్పల్లి మండల ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు ఈ సందర్భంగా పలువురు ఆర్ఎంపి పిఎం పి నేతలు మాట్లాడుతూ ఆయన చేసిన వైద్య సేవలకు మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు గాజంగి రాజు మల్లయ్య మండల అధ్యక్షులు బండి శంకర్ ఉపాధ్యక్షులు పులి సంజీవ్ కోశాధికారి చేపూరి కాషా గౌడ్ కమిటీ సభ్యులు పులసల శ్రీనివాస్ సదానందం సత్యనారాయణ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన జాన్సన్ నాయక్



ఖానాపూర్, మే 19(వుదయం విలేకరి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలం కామన్ పల్లి గ్రామంలో ఆరు నెలల క్రితం బీఆర్ఎస్ కార్యకర్త కామెర దుర్గయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.దుర్గయ్య సంఘటన మరువకముందే తన కూతురు కామెర మౌనిక సోమవారం రోజున అనారోగ్యంతో మృతి చెందింది.విషయం తెలుసుకున్న బీ ఆర్ ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ మౌనిక అంత్యక్రియల కోసం తన వంతుగా ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేరం శ్రీనివాస్ , తేజావత్ భరత్ నాయక్ , భూక్య శ్రీనివాస్ , బైజం లక్ష్మణ్ , జాడి వెంకటేష్ , జునుగురు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను ఘనంగా పున ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని






హనుమకొండ, మే19(వుదయం జిల్లా ప్రతినిధి) : వాసన్ ఐ కేర్ హాస్పిటల్ పేద ప్రజలకు మంచి సేవలందించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. హనుమకొండ లస్కర్ బజార్ లోని వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ను సోమవారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఏ ఎస్ జి ఎంటర్ప్రైజెస్ దేశంలోనే ప్రీమియర్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పటల్ ను పున ప్రారంభం జరుపుకుంటోందని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వాసన్ ఐ కేర్ ఆసుపత్రి డాక్టర్ల బృందానికి చీఫ్ సర్జన్ %ే% మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రతన్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో,అందుబాటు ధరల్లో అందరికీ కంటి సంరక్షణ సేవలను అందించే దిశగా పున ప్రారంభం జరుగుతుందన్నారు. వాసన్ ఐ కేర్, ఏ ఎస్ జి గ్రూప్, భారతదేశం అంతటా 83 నగరాల్లో 176కు పైగా బ్రాంచ్ ఉన్నవని దశాబ్దాలకు పైగా కృషి చేసిన వాసన్, నాణ్యత, విశ్వసనీయత, సంరక్షణతో పాటు ప్రతి ఒకరికి అందుబాటులో వైద్యం ఇవ్వటానికి సరికొత్త సేవలతో ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ ప్రతిష్ఠాపన తెలంగాణలో అధునాతన, సౌకర్యవంతమైన కంటి సేవలను విస్తరించటానికి దృఢ సంకల్పం తో ముందుకు వచ్చిందని తెలిపారు. ఈ ఆసుపత్రి లో వివిధ రకాల కంటి పరీక్షలు ఇక్కడ గ్లౌ కోమా, లాసిక్, డయాబెటిక్ రెటినోపతి, ఆక్యుప్లాస్టిక్ సమస్యలు, కార్నియల్ అల్సర్,,స్క్వింట్, న్యూరో-ఆప్తాల్ మాలజీ వంటి రోగాలను గుర్తించి, నయం చేయడంలో శిక్షణ పొందిన వైద్యులు ఉన్నారని తెలిపారు. ఈ పున ప్రారంభం సందర్భంగా వాసన్ ఐ కేర్ హాసిటల్ నందు ఈ నెల 25 తేదీన "బ్లూ డే" నీ పురస్కరించుకొని 5000 రూపాయలు విలువ గల కంటి పరీక్షలు ఉచితంగా నిర్వ హిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ వేముల శ్రీనివాస్,తోట పవన్, కల్లూరి పవన్, డాక్టర్ లు సర్తాజ్ ఎండీ ఖాన్, రాజ్ కుమార్, వెంకట రామ నర్సయ్య, ప్రమీల, ఉదిత్ అజ్జుని, సిబ్బంది పాల్గొన్నారు

# సామాజిక తనిఖీ ప్రజావేదిక.



ధర్మసాగర్ మే19(వుదయం జిల్లా ప్రతినిధి) హనుమకొండ జిల్లా , ధర్మసాగర్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో డి ఆర్ డి ఏ అదనపు డి ఆర్ డి ఓ హనుమకొండ శ్రీ శ్రీనివాస్ రావు ఆధ్వర్యములో 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక జరిగినది. ఇట్టి కార్యక్రమమునకు , కె.అనిల్ కుమార్ , ఎంపీడీఓ , డి వి ని నరసింహారెడ్డి , ప్లాంటేషన్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి , ఏపీవో సంపత్ , జేఈ శ్రీనివాస్ , పంచాయతీ కార్యదర్శులు , ఇజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు . ఇట్టి తనిఖీ లో భాగముగా 19 గ్రామపంచాయతీలలో రూ. 3,47,69,627/- సంబంధించిన రికార్డులు మరియు పనులను తనిఖీ చేసారు. దీనికి సంబంధించి రూ. 23,925 /- అభ్యంతరములు రావడం జరిగినది. ఇట్టి తనిఖీ ఎస్ ఆర్ పి రాజు , డి ఆర్ పి ల ఆధ్వర్యములో తనిఖీ జరిగినది.

# సరస్వతీ పుష్కరాలకు మల్లూరు మంగపేట దర్శనముకు బయలుదేరిన హనుమాన్ స్వాములు.



ఖానాపురం మే 19 (వుదయం ప్రతినిధి) మండలంలోని మంగళవారిపేట గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దర్శనము సరస్వతి పుష్కరాలకు మల్లూరు మంగపేట లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం హనుమాన్ భక్తులు సోమవారం సాయంత్రం బయలుదేరి వెళ్లారు. గత 37 రోజులుగా హనుమాన్ భక్తులు కఠోర ఉపవాస దీక్షలు ఆచరిస్తూ ఈనెల 22 హనుమాన్ జయంతి వరకు దీక్ష ఉంటుందని తెలుపుతూ ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన కాళేశ్వరంలోని ముక్తేశ్వరస్వామి సరస్వతి పుష్కరాలలో దర్శనం చేసుకుని మల్లూరు మంగపేట లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం చేసుకునేందుకు వెళ్తున్నట్లు స్వాములు తెలిపారు. స్వాములతో పాటు కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు మల్లూరు మంగపేట దర్శనంకు మాజీ ఎంపీటీసీ మూడు పూల్ సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్ గౌడ్, ఆలయ చైర్మన్ రేఖ శ్రీను, బానోతు వెంకన్న, స్వాములు మచ్చా వెంకన్నస్వామి, మేకల రవిస్వామి, తాళ్ల పెల్లి కమలాకర్ స్వామి, రవిస్వామి, లింబాస్వామి తోపాటు తదితరులు తరలి వెళ్లారు.

# చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ హద్దులు నిర్ణయించాలి



లక్షెట్టిపేట, మే 19 (వుదయం ప్రతినిధి): పట్టణంలోని స్థానిక ఇటిక్యాల పెద్ద చెరువు భూమికి హద్దులు నిర్ణయించాలని మత్స్య కార్మికుల సంఘం వారు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఐబీలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మత్స్య కార్మికుల సంఘం వారు మాట్లాడుతూ... కొంతమంది అక్రమార్కులు ఇటిక్యాల పెద్ద చెరువు భూమిలోని మట్టిని తొలగిస్తూ ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అన్నారు. చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ హద్దులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందించి ఆందోళనలు చేసిన ఇప్పటివరకు అధికారులు పట్టించుకొని హద్దులను ఏర్పాటు చేయలేదన్నారు. మత్స్య కార్మికులకు ఇటిక్యాల చెరువు కబ్జాలకు గురి అవుతుండడంతో జీవన ఉపాధి కరువు అవుతుందని ఆందోళన చెందుతున్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ హద్దులను ఏర్పాటు చేసి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికులు మేదినారాయణ భీమన్న, నరసయ్య, చందు, పోచం, పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సప్పరవి, ప్రసాద్ పాల్గొన్నారు.

# ధన్వాడ ఎంపీడీవోని గ్రామ కార్యదర్శి పై వెంటనే చర్యలు తీసుకోవాలి





ధన్వాడ మండల కేంద్రం లో ధన్వాడ గ్రామంలో గ్రామ కంఠం భూములు అక్రమంగా కబ్జా చేసుకుంటున్నారని సోమవారం బిఎస్.పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాసులు హైదరాబాదు రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేశారు ఇంతవరకు నారాయణపేట జిల్లా కలెక్టర్ క ఫిర్యాదు చేయగా ఇంతవరకు వాళ్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రాజకీయ నాయకులు అధికారులు కుమ్మక్కై ధన్వాడలో గ్రామ కంట భూములను రాజకీయ నాయకులు కబ్జా చేసుకుంటున్నారని ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడంలేదని వెంటనే స్పందించి ఎంపీడీవో గ్రామ కార్యదర్శి పై విచారణ జరిపి వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు

# బోడిపుడి భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి వేడుకలు



మధిర మే 19 (వుదయం ప్రతినిధి) బోడెపుడి భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య ప్రజా ప్రజా ప్రతినిధిగా ఎలా ఉండాలో చేసి చూపించే ప్రజాప్రతినిధులుగా ఆదర్శంగా నిలిచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు, పట్టణ మండల కార్యదర్శి మందా సైదులు టౌన్ కమిటీ సభ్యులు పాపినేని రామన్న రాధాకృష్ణ, మండవ ఫణీంద్ర కుమారి, సుకూర్, సుందరయ్య, పెంటి వెంకటరావు, ఆది వెంకటేశ్వరరావు, మల్లాచారి, వడ్రానప మధు, వెంకట్రావు, వద్దండు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్ తాసిల్దార్ కార్యాలయంలో అవినీతి ఆఫీసర్




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/( వుదయం ప్రతినిధి) డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ గ్రామ శివారు సత్యతండకు చెందిన బానోత్ లాల్, హౌస్ లోన్ కోసం ఒక బ్యాంకును సంప్రదించగా .. ఇంటి లింకు డాక్యుమెంట్స్ తీసుకొని రావాలని లాల్ ను తెలుపగా వెంటనే డోర్నకల్ తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి రికార్డు అసిస్టెంట్ నాగరాజు ని 1995 సంవత్సరం నుండి లింకు డాక్యుమెంట్ అడగ్గా 2000 రూపాయలు ఇస్తేనే లింక్ డాక్యుమెంట్ ఇస్తానని లేకుంటే ఇవ్వనని తెలపడంతో చివరికి తన దగ్గర ఉన్న 1300, రూపాయలను రికార్డ్ అసిస్టెంట్ నాగరాజుకు పోన్ పే ద్వారా, ట్రాన్స్ఫర్ చేశారు..1300, రూపాయిలను తీసుకున్న రికార్డ్ అసిస్టెంట్ నాగరాజు లాల్ కు తప్పుడు ఇంటి డాక్యుమెంట్ అందచేశాడు... ప్రజలకు సేవ చేయడం కోసం ప్రభుత్వం నుండి లక్షల్లో జీతాలు తీసుకుంటూ.. ప్రజలు సేవ చేయకుండా ప్రజల రక్తాన్ని పాలుగా తాగుతున్న అవినీతి తిమింగలం రికార్డు అసిస్టెంట్ నాగరాజు పై చట్ట చర్యలు తీసుకోని, లాల్ కు ఇంటి డాక్యుమెంట్, తో పాటు నాగరాజు కు పోన్ పే ద్వారా చేసిన 1300 రూపాయలను తిరిగి చెల్లించాలని కోరుతున్నారు.. చూడాలి అధికారులు ఎలా స్పందిస్తారో.

# క్షణికావేశంలో యువకుడి ఆత్మహత్య

నిజాంసాగర్, మే 19 (వుదయం ప్రతినిధి): క్షణికావేశంలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన సోమవారం నిజాంసాగర్ మండలంలో చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఆరేపల్లి గ్రామానికి చెందిన కొంకుల రాకేశ్(20)? ఇసుక లారీపై పని చేస్తుండేవాడు. తల్లిదండ్రులు గంగారాం, పోచవ్వ బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్?కు వలస వెళ్లారు. శనివారం రాత్రి ఇంటికి వచ్చిన గంగారాం తన కొడుకు తరచూ ఫోన్లల్లో ఎక్కువ సేపు మాట్లాడుతుండడంతో మందలించాడు. దీంతో మనస్థాపానికి గురైన రాకేశ్? సోమవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉ రేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి



మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# బేస్మెంట్ లెవెల్ ఇందిరమ్మ ఇళ్లకు లక్ష రూపాయల నిధులు విడుదల



కాసిపేట మే 19 (వుదయం విలేకరి) ఇందిరమ్మ ఇండ్ల పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కాసిపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు లబ్ధిదారులు హాజరయ్యారు మండలం లోని బుగ్గ గూడ లో ఇందిరమ్మ ఇళ్లు బేస్మెంట్ లెవెల్ వరకు నిర్మాణ పనులు చేపట్టగా ఒక లక్ష రూపాయల నిధులు విడుదల చేయడం జరిగిందని ఇండ్ల ను త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో సత్యనారాయణ సింగ్, కార్యదర్శి సురేష్ , లక్ష్మీనారాయణ సీనియర్ సహాయకులు,ఇందిరమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు

# వరి కోయలు దహనం చేస్తుండగా

## పొగకు ఊపిరాడక రైతు మృతి

నడికూడ, మే 19 (వుదయం ప్రతినిధి): వరి కొయ్యలను దహనం చేస్తుండగా మంటలు చెలరేగి పొగ వేడికి ఊపిరాడక రైతు మృతి చెందాడు. ఈ విషాద ఘటన హనుమకొండ జిల్లా, నడికూడ మం డలం కేంద్రం దగ్గర చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకా రం.. నడికూడ మండలంలోని నర్సక్కపల్లి గ్రామానికి చెందిన అముదాపురం శంకర్రావు (60) వ్యవసాయం చేస్తున్నాడు. తన పొలంలో వరి కొయ్యలను తగలబెట్టగా, దట్టమైన పొగల వేడికి శ్వాస అందక అక్కడికక్కడే మృతి చెం దాడు. శంకర్రావుకు భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. వారం దరికీ వివాహాలు జరిగాయి. భార్య కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుంది. శంకర్రావు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వరికోల్ లో పోలీస్ కళాజాత

నడికూడ, మే 19 (వుదయం ప్రతినిధి): మండలంలోని వరికోల్ లో ఆదివారం రాత్రి పరకాల పోలీసుల ఆధ్వర్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ నాయక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల్లో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలన్నారు. యువత మత్తుకు బానిస కావొద్దని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నేరాలపై 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు

# కుక్కల లలిత అనే మహిళా మృతి



కాసిపేట మే 19 (వుదయం విలేకరి) భూపాలపల్లి లోనే చెల్పూర్ గ్రామానికి చెందిన కుక్కల లలిత, (48), సోమగూడెం లోని తన అక్క అయిన పిట్టల భాగ్యమ్మ వద్ద ఉంటూ త్రాగుడు కు బానిస అయిన మృతురాలు సోమవారం ఉదయం 9 గంటల సమయంలో సోమగూడెం లోని భరత్ కాలనీలో గల సింగరేణి కరెంట్ బిల్డింగ్ వరండాలో చనిపోయి ఉందని ఆమె త్రాగుడు కు బానిస అయి ఆహారం తినకుండా ఉండడం వలన చనిపోయి ఉంటుందని తగు చర్యల కొరకు బెల్లంపల్లి బూడిదగడ్డ బస్తి కి చెందిన మృతురాలి కుమార్తె పెద్దపల్లి రమ్య ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని కాసిపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు

# చక్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి రాములు నాయక్



కాసిపేట మే 19 (వుదయం విలేకరి) దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ యూనియన్ ఎలక్షన్ లో 100% పోటీ చేస్తున్నానని ఓరియంట్ సిమెంట్ మాజీ అధ్యక్షులు రాము నాయక్ తెలిపారు తను పోటీ చేయడం లేదని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని ఈ ఎన్నికలు నేనే తీసుకువస్తున్నని రాములు నాయక్ ఎన్నికలలో పోటీ చేయడం లేదనేది దుష్ప్రచారం మాత్రమేనని తను 100% పోటీ చేస్తున్నానని రేపటి ఎన్నికలలో పర్మినెంట్ కార్మికులందరూ ఐక్యమత్యంగా ఉండి చక్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు

# ధన్వాడ లో రైతులకు అందుబాటులో జిలుగు విత్తనాలు



ధన్వాడ మే 19 (వుదయం విలేకరి) మండల కేంద్రంలోని రైతులకు జిలుగు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సోమవారం అధికారులు తెలిపారు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రంలో విత్తనాలు లభిస్తావని 30 కిలోల బస్త కు 2138 రూపాయలు ఉంటుందని మరియు 50 శాతం సబ్సిడీ విత్తనాలపై ఉంటుందని వెంటనే రైతులు పట్టా పాసు బుక్కు ఆధార్ కార్డు తీసుకొని అధికారులను కలిసి విత్తనాలు తీసుకువెళ్లాలని అధికారులు కోరారు

# అనర్హులైన పోడుదారుల కాస్తులో ఉన్న అటవీ భూములు స్వాధీనం




కాసిపేట మే 19 (వుదయం విలేకరి) కాసిపేట మండలం లోని సోనాపూర్ సెక్షన్ పరిధి లక్ష్మీపూర్ బీటు లో గల అనర్హులైన పోడుదారులు, హక్కు పత్రాలు లేకుండా అటవీ భూమిని ఆక్రమించిన వారు, అటవీ భూమిని సాగు చేయడానికి వీలులేదని దేవాపూర్, అటవీ క్షేత్రాధికారి కే. అనితా తెలిపారు. సోమవారం సంబంధిత అక్రమ పోడుదారుల ను, అటవీ శాఖ సిబ్బంది కలిసి ఈ సంవత్సరం నుండి అటవీ భూమిలో పంట పండించుకోవడానికి వీలులేదని అటవీ భూమిని అటవీశాఖ స్వాధీనం చేసుకుంటుందని తెలిపారు పోడుదారులు సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ కె.రాము ఎఫ్ బి ఓ సి హెచ్ ప్రమోద్ ,అటావీ సిబ్బంధి, పోలీసులు గ్రామస్తులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి...

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ఈస్ట్ మే 19(వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ,నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి లు,డిఆర్డిఓ కౌసల్య దేవి, జెడ్పీ సీఈవో రామ్ రెడ్డి పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించడమైనది. వివిధ సమస్యల పై అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. జిల్లా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పరిష్కరించలేని దరఖాస్తులను అందుకు కారణాలను దరఖాస్తుదారునికి తెలియపరచాల్సిందిగా జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారుల సూచించారు. ప్రజావాణి లో వివిధ శాఖల వారీగా 128 దరఖాస్తులు స్వీకరించగా, అందులో రెవెన్యూ సమస్యలపై 54, పిడి హౌసింగ్ మున్సిపాలిటీ-7, దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46దరకాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, త్రాగునీటి సమస్య తదితర అంశాలపై జిల్లా యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ డి సి ఓ నీరజ డిపిఓ కల్పన వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమం...



కోరుట్ల మే 19 (వుదయం ప్రతినిధి) కోట్ల పట్టణ పరిసర గ్రామ ప్రజలు తేదీ 20 5 2025 మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం కలదు కావున ఆర్టీసీ కి సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే 7382534960 ఫోన్ నెంబర్ కు కాల్ చేసి తెలియజేసి తగిన సలహాలు సూచనలు తెలుపగలరు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ, ఏఎంసి మాజీ చైర్మన్.



ఖానాపురం మే 19 (వుదయం ప్రతినిది) మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కోరే మల్లయ్యరాధా దంపతుల కుమార్తె వివాహ రిసెప్షన్ కు మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులు ప్రణతివిష్ణులపై అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాటోత్ రమేష్, సొసైటీ మాజీ డైరెక్టర్ సొంటి లక్ష్మణ్, నాయకులు బూస అశోక్ యాదవ్, జాటోత్ సదర్ లాల్, బందారపు శ్రీను, బూస కుమార్, తమ్మిశెట్టి జంపయ్య తదితరులు పాల్గొన్నారు




# బిజినెస్




## అప్పుల ఊబిలో జెన్‌కో

రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ(జెన్‌కో) అప్పుల ఊబిలో కూరుకుపోయింది. బొగ్గు అందించే సంస్థలకు, సరఫరా చేసే కంపెనీలకు కూడా చెల్లించలేని పరిస్థితిలో ఉంది. తీసుకున్న అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని స్థితికి చేరుకుంది. జెన్‌కో నుంచి విద్యుత్‌ను వాడుకుంటున్న డిస్కంలు నిధులను మాత్రం సక్రమంగా చెల్లించడం లేదు. దీంతో అప్పులతోనే సంస్థను నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ప్రభావం విద్యుత్ ఉత్పత్తిపై పడుతోందని అధికారులు చెబుతున్నారు. సుమారు రూ.30 వేల కోట్ల వరకు జెన్‌కో అప్పుల్లో ఉంది. రాష్ట్రంలో మూడు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లు జెన్‌కో ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. విజయవాడలోని నార్లా తాతారావు థర్మల్ పవర్ ప్లాంట్(ఎన్‌టిటిపిఎస్), నెల్లూరులోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్(ఎస్‌డిఎస్‌టిపిపి), కడపలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంట్(ఆర్‌టిపిపి) ఉన్నాయి. వీటికి తెలంగాణలోని సింగరేణి, ఒడిశాలోని మహానది బొగ్గు గనుల నుంచి బొగ్గు రావాలి. రైల్వే లైన్ల ద్వారా, షిప్‌ల ద్వారా గానీ బొగ్గు చేరుతోంది. ఈ సరఫరా చేసే కంపెనీలకు జెన్‌కో వేల కోట్లలో బకాయిలు ఉంది. ఏ రాష్ట్రం కూడా ఇంత పెద్దమొత్తంలో బకాయిలు పెట్టలేదని అధికారులు చెబుతున్నారు. కోల్ కంపెనీలతో పాటు గనుల నుంచి సరఫరా చేసే కాంట్రాక్టర్లకు కూడా పెద్ద మొత్తంలో బకాయి పడింది. దీంతో ప్లాంట్లకు చేరాల్సిన బొగ్గు ఆలస్యమవుతోంది. నెల్లూరులోని కృష్ణపట్నం పోర్ట్ నుంచి ఆర్‌టిపిపికి సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్‌కు సుమారు రూ.200కోట్ల వరకు జెన్‌కో బకాయి పడి ఉంది. ఈ బకాయి పేరుకుపోవడంతో ఆ కాంట్రాక్టర్ సరఫరా నిలిపివేశారు. దీంతో ఆర్‌టిపిపికి సరఫరా తగ్గడంతో ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు అడుగంటిన పరిస్థితి నెలకొంది. విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లలో కనీసం 15 రోజులకు సరిపడా బొగ్గు నిబంధనల ప్రకారం ఉండాలి. ఎన్‌టిటిపిఎస్‌లో 10 రోజులకు, ఎస్‌డిఎస్‌టిపిఎస్‌లో 6 రోజులకు సరిపడ బొగ్గు ఉంది.ఆర్‌టిపిపిలో ఒక్క రోజుకు కూడా సరిపోయే బొగ్గు లేకపోవడం గమనార్హం. ఈ ప్లాంట్‌లో మొత్తం ఆరు యూనిట్లు ఉన్నాయి. 210 యూనిట్లు 5తో పాటు 600 యూనిట్ ఒకటి ఉంది.ఒక రోజుకు 28,500 మెట్రిక్ టన్నుల బొగ్గు ఇక్కడ అవసరం. కానీ అక్కడ కేవలం 17,109 మెట్రిక్ టన్నులు మాత్రమే అందుబాటులో ఉంది. గనుల నుంచి వచ్చిన బొగ్గును కోల్ స్టోరేజ్‌లో ఉంచి ప్లాంట్లలో వాడతారు. కానీ బొగ్గు లేకపోవడంతో వచ్చింది వచ్చినట్లే నేరుగా ఉపయోగిస్తున్నారు. ప్లాంట్ అధికారులు మాత్రం రైల్వే ర్యాకులు వస్తున్నాయని, బొగ్గు పరిస్థితి మెరుగుపడుతుందని చెబుతున్నారు. కొరత వల్ల ప్లాంట్‌లో ఉత్పత్తి కూడా తగ్గింది. ప్లాంట్ సామర్థ్యం 1650 మెగావాట్లు కాగా శనివారం 900 మెగావాట్ల ఉత్పత్తే వచ్చినట్లు సమాచారం.

## యూకే కుబేరుల జాబితాలో హిందుజా హవా..



పారిశ్రామికవేత్త గోపీచంద్ హిందుజా నేతృత్వంలోని హిందుజా కుటుంబం మరోసారి సత్తా చాటింది. తాజాగా విడుదలైన 'సండే టైమ్స్ రిచ్ లిస్ట్ 2025'లో ఈ కుటుంబం అగ్రస్థానంలో నిలిచింది. దీంతో బ్రిటన్ అత్యంత ధనవంతుల జాబితాలో హిందుజా గ్రూప్ వరుసగా నాలుగో ఏడాది తమ స్థానాన్ని నిలబెట్టుకుంది. వీరి సంపద విలువ 35.3 బిలియన్ పౌండ్లుగా ఉంది. 110 ఏళ్ల చరిత్ర కలిగిన హిందుజా గ్రూప్ ఆర్థికం, రవాణా, వైద్య రంగాల్లో 38 దేశాలకు విస్తరించి, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని మరింత బలోపేతం చేస్తోంది. అదే సమయంలో దాతృత్వ కార్యక్రమాల్లోనూ తమ ఉనికిని చాటుతోంది. 110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది. 'సండే టైమ్స్' ప్రచురించే ఈ ప్రతిష్ఠాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. "హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది" అని 'టైమ్స్' పేర్కొంది.గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న 'గ్రీన్' మార్పును సూచిస్తోంది."మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం" అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది. హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకులు పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు.

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..




గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఇటీవల లక్ష రూపాయలు దాటిన గోల్డ్ ధర.. ప్రస్తుతం దిగి వచ్చింది. మీరు బంగారం కొనాలని చూస్తే మే 19వ తేదీన బంగారం ధరల గురించి తెలుసుకోండి. సోమవారం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పు లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా దేశీయంగా 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 87,190 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 95,120 రూపాయల వద్ద కొనసాగుతుంది. అలాగే వెండి ధర విషయానికొస్తే 96,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ87,190 ఉండగా, 24 క్యారెట్ల తులం ధర రూ.95,120 వద్ద ఉంది. ఇక ఢిల్లీ ధర విషయానికొస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,340 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,270 ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 87,190 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,120 ఉంది.గత కొన్ని రోజులుగా తగ్గుతూ పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా తగ్గింది. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడంతో బంగారం ధరలు తగ్గాయి. ప్రజలు బంగారంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా స్టాక్ మార్కెట్ వంటి ఎంపికలను ఇష్టపడతారు ఎందుకంటే వాతావరణం బాగున్నప్పుడు, ప్రజలు రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా ఉంటారు. దీనితో పాటు, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో శాంతి నెలకొంటుందనే ఆశ, భారతదేశం-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత ముగిసిన వార్త కూడా బంగారం డిమాండ్‌ను ప్రభావితం చేశాయి. అంతేకాకుండా, డాలర్ ధర పెరుగుదల, స్టాక్ మార్కెట్ పెరుగుదల కూడా బంగారం మెరుపును తగ్గించాయి. అయితే, కొన్ని రోజుల క్షీణత తర్వాత, ఆ ధోరణి మళ్ళీ పెరుగుతోంది.

## బంగ్లా ఆంక్షలకు ప్రతి ఆంక్షలు



భారత-బంగ్లాదేశ్ మధ్య వైరం ముదురుతోంది. ఆ దేశం నుంచి దిగుమతయ్యే రెడీమేడ్ దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువుల దిగుమతులను భూమార్గం ద్వారా కాకుండా కోల్‌కతా లేదా ముంబై సమీపంలోని నవసేనా రేవుల ద్వారా మాత్రమే అనుమతిస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత నూలు, బియ్యం దిగుమతులతో పాటు అనేక వస్తువులపై బంగ్లాదేశ్ ఇటీవల ఇదే తరహా ఆంక్షలు విధించింది. ఎవరైనా భారత ఎగుమతిదారు భూమార్గం ద్వారా బంగ్లాదేశ్‌కు సరుకులు ఎగుమతి చేయాలంటే ప్రతి కిలోమీటరుకు టన్నుకు 1.8 టాకాల చొప్పున ప్రత్యేక ఫీజు విధించింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లా దిగుమతులపై ఈ ఆంక్షలు విధించింది. ఈ నిషేధం ప్రభావం మన దేశానికి బంగ్లాదేశ్ చేసే 42 శాతం (77 కోట్ల డాలర్లు) ఎగుమతులపై ఉంటుందని అంచనా. నిషేధం ప్రభావం ఈశాన్య రాష్ట్రాలు, దేశంలో ఇతర ప్రాంతాల్లో రెడీమేడ్ దుస్తులు తయారు చేసే దేశీయ ఎంఎసఎంఈలకు మేలు చేస్తుందని భావిస్తున్నారు. నిజానికి బంగ్లాదేశ్ చౌకగా చైనా నుంచి వస్త్రాలు దిగుమతి చేసుకుని వాటిని దుస్తులుగా మార్చి మన దేశానికి జీరో డ్యూటీతో ఎగుమతి చేస్తోంది. దీనికి చెక్ పెట్టాలని దేశీయ పరిశ్రమ ముఖ్యంగా ఎంఎసఎంఈలు ఎప్పటి నుంచో ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. 'మేము ఎప్పటి నుంచో దీని గురించి అడుగుతున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం దేశీయ పరిశ్రమకు ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం' అని దుస్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఏఈపీసీ) జాతీయ వైస్ చైర్మన్ ఏ శక్తివేల్ అన్నారు. ఈ పరస్పర ఆంక్షలతో బంగ్లాదేశ్ అధికంగా నష్టపోతుందని భావిస్తున్నారు. ఇప్పటి వరకు ఆ దేశ ప్రధాన ఎగుమతులైన దుస్తులు, ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలను భూమార్గం ద్వారా కోల్‌కతా, లేదా ముంబైకి తరలించి విదేశాలకు ఎగువుమతి చేసేది. దీంతో ఈ రేవులు బంగ్లాదేశ్ సరుకులతో నిండిపోయి తమ సరుకులు నిల్వ చేసేందుకు కనీసం చోటు కూడా దొరకడం లేదని భారత ఎగమతిదారులు ఎప్పటి నుంచో ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. గత ఏడాది బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలోని ప్రభుత్వాన్ని పడగొట్టి మహ్మద్ యూనస్ నాయకత్వంలోని ప్రభుత్వం అధికారం చేపట్టాక అక్కడ భారత వ్యతిరేకత ప్రబలిపోయింది. దీంతో కేంద్ర ప్రభుత్వం బంగ్లాదేశ్‌పై ఆర్థిక యుద్ధాన్ని తీవ్రం చేస్తోంది.

## త్వరలో కొత్త రూ.20 కరెన్సీ నోట్లు




మహాత్మాగాంధీ (కొత్త) సిరీస్ కింద త్వరలో కొత్త రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేయనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నోట్లపై ప్రస్తుత ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకం ఉంటుంది. రాబోయే రూ.20 నోట్ల డిజైన్, ఫీచర్లు మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్ కింద ప్రస్తుతం చెలామణిలో ఉన్న నోట్ల మాదిరిగానే ఉంటాయని సెంట్రల్ బ్యాంక్ స్పష్టం చేసింది. కలర్ స్కీమ్, కొలతలు, సెక్యూరిటీ ఫీచర్లు, వెనుకవైపు ఉండే ఎల్లోరా గుహల చిహ్నం.. అన్నీ అలాగే ఉంటాయి. "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా త్వరలో మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లో గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తుంది. ఈ నోట్ల డిజైన్ అన్ని విధాలుగా మహాత్మా గాంధీ (కొత్త) సిరీస్‌లోని రూ .20 నోట్లను పోలి ఉంటుంది" అని సెంట్రల్ బ్యాంక్ ఒక నోటిఫికేషన్‌లో పేర్కొంది. కాగా గతంలో జారీ చేసిన అన్ని రూ.20 నోట్లు జారీ చేసే గవర్నర్ సంతకంతో సంబంధం లేకుండా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. కొత్త గవర్నర్ సంతకంతో కొత్త నోట్లను జారీ చేయడం అనేది ఆర్‌బిఐ అధినాయకత్వం మార్పు తరువాత సాధారణంగా జరిగే ప్రక్రియే. ఇది ప్రస్తుత కరెన్సీ నోట్ల వినియోగం లేదా విలువను ప్రభావితం చేయదు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# జాతీయం – అంతర్జాతీయం

## పాలస్తీనియన్లకు పరిమిత

### ఆహారానికి కేబినెట్ ఆమోదం



ఇజ్రాయిల్ గాజాపై వరుస దాడులు కొనసాగిస్తూనే ఉంది. ఈ దాడుల వల్ల వేలాది మంది పాలస్తీనియన్లు చనిపోగా.. మరికొంతమంది ఆకలితో మృతి చెందారు. ఇదిలా ఉండగా.. ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తున్నప్పటికీ గాజాలోని పాలస్తీనియన్లకు ఆహార సరఫరాను సైతం ఇజ్రాయిల్ నిలిపివేసింది. అయితే తాజాగా ఇజ్రాయిల్ రక్షణ దళాలు (ఐడిఎఫ్) సిఫార్సుల మేరకు పరిమిత ఆహారాన్ని పాలస్తీనియన్లకు సరఫరా చేసేందుకు తన కేబినెట్ ఆమోదించినట్లు ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు చెప్పారని సోమవారం యూరోన్యూస్ నివేదించింది. ఇటీవల ఇజ్రాయిల్ పాల్పడిన భూ ఉపరితల దాడుల వల్ల వందమందికి పైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ దాడుల తర్వాతనే నెతన్యాహు పాలస్తీనియన్లకు ఆహారాన్ని సరఫరా చేయడానికి ఆమోదించినట్లు యూరో న్యూస్ తెలిపింది.

## న్యూయార్క్‌లో నౌకా ప్రమాదం

అమెరికాలో మరోసారి ఘోరమైన నౌకా ప్రమాదం జరిగింది. ప్రపంచవ్యాప్త సృహద్భావ యాత్రకు బయలుదేరిన మెక్సికన్ నౌక న్యూయార్క్‌లోని బ్రూక్లిన్ బ్రిడ్జి ని ఎత్తు కావడంతో బలంగా తగిలింది. నగరంలో మధ్య నుంచి ప్రవహించే ఈస్ట్ నది పై ఈ వంతెన ఉంది.ప్రమాద ఘటనతో తీవ్రంగా గాయపడ్డ నలుగురిలో నౌకా యాన సిబ్బందిలోని ఇద్దరు మృతిచెందారు. ఇక నౌక ప్రాచీనమైన వంతెన పైకప్పుకు తగిలి గాలిలో వేలాడిన స్థితిలో ఉంది. దీనితో ఇందులోని జనం గావుకేకలు పెట్టారు. తరువాత స్థానిక సహాయ బృందం వచ్చి రక్షించింది. న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ అడమ్స్ ఘటన గురించి తెలిపారు. 142 ఏండ్ల క్రితం కట్టిన ఈ బ్రిడ్జి ఇప్పుడు నౌకా తాకిడితో పెద్దగా ముప్పు లేకుండా నిలబడిందని అయితే ఇద్దరు మృతి చెందారని, 19 మందిని చికిత్సలకు తరలించారని వెల్లడించారు. చాలా ఎత్తుగా ఉండే ఈ నౌకలో ఘటన దశలో 277 మంది ఉన్నారు. కాగా మొదటి రెండు అంతస్తులు బ్రిడ్జికి తగిలి పాడయ్యాయి. ప్రమాదం ఏ విధంగా జరిగిందీ? కారణాలు ఏమిటనేది తెలియాల్సి ఉందని మేయర్ చెప్పారు. నౌక బ్రిడ్జిని ఢోకొనడం, కొంత భాగం గాలిలో తేలియాడుతూ ఉన్న దృశ్యాలు స్థానిక సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తాయి. బ్రూక్లిన్ ప్రాంతంలోని ఈ బ్రిడ్జి వద్ద నౌక అతి వేగంగా వెళ్లడంతోనే ప్రమాదం జరిగినట్లు ప్రాధమికంగా నిర్థారించారు. ఘటన తరువాత ఇక్కడ జలమార్గంలోనూ , రోడ్లపై కూడా చాలా సేపటి వరకూ ట్రాఫిక్ స్తంభించింది. నౌకలో తలెత్తిన సాంకేతిక లోపాలతోనే ఇది ఆగకుండా ముందుకు సాగి బ్రిడ్జికి తట్టుకుని నిలిచిందని అధికారులు తొలి దశలో నిర్థారించారు.

## ఇజ్రాయెల్ దాడిలో 103 మంది బలి

దీర్ఘకాలిక దాడుల పీడిత గాజా స్ట్రిప్ మరోసారి ఇజ్రాయెల్ భీకర దాడులతో తల్లడిల్లింది. ఆదివారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ సేనలు తమ సుదీర్ఘకాలపు టార్గెట్ ఖాన్‌యూనిస్‌పై జరిపిన దాడులలో కనీసం 103 మంది వరకూ దుర్మరణం చెందారు.పలు ఆసుపత్రులకు క్షతగాత్రులు రావడం, చికిత్స పొందుతూ వీరిలో కొందరు మృతి చెందడం జరిగిందని స్థానిక అధికారులు తెలిపారు. దాడుల క్రమంలో తమ టార్గెట్లు ఏమిటనేది కూడా గుర్తించనంత విచక్షణారహితంగా ఇజ్రాయెల్ ఇటీవలి కాలంలో వరుసగా వైమానిక ఇతరత్రా దాడులకు దిగుతోంది. ఈ క్రమంలో సాధారణ పౌరులు బాధితులు అవుతున్నారు. ప్రత్యేకించి ఉత్తర గాజాలో ఆదివారం పలు ప్రాంతాలు గాయాలతో తల్లడిల్లుతూ , సరైన చికిత్స లేకుండా రోదిస్తూ ఉన్న పౌరులు, అనేక ప్రాంతాలలో భౌతిక కాయాలు దిక్కులేకుండా పడి ఉన్నాయి. దీనితో ఈ అమానుష యుద్ధ పరిస్థితి నుంచి తమకు విముక్తి ఎప్పుడని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ తెల్లవారుజామునే జబాలియా శరణార్థ శిబిరంపై దాడుల తరువాత భయానక పరిస్థితి ఏర్పడింది. అనేక మంది దాడులలో మృతి చెందారు. ఆకలి దప్పులు తీర్చుకోవడానికి, తలదాచుకోవడానికి ఇక్కడికి వస్తే తమకు ఇక్కడ కూడా దిక్కులేని స్థితి ఏర్పడిందని బాధితులు వాపోతున్నారు. తమతో పాటు తలదాచుకున్న వారి తలలు తెగిపడ్డాయి. మా కాళ్లు చేతులు విరిగి పడ్డామని ఓ ముసలి వ్యక్తి తెలిపారు. ఇప్పట్లో తమ బాధల నుంచి ఎప్పటికైనా విముక్తి దక్కుతుందా ? అనేది తమను కలిచివేస్తున్న ప్రశ్న అని చెప్పారు. తమకు బతుకు అనేది తాత్కాలికం అయ్యి, చావు ఎప్పుడు అయినా తరుముకుని వచ్చి , కబళించుకు వెళ్లే తంతు అయిందని తన పిల్లలు మృతి చెందగా బాధను దిగమింగుతూ ఓ నడివయస్సు మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ ప్రాంతంలో ఇప్పటికీ తలదాచుకుంటూ వస్తున్న హమాస్ తీవ్రవాదుల పూర్తి ఏరివేత తమ టార్గెట్ అని ఇజ్రాయెల్ స్పందించింది. ఈ దాడులలో పౌరుల మృతి గురించి స్పందించలేదు. కాగా ఇజ్రాయెల్ ఇప్పుడు తమ ఆయుధ పొదిలోని అత్యంత శక్తివంతమైన సరికొత్త గిడియన్స్ ఛారియట్స్‌ను దాడికి వాడిందని వెల్లడైంది. ఈ ప్రత్యేక ఆయుధ వ్యవస్థ లక్షణాలు ఇతరత్రా వివరాలను ఇజ్రాయెలీలు వెల్లడించలేదు. ఇక ముందు తెలిసివస్తుందని ఓ సైనికాధికారి వ్యాఖ్యానించారు.

## జో బైడెన్‌కు క్యాన్సర్



అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని ఆయన కార్యాలయం ఆదివారం తెలిపింది. మూత్ర సంబంధిత లక్షణాలు, ప్రోస్టేట్ నాడ్యూల్ కనిపించిన తర్వాత బైడెన్‌ను గత వారం వైద్యులు చూశారు. శుక్రవారం ఆయనకు ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. ప్రోస్టేట్ క్యాన్సర్‌లకు గ్లీసన్ స్కోర్ అని పిలువబడే స్కోర్ ఇవ్వబడుతుంది. ఇది సాధారణ కణాలతో పోలిస్తే క్యాన్సర్ కణాలు ఎలా కనిపిస్తాయో 1 నుండి 10 స్కేల్‌లో కొలుస్తుంది. బైడెన్ కు ఈ స్కోరు 9 అని, క్యాన్సర్ విస్తృతంగా వ్యాప్తి చెందుతుందని ఆయన కార్యాలయం పేర్కొంది. ప్రోస్టేట్ క్యాన్సర్ శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించినప్పుడు, అది తరచుగా ఎముకలకు వ్యాపిస్తుంది. స్థానికీకరించిన క్యాన్సర్ కంటే మెటాస్టాసైజ్డ్ క్యాన్సర్ చికిత్స చాలా కష్టం ఎందుకంటే మందులు అన్ని కణితులను చేరుకోవడం, వ్యాధిని పూర్తిగా తొలగించడం కష్టంగా ఉంటుంది.

## పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతా

ఉక్రెయిన్‌లో రక్తపాతాన్ని ముగించడానికి రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతానని అమెరికా అధ్యక్షులు ట్రంప్ పేర్కొన్నారు. కాల్పుల విరమణపై రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య మొదటి ప్రత్యక్ష చర్చలు జరిగిన ఒక రోజు తర్వాత ట్రంప్ ఈ ప్రకటన చేశారు. సోమవారం పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడతానని అన్నారు. పుతిన్, ట్రంప్‌ల ఫోన్‌కాల్ సిద్ధం చేయనున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ అన్నారు. పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీల మధ్య సమావేశం ఇరుపక్షాలు ఒక ఒప్పందానికి వచ్చిన తర్వాత మాత్రమే సాధ్యమవుతుందని అంతకు ముందు ఆయన ప్రకటనలో పేర్కొన్న సంగతి తెలిసిందే. గతమూడేళ్లలో మొదటిసారిగా రష్యా, ఉక్రెయిన్ ప్రతినిధుల మధ్య ప్రత్యక్షంగా చర్చలు జరిగాయి. ఇరు దేశాలు చెరో వెయ్యిమంది ఖైదీలను విడుదల చేసేందుకు అంగీకరించాయని రష్యా ప్రతినిధి బృంద నేత వ్లాదిమిర్ మెదినిస్కీ పేర్కొన్నారు. 2022లో యుద్ధం ప్రారంభమైన తర్వాత కుదిరిన అతిపెద్ద యుద్ధ ఖైదీల మార్పిడి ఒప్పందమిది.

## ఇస్రో కీలక శాటిలైట్ పరీక్ష విఫలం



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రతిష్టాత్మక పిఎస్ఎల్‌వి ప్రయోగం ఆదివారం విఫలం అయింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి అత్యంత విశ్వసనీయ పిఎస్ఎల్‌వి వాహకనౌక నుంచి భూ పర్యవేక్షక ఉపగ్రహ పరీక్ష జరిపి, ఈ శాటిలైట్‌ను నిర్ణీత కక్ష్యలోకి పంపించాలని నిర్ణయించారు. అయితే ప్రయోగం తరువాత కొద్ది నిమిషాలకే పిఎస్ఎల్‌వి సాంకేతిక లోపాలతో కదలకుండా మొరాయించింది. దీనితో ఈ ప్రయోగం విఫలం అయినట్లు ఇస్రో గుర్తించింది. ఈ స్పేస్‌పోర్టు నుంచి ఇస్రోకు ఇది 101వ మిషన్. పిఎస్ఎల్‌వి సి 61 వాహక నౌక నిర్ణీత కాలం ప్రకారం తెల్లవారుజామున 5ః59 నిమిషాలకు తన లక్ష్యాన్ని పూర్తి చేయాల్సి ఉంది. అయితే మిషన్‌లో సరిగ్గా 12వ నిమిషంలో రాకెట్‌లో లోపం తలెత్తినట్లు నిర్ధారణ అయింది. ఆదివారం విఫలమైన యాత్ర గురించి ఇస్రో ఛైర్మన్ వి నారాయణన్ మీడియాకు ఆ తరువాత తెలిపారు. ఇది తమ సంస్థకు 101వ మిషన్. శ్రీహరికోట నుంచి దీనిని తలపెట్టాం. పిఎస్ఎల్‌వి నాలుగంచెల వాహక నౌక , ప్రయోగపు రెండో దశ వరకూ అంతా సవ్యంగా సాగింది. అయితే మూడో స్టేజ్ కూడా బాగానే ఆరంభం అయింది. అయితే తరువాతి క్రమంలో లోపాలతో పిఎస్ఎల్‌వి మొండికేసిందని, నిర్ణీత లక్ష్యం నెరవేరలేదని ఆయన వైఫల్యాన్ని అంగీకరించారు. మోటారు సంబంధిత సంచాలక వ్యవస్థలో తలెత్తిన ఛాంబర్ ప్రెషర్ లో లోపం పిఎస్ఎల్‌వి వైఫల్యానికి దారితీసిందని ఆయన వివరించారు. ఇప్పుడు తమ సాంకేతిక బృందం రంగంలోకి దిగింది. ఎందుకు ఈ యాంత్రిక లోపం తలెత్తిందనేది ఆరా తీస్తోందని , త్వరలోనే అని విషయాలు తెలియచేయడం జరుగుతుందని వివరించారు. విఫల ప్రయోగానంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

## సత్యం చెప్పలేని సమాజం: సుప్రీం కోర్టు

సామాజిక వ్యవహారశైలిలో కొట్టొచ్చే మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో పౌరులు అత్యధిక సంఖ్యలో ఎక్కడా సత్యం వైపు (society cannot tell truth) నిలబడటం లేదని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. ఇది ఇప్పటి సత్యం అయితే ఇది ఆవేదనాయుతం అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 2017 లో జరిగిన భివాండి కార్పొరేటర్ (కాంగ్రెస్) మనోజ్ మహత్రే హత్యోదంతంలో కేసువిచారణ క్రమంలో ఈ వ్యాఖ్యలు వెలువడ్డాయి. అప్పటి హత్య ఘటనలో పలువురి వాంగ్మూలాలు ఇతరత్రా ఆధారాలు ఉన్నప్పటికీ , వేరే ఆధారాలపై మహారాష్ట్ర ప్రభుత్వం ఆధారపడి ఉంటోందని ప్రశ్నించారు. హత్యకేసులో ప్రధాన నిందితుడు ప్రశాంత్ భాస్కర్ మహత్రే బెయిల్ దరఖాస్తు విచారణ క్రమంలో న్యాయమూర్తులు సూర్యకాంత్, ఎన్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం స్పందించింది. ఈరోజుల్లో ఎవరు కూడా నిజాలను చెప్పేందుకు ముందుకు రావడం లేదని, భయాలతో సామాజిక విలువలు (society cannot tell truth) అడుగంటుతున్నాయని, ఈ కేసు క్రమంలో సాక్షులను బెదిరించే తంతు సాగుతోందని, అయితే విలువల క్షీణత నేపథ్యంలో సత్యం మరుగునపడుతోందన్నారు.



## ఇండియాతో అన్ని వివాదాలపై చర్చిస్తాం

అన్ని వివాదాలపై త్వరలోనే ఇండియాతో చర్చలు కొనసాగిస్తామని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ అధినేత యూనిస్ ఖాన్ అన్నారు. ఇటీవల రెండు దేశాలు భూమార్గం ద్వారా జరిగే ఎగుమతులు, దిగుమతులపై ఆంక్షలు విధించుకున్నాయి. షేక్ హాసినా సర్కార్ పడిపోయిన తర్వాత యూనిస్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం.. భారత్ కు ప్రతికూలంగా వ్యవహరిస్తుంది. ఈక్రమంలో ఆదేశానికి భారత్ నుంచి భూమార్గాన జరిగే దిగుమతులపై అదనంగా 10శాతం పన్ను విధిస్తామని, కేవలం ఇండియా దిగుమతులు రేవుల ద్వారానే తమ దేశంలోకి రావాలని మెలికే పెట్టింది.దీంతో ఆగ్రహించిన భారత్..ఆదేశానికి ఇటీవల కౌంటర్ ఇచ్చింది. బంగ్లా వ్యాపారులు కూడా కోల్‌కతా లేదా ముంబై ఓడరేవుల నుంచే భారత్‌కు ఆ దేశ దిగుమతులు రావాలని, లేకుంటే అదే స్థాయిలో పన్ను చెల్లించాలని పేర్కొంది. ఈక్రమంలో భారత్ చర్యలపై ఆదేశ ప్రభుత్వాధినేత స్పందించి..ఇండియాతో చర్చల ద్వారా వాణిజ్య వివాదాలను పరిష్కరించుకుంటామని తెలిపారు.

## థరూర్ పేరు తీసివేత రాహుల్ పనే



న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై వ్యతిరేకంగా ప్రపంచ స్థాయి దౌత్యానికి కేంద్రంతలపెట్టిన దౌత్య బృందాల వ్యవహారం వివాదాస్పదం అయింది. ఈ ప్రతినిధి బృందంలో చేరేందుకు కాంగ్రెస్ అంగీకరించింది. అయితే తమ పార్టీ తరఫున బృందంలో ఉండే సభ్యుల పేర్లను తెలిపే క్రమంలో ఎంపి శశి థరూర్ పేరు చేర్చలేదు. నలుగురు ఎంపిల పేర్లను కేంద్ర ప్రభుత్వానికిపార్టీ పంపించింది. అయితే రాహుల్ స్వయంగా పంపించిన పేర్ల జాబితాలో థరూర్ పేరు చేర్చలేదని వెల్లడైంది. ఆనంద్‌శర్మ, గౌరవ్ గగోయ్, డాక్టర్ సయ్యద్ నసీర్ హుస్సేన్, రాజా బ్రార్ పేర్లతో పార్టీ జాబితా పంపించారు. అయితే ఈ జాబితాలో లేని శశి థరూర్‌ను కేంద్రం ప్రతినిధి బృందంలోకి తీసుకుంది. అంతేకాకుండా ఆయనఅఖిల పక్ష ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది. ఆయన తిరువనంతపురం నుంచి నాలుగు సార్లు ఎంపిగా ఉన్న ఘనత వహించారు . కాగా సీనియర్ ఎంపి థరూర్ పేరు లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎంపిల జాబితాను పంపించడాన్ని బిజెపి తప్పుపట్టింది. పలు విధాలుగా ఈ పేర్ల వ్యవహారం ప్రశ్నార్థకంగా ఉందని బిజెపి అధికార ప్రతినిధి అమిత్ మాలవ్యా స్పందించారు. శశి థరూర్ ప్రముఖ వక్త. ఆయన సందర్భోచిత సమయస్ఫూర్తి, ఏ దేశం వెళ్లినా అక్కడి భాషల్లో కూడా మాట్లాడగలిగే సత్తా సంతరించుకుని ఉన్న సీనియర్ ఎంపి అని పార్టీ ఐటి ఇన్‌చార్జి అయిన మాలవ్యా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకించి రాహుల్ గాంధీ కావాలనే థరూర్ పేరు పక్కకు పెట్టారని, ఎందుకు ఇదంతా ? ఇది రాహుల్ అభద్రతా భావమా? లేక థరూర్ పట్ల ఈర్షనా, లేదా హై కమాండ్‌ను తనను కాదని ఎదిగిపోయే వారిని సహించలేని అసహనమా అని ప్రశ్నించారు.

## రైతు పొలంలో రూ.35 వేల కోట్లు

### విలువ చేసే బంగారం..!

ఫ్రాన్స్‌లోని ఓ రైతు రాత్రికి రాత్రే కోటీశ్వరుడయ్యే అదృష్టం తలుపుతట్టినా, ప్రభుత్వ నిబంధనలు ఆయన ఆనందాన్ని ఆవిరి చేశాయి. తన పొలంలో సాధారణ పరిశీలన చేస్తుండగా, ఊహించని విధంగా భారీ బంగారు నిక్షేపాలు బయటపడటంతో ఆ రైతు సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. అయితే, ఈ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే ఫ్రెంచ్ ప్రభుత్వం రంగంలోకి దిగి, తదుపరి కార్యకలాపాలన్నింటినీ నిలిపివేసింది. మధ్య ఫ్రాన్స్‌లోని ఆవెర్న్ ప్రాంతానికి చెందిన 52 ఏళ్ల రైతు మైఖేల్ డూపాంట్, రోజూ మాదిరిగానే తన వ్యవసాయ భూములను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో పొలం పక్కనే ఉన్న వాగులో ఏదో మెరుస్తున్న వస్తువు ఆయన కంటపడింది. "నేను రోజూలాగే నా పొలాన్ని చూసుకుంటున్నాను. అప్పుడు పక్కనే ఉన్న వాగులో బురదలో ఏదో మెరుపు కనిపించింది. కొంచెం లోతుగా తవ్వగానే, నా చేతిలో ఉన్నది చూసి నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను," అని మైఖేల్ డూపాంట్ ఆశ్చర్యం వ్యక్తం చేసినట్లు డైలీ గెలాక్సీ పత్రిక పేర్కొంది. ఆయన చేతికి చిక్కినవి స్వచ్ఛమైన బంగారు గడ్డలు కావడంతో ఈ వార్త వేగంగా వ్యాపించింది. ఈ ఆకస్మిక ఆవిష్కరణ గురించి తెలియగానే నిపుణులు, అధికారులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం, ఆ భూమిలో 150 టన్నులకు పైగా బంగారం ఉండవచ్చని, దీని విలువ సుమారు 4 బిలియన్ యూరోలు (దాదాపు రూ.35 వేల కోట్లకు పైగా) ఉంటుందని భూవిజ్ఞాన శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో బంగారం దొరకడం అనుభవజ్ఞులైన జియాలజిస్టులను సైతం ఆశ్చర్యానికి గురిచేసిందని డైలీ గెలాక్సీ తెలిపింది. అయితే, మైఖేల్ డూపాంట్ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. ప్రభుత్వ అధికారులు వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుని, ఫ్రాన్స్ సహజ వనరుల చట్టాల ప్రకారం తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఎలాంటి తవ్వకాలు లేదా వెలికితీత పనులు చేపట్టరాదని ఆదేశించారు. పర్యావరణంపై ప్రభావం, చట్టపరమైన చిక్కులపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

## కేదార్‌నాథ్‌లో హెలి అంబులెన్స్..

### తృటిలో తప్పిన పెను ప్రమాదం

రిషికేశ్: ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో శనివారం ఎయిర్ అంబులెన్స్ కుప్పకూలింది. ఎయిమ్స్ రిషికేశ్ హెలి అంబులెన్స్ సర్వీస్‌కు చెందిన హెలికాప్టర్ వెనుక భాగంలో దెబ్బతినడంతో కూలిపోయింది. విమానంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. ఎత్తైన ప్రాంతంలో వైద్య అత్యవసర సేవలో పాల్గొనేందుకు వెళ్లిన హెలికాప్టర్ వెనుక భాగంలో సాంకేతిక సమస్యల కారణంగా అత్యవసర ల్యాండింగ్ జరిగింది. ఈ క్రమంలో హెలికాప్టర్ కూలిపోయింది. ప్రమాద సమయంలో హెలికాప్టర్ లో పైలట్, ఓ డాక్టర్, వైద్య సిబ్బంది ఒకరు ఉన్నట్లు తెలుస్తోంది. గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ఈ ప్రమాదాన్ని ధృవీకరించారు. ప్రయాణీకులందరూ సురక్షితంగా ఉన్నారని తెలిపారు. ప్రాణనష్టాన్ని నివారించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పైలట్, ఆన్‌బోర్డ్ సిబ్బంది కీలక పాత్ర పోషించిందని ఆయన అన్నారు.

# చక్కని ఆరోగ్యం

## వారానికి ఒకసారైనా

### ఐస్ బాత్ ట్రై చేయండి !



చల్లటి నీటిలో స్నానం చేయడం కాస్త పిచ్చితనంగా అనిపించవచ్చు, కానీ ఐస్ బాత్ లేదా చల్లని స్నానాలు మీ శరీరానికి, మనస్సుకు అద్భుతాలు చేస్తాయి. వారానికి ఒకసారి ప్రయత్నించవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది. ఐస్ బాత్ వల్ల మీ శరీరం ఉత్తేజితమవుతుంది. రక్తం ఉరకలెత్తుతుంది. చల్లటి నీటిలో స్నానం చేయడం కాస్త పిచ్చితనంగా అనిపించవచ్చు, కానీ ఐస్ బాత్ లేదా చల్లని స్నానాలు మీ శరీరానికి, మనస్సుకు అద్భుతాలు చేస్తాయి. వారానికి ఒకసారి ప్రయత్నించవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది. ఐస్ బాత్ వల్ల మీ శరీరం ఉత్తేజితమవుతుంది. రక్తం ఉరకలెత్తుతుంది. సహజమైన శక్తిని అందిస్తుంది. తాజాగా ఉన్న ఫీలింగ్ అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట చేస్తే రోజంతా ఎనర్జటిక్‌గా ఉంటారు. ఐస్ బాత్ వాస్తవానికి మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఇది మీ నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది, మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. రాత్రిపూట సులువుగా, హాయిగా నిద్రపోతారు. మీరు వ్యాయామం చేస్తుంటే లేదా కండరాలు నొప్పిగా అనిపిస్తే ఐస్ బాత్ సహాయపడుతుంది. చల్లటి నీరు మంటను తగ్గిస్తుంది, మీ కండరాలు వేగంగా కోలుకోవడానికి, నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఐస్ బాత్ వల్ల మీ రక్త నాళాలు బిగుతుగా మారి తర్వాత వదులవుతాయి. దీనివల్ల రక్త ప్రసరణ మెరగవుతుంది. కాలక్రమేణా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రక్తపోటును నియంత్రిస్తుంది. మీ మూడ్‌కు ఐస్ బాత్ బూస్ట్‌లా పనిచేస్తుంది. ఐస్ బాత్ మరీ చల్లగా అనిపించవచ్చు. కానీ ఇది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. మీ మెదడులో ఎండార్ఫిన్లు వంటి ఫీల్-గుడ్ రసాయనాల విడుదలను ప్రేరేపిస్తాయి, ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి. బరువు తగ్గడానికి కూడా ఐస్ బాత్ అద్భుతంగా పనిచేస్తుంది. మీ శరీరం చల్లగా ఉన్నప్పుడు, వెచ్చగా ఉంచటానికి ఇది ఎక్కువ శక్తిని బర్న్ చేస్తుంది. ఇది మీ జీవక్రియను పెంచడానికి, కాలక్రమేణా బరువు తగ్గించే లక్ష్యాలకు చేరువ కావడానికి సాయం చేస్తుంది. ఐస్ బాత్ మీ రోగనిరోధక ప్రతిస్పందనను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనివల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశం తక్కువ. ఇది మీ శరీరానికి కొంచెం 'షాక్' ఇస్తుంది. ఇది వైరస్, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడుతుంది.

## కొబ్బరి పువ్వులతో

### ఎన్ని లాభాలో తెలుసా..?




కొబ్బరి పువ్వులు ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడటంతో పాటు మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలిగిస్తాయి. కొబ్బరి పువ్వులు గర్భధారణ లో, మధుమేహం నియంత్రణలో, జుట్టు ఆరోగ్యానికి, శరీరం లోని రక్త చక్కెర ను నియంత్రించడంలో ఉపయోగపడతాయి. గర్భధారణ సమయంలో శరీరంలో హార్మోన్లు మారడం వల్ల తలనొప్పులు, వెన్నునొప్పులు, చర్మ సమస్యలు కలగొచ్చు. అందులో కొబ్బరి పువ్వులు ఒక సహజ మార్గంగా ఉపశమనం ఇస్తాయి. గర్భిణీ స్త్రీలకు వెన్నునొప్పి ఎక్కువగా ఉంటే కొబ్బరి పువ్వులు తినడం చాలా ఉపయోగకరంగా ఉంటాయి. అదే విధంగా గర్భధారణలో జుట్టు, చర్మ ఆరోగ్యానికి కూడా కొబ్బరి పువ్వులు మేలు చేస్తాయి. జుట్టు పొడిబారడం, చర్మం ఎండిపోవడం వంటి సమస్యలు తగ్గిపోతాయి. డయాబెటిస్ అనేది చాలా మందికి ఉండే ఆరోగ్య సమస్య. రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. కొబ్బరి పువ్వులు తినడం ద్వారా రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు. కొబ్బరి పువ్వులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. వీటిలో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉండటం వల్ల డయాబెటిస్ ఉన్నవారు భయపడకుండా వీటిని తినవచ్చు. మరింత ఆరోగ్యంగా ఉండేందుకు కొబ్బరి పువ్వులు మంచి ఎంపికగా మారాయి. బరువు తగ్గాలనుకునే వారికి కొబ్బరి పువ్వులు మంచి ఎంపిక అవుతాయి. ఎందుకంటే ఇందులో కేలరీలు తక్కువగా ఉంటాయి. అదే సమయంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్, ప్రోటీన్ శరీరానికి తగిన శక్తిని ఇస్తూ ఆకలిని నియంత్రిస్తాయి. దీని వలన మనం ఎక్కువ తినకుండానే కడుపు నిండినట్టు సంతృప్తిగా ఉండగలుగుతాం. కొబ్బరి పువ్వులో ఫైబర్ తో పాటు పొటాషియం కూడా ఉంటుంది. అధిక బరువు ఉన్నవారు వీటిని తినడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించవచ్చు. అంతేకాకుండా మొత్తం కొలెస్ట్రాల్ కూడా నియంత్రించవచ్చు. ఇది గుండె ఆరోగ్యానికి మంచిది. కొబ్బరి పువ్వులు గర్భధారణకు అవసరమైన సహకారాన్ని ఇస్తాయి. ఫలితంగా గర్భం ధరించే అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. కొబ్బరి పువ్వును విరేచనాలు తగ్గించడంలో ఉపయోగిస్తారు. ప్రేగు కదలికలు సాఫీగా జరగడం కోసం కూడా వీటిని తీసుకోవచ్చు. కొబ్బరి పువ్వులు అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సహాయపడతాయి.

## అరటిపండ్లు కొనేముందు..!



అరటిపండ్లపై చిన్న ఎరుపు రంగు మచ్చలు కనిపిస్తే ఆ పండు మరింత రుచిగా ఉండవచ్చు. కాబట్టి అలాంటి అరటిపండ్లను కొనడానికి వెనుకాడకూడదు. ఈ ఎరుపు మచ్చలు పండు బాగా పండి, తియ్యగా ఉంటుందని సూచిస్తాయి. అంతేకాకుండా కొన్నిసార్లు ఇలాంటి మచ్చలున్న అరటిపండ్లు తక్కువ ధరకే లభిస్తాయి. మార్కెట్‌లో ఏడాది పొడవునా అరటిపండ్లు అందుబాటులో ఉంటాయి.. వాటిలో వెయ్యికి పైగా రకాలు ఉన్నాయి. కాబట్టి మనకు ఒక ప్రత్యేకమైన అరటిపండు రకం తప్పకుండా ఉంటుంది. ఒకే రకం అరటిపండును ప్రతిరోజూ తిన్నా.. అన్ని రకాలను రుచి చూడటానికి కొంత సమయం పడుతుంది. ప్రకృతి మనకు అనేక రకాల అరటిపండ్లను అందించింది. వాటిని కొనుగోలు చేసేటప్పుడు కొన్ని చిట్కాలు పాటిస్తే.. మంచి అరటిపండ్లు తక్కువ ధరకు పొందవచ్చు. మీరు మార్కెట్‌కు వెళ్లినప్పుడు తాజాగా, పచ్చగా ఉన్న అరటిపండ్లను చూస్తారు. పక్కనే మరొక దుకాణంలో బాగా పండిన, చిన్న ఎర్రటి మచ్చలు కలిగిన అరటిపండ్లు కూడా ఉంటాయి. చాలా మంది చూడటానికి బాగున్న కొత్త అరటిపండ్లను కొనడానికి మొగ్గు చూపుతారు. అయితే చిన్న ఎర్రటి మచ్చలున్న అరటిపండ్లు ఆరోగ్యకరమైనవిగా ఉండే అవకాశం ఉంది. అవి బాగా పండి రుచిగా కూడా ఉంటాయి. మీరు మార్కెట్‌లో వెంటనే తినడానికి సిద్ధంగా ఉన్న అరటిపండ్లను అడగండి. అలా అడిగితే దుకాణదారుడు వాటిని సగం ధరకే ఇవ్వవచ్చు. దీనికి కారణం మచ్చలు ఉన్న పండ్లు సాధారణంగా త్వరగా అమ్ముడుపోవు. ఒకవేళ వాటిని నిల్వ చేసినా మరుసటి రోజు వాటి అమ్మకాలు తగ్గుతాయి. అలాంటప్పుడు వాటిని పారవేయాల్సి వస్తుంది లేదా ఆవులకు ఇవ్వాల్సి వస్తుంది. కాబట్టి మచ్చలున్న అరటిపండ్లను కొనడం వల్ల దుకాణదారునికి కూడా లాభదాయకంగా ఉంటుంది. చిన్న ఎర్రటి మచ్చలున్న అరటిపండ్లు సాధారణ అరటిపండ్లతో పోలిస్తే ఆరోగ్యానికి మరింత మంచివని కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి. జంతువులపై జరిపిన కొన్ని పరిశోధనల ప్రకారం ఇవి క్యాన్సర్ నిరోధక లక్షణాలను కలిగి ఉండవచ్చని కనుగొనబడింది. నిపుణులు కూడా ఇలాంటి అరటిపండ్లు తినడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం కొంతవరకు తగ్గవచ్చని సూచిస్తున్నారు. అయితే ఈ విషయంపై మరింత లోతైన పరిశోధనలు జరగాల్సి ఉంది. మచ్చల అరటిపండ్లలో ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ అనే ప్రోటీన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచి క్యాన్సర్ కణాలను నాశనం చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు కణాలు క్యాన్సర్ గా మారకుండా ఆపుతాయి. ఫైబర్ వల్ల మన ప్రేగులు ఆరోగ్యంగా ఉంటాయి. పెద్దప్రేగు క్యాన్సర్ రాకుండా రక్షిస్తుంది. పొటాషియం ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులు తగ్గించేందుకు సహాయపడుతుంది. విటమిన్ సి, విటమిన్ బి6, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. ఫైబర్, పొటాషియం కలిసి జీర్ణక్రియను బాగుచేస్తాయి. చర్మంపై మచ్చలు, మొటిమలు తగ్గడంలో కూడా సహాయం చేస్తాయి. మచ్చలు పెద్దగా, నల్లగా మారిన అరటిపండ్లు చెడిపోయి ఉంటాయి. అందువల్ల ఆ అరటిపండ్లు వదిలేయండి. చిన్న ఎర్రటి మచ్చలు ఉన్న అరటిపండ్లు కొనండి. అవి మంచి పండ్లు, తక్కువ ధరకు లభిస్తాయి. ప్రతి రోజూ 1 లేదా 2 అరటిపండ్లు తినడం మంచిది. కానీ డయాబెటిక్ వారు అరటిపండు తిన్న తర్వాత రక్తంలో చక్కెర ఎక్కువవుతుందని చూసుకోవాలి. డయాబెటిస్ ఉన్నవారు అరటిపండ్లు తినేటప్పుడు ఎన్ని తినాలో డాక్టర్‌ని అడగాలి.

## పండ్లు ఆరోగ్యానికి మంచివే కానీ..?



పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు రక్తంలోని చక్కెర స్థాయిలపై ఒకే విధమైన ప్రభావం చూపవు. కొన్ని పండ్లలో చక్కెర ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునేవారు పండ్లను ఎంచుకునే విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పండ్లలో సహజంగా ఫ్రక్టోజ్, గ్లూకోజ్ రూపంలో చక్కెరలు ఉంటాయి. ఇవి ప్రాసెస్ చేసిన చక్కెరల కంటే భిన్నమైనవి. పండ్లలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల చక్కెర నెమ్మదిగా రక్తంలోకి శోషించబడుతుంది. అందువల్ల పండ్ల రసాలు, చక్కెర కలిపిన స్వీట్ల కంటే నేరుగా పండ్లు తినడం ఆరోగ్యకరమైనది. అయినప్పటికీ కొన్ని పండ్లలో ఫ్రక్టోజ్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొవ్వు కాలేయం, ఇన్సులిన్ నిరోధకత, బరువు పెరగడం, కొందరిలో ట్రైగ్లిజరైడ్స్ పెరగడానికి దోహదం చేయవచ్చు. అందువల్ల, పండ్లను ఎంచుకునేటప్పుడు శ్రద్ధ వహించడం ముఖ్యం. రక్తంలో చక్కెర ఎక్కువగా ఉన్నవారు తక్కువ GI కలిగిన పండ్లను తీసుకోవడం మంచిది. ఈ పండ్లు చక్కెర స్థాయిలను గణనీయంగా పెంచకుండా అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఉదాహరణకు.. స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్బెర్రీలు, బ్లాక్బెర్రీలు వంటి బెర్రీలలో చక్కెర తక్కువగా, యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. యాపిల్స్ లో ఫైబర్, విటమిన్ సి సమృద్ధిగా ఉంటాయి. బేరి పండ్లలో ఫైబర్ అధికంగా ఉండి రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది. చెర్రీలలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా, చక్కెర తక్కువగా ఉంటాయి. పీచెస్ తక్కువ చక్కెరను కలిగి ఉండి విటమిన్ ఎ, సి ని అందిస్తాయి. ప్లమ్స్ లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కివి పండ్లలో విటమిన్ సి, ఫైబర్ ఎక్కువగా ఉంటాయి. నారింజ పండ్లు రిఫ్రెష్ గా ఉండటమే కాకుండా విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో నిండి ఉంటాయి. ఈ పండ్లను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి స్థిరంగా ఉంటుంది. జీవక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అరటిపండు, మామిడి, ద్రాక్ష, పైనాపిల్, పుచ్చకాయ, ఎండిన పండ్లు (ఎండుద్రాక్ష, ఖర్జూరం వంటివి), అలాగే పండ్ల రసాలు (100 శాతం స్వచ్ఛమైనవి కూడా) వంటి కొన్ని పండ్లలో చక్కెర ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ పండ్లను మితంగా తీసుకోవడం మంచిది. పండ్లు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనవి అయినప్పటికీ రక్తంలో చక్కెర స్థాయిల విషయంలో జాగ్రత్త వహించడం అవసరం. తక్కువ GI కలిగిన పండ్లను ఎక్కువగా తీసుకోవడం, ఎక్కువ చక్కెర ఉన్న పండ్లను మితంగా ఉపయోగించడం మంచిది. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ తమ శరీరానికి తగిన ఆహారం గురించి వైద్య నిపుణుల సలహా తీసుకోవాలి.

## ఖాళీ కడుపుతో ఈ జ్యూస్

### తాగితే నొప్పులన్నీ మాయం..!



ప్రస్తుత రోజుల్లో చాలా మంది యూరిక్ యాసిడ్ సమస్యతో బాధపడుతున్నారు. ఇది శరీరంలో ప్యూరిన్ అనే పదార్థం విరిగినప్పుడు ఏర్పడుతుంది. ఈ పదార్థం రక్తంతో కలిసి మూత్రపిండాలకు చేరుతుంది. సాధారణంగా యూరిన్ ద్వారా బయటకు వెళ్లిపోతుంది. కానీ శరీరం నుంచి అది పూర్తిగా బయటకు పోకపోతే దాని మోతాదు పెరుగుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు శరీర కీళ్లలో నొప్పి మొదలవుతుంది. ఒక్కొక్కసారి కూర్చోవడం, లేవడం కూడా కష్టంగా మారుతుంది. యూరిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్నప్పుడు గుండె సమస్యలు, రక్తపోటు, మూత్రపిండాల్లో రాళ్లు, ఆర్థరైటిస్ వంటి వ్యాధులు కూడా వస్తాయి. అందుకే దీనిని త్వరగా నియంత్రించడం అవసరం. దీన్ని తగ్గించేందుకు సహజమైన మార్గాల్లో కాకరకాయ రసం ఒకటి. దీని రసం తాగితే యూరిక్ యాసిడ్ కి మంచి నియంత్రణ ఉంటుంది. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. కాకరకాయలో ఐరన్, మెగ్నీషియం, పొటాషియం, విటమిన్ సి, కాల్షియం, బీటా కెరోటిన్ వంటి పదార్థాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్ కి తోడు గౌట్ అనే సమస్యపై పోరాడతాయి. ఆరోగ్యాన్ని కాపాడటానికి ఇది సహాయపడుతుంది. కాకరకాయ మధుమేహం ఉన్నవాళ్లకు కూడా చాలా ఉపయోగపడుతుంది. దీనిలో ఉండే పదార్థాలు ఇన్సులిన్ లాంటి పని చేస్తాయి. ఫలితంగా శరీరంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. విటమిన్ A, C, బీటా కెరోటిన్, ఖనిజాలు, ఫైబర్ ఇందులో సమృద్ధిగా ఉంటాయి. ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో అర కప్పు కాకరకాయ రసం తాగితే మంచిది. చేదు తక్కువ చేయాలంటే కొద్దిగా నల్ల ఉప్పు లేదా నిమ్మరసం కలపాలి. ఇలా తాగితే గౌట్, ఆర్థరైటిస్ సమస్యలపై లాభం ఉంటుంది. ఇష్టపడని వాళ్లు కూరగాయల రూపంలో కాకరకాయ తినవచ్చు. తొలుత బాగా కడగాలి.. తరువాత ముక్కలుగా కట్ చేసి ఆరబెట్టాలి. ఆ తర్వాత మెత్తగా పొడి చేసుకుని ప్రతి ఉదయం ఒక టీస్పూన్ గోరువెచ్చని నీటితో తాగాలి. కాకరకాయ రసం యూరిక్ యాసిడ్ తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే మధుమేహం ఉన్నవాళ్లకూ ఇది మంచిది. ఇంట్లోనే సులభంగా లభించే ఈ చేదు కూర శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడుతుంది.

## ఉదయం లేవగానే

### ఈ నీళ్లు తాగితే మస్తు ఎనర్జీ..!



పసుపు మనం వంటల్లో వాడే సాధారణ పదార్థం. కానీ దీన్ని నీటితో కలిపి తాగితే శరీరానికి మంచి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే రోగనిరోధక శక్తి బలపడుతుంది. శరీరం లోపలికి శుభ్రత వస్తుంది. ఇది సహజంగా వ్యాధుల నుండి రక్షణ ఇస్తుంది. పూర్వకాలంలో పెద్దలు నీటిని రాగి పాత్రల్లో నిల్వ చేసే వారు. వారి దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యానికి ఇది ఒక కారణం. రాగిలోని ఖనిజాలు నీటిలో కరిగిపోవడం వల్ల ఆ నీరు తాగితే శరీరం శక్తిని పొందుతుంది. అంతేకాకుండా ఇది సహజంగా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ శరీరంలో వాపులు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు వంటి సమస్యలపై ప్రభావితం చూపుతుంది. అలాగే రాగిలో ఉండే గుణాలు శరీరంలోని జీవకణాలకు అవసరమైన శక్తిని ఇస్తాయి. ఈ రెండు కలిస్తే రోగనిరోధక శక్తి మెరుగవుతుంది. పసుపులో ఉండే పదార్థాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. జ్ఞాపకశక్తిని పెంచుతాయి. ఇది చదువుకునే పిల్లలకు కూడా మేలు చేస్తుంది. రాగి నీరు పేగుల పని తీరును మెరుగుపరుస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమవుతుంది. పొట్టలో ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యల నుండి ఉపశమనం కలుగుతుంది. పసుపు చర్మాన్ని ప్రకాశవంతంగా మారుస్తుంది. ఇది లోపల నుంచి రక్తాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. రాగిలో ఉండే ఖనిజాలు చర్మానికి కొత్త కణాలను తయారు చేయడంలో సహాయపడతాయి. శరీరానికి అవసరమైన ఐరన్ ను గ్రహించడంలో రాగి నీరు ఉపయోగపడుతుంది. ఇది రక్తహీనతను తగ్గించడంలో సహాయపడుతుంది. ప్రత్యేకించి పిల్లలు, గర్భిణులు దీని వల్ల మంచి ఫలితాలు పొందగలుగుతారు. రోజూ ఉదయం ఒక గ్లాసు నీటిని రాగి సీసాలో నుంచి తీసుకొని అందులో చిటికెడు పసుపు కలిపి తాగాలి. ఇది శరీరానికి సహజ శుద్ధిని కలిగిస్తుంది. రోజూ అలవాటుగా మార్చుకుంటే శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఈ అలవాటుతో ఎక్కువ ఖర్చు లేకుండానే ఆరోగ్యంగా ఉండొచ్చు. మందులపై ఆధారపడాల్సిన అవసరం తక్కువగా ఉంటుంది. ఇది సహజంగా శరీర శ్రేయస్సును పెంచుతుంది. ఈ విధంగా రాగి సీసాలో నిల్వ చేసిన పసుపు నీరు తాగడం వలన శరీరానికి విశేష ప్రయోజనాలు లభిస్తాయి.

# సినిమా

## ఒక్కరు కాదు ముగ్గురు !



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, దర్శకుడు అట్లీ కలయికలో సన్ పిక్చర్స్ నిర్మించబోయే ప్యాన్ ఇండియా మూవీకి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ శరవేగంగా జరుగుతోంది. ఈ వేసవిలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టేలా ప్లానింగ్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం బన్నీ గెటప్ కు సంబంధించిన వీఎఫ్ఎక్స్ ఎలా ఉండాలనే దాని మీద విదేశీ నిపుణుల బృందంతో కలిసి వర్క్ షాప్ చేస్తున్న అట్లీ టీమ్ వాటి గురించిన మైండ్ బ్లోయింగ్ డీటెయిల్స్ బయటికి రాకుండా జాగ్రత్త పడుతోంది. అయితే కొన్ని లీక్స్ వచ్చేస్తున్నాయి. వాటిలో ప్రధానమైంది అల్లు అర్జున్ ఇందులో ట్రిపుల్ రోల్ చేయబోతున్నాడనేది టాక్. ఇంకో ట్విస్ట్ ఏంటంటే ఒక పాత్ర పూర్తి యానిమేషన్ లో ఉంటుందట. మిగిలిన రెండింట్లో ఒకటి హీరో కాగా మరొకటి విలన్. ఇప్పటిదాకా ఇలాంటి ప్రయోగం ఏ ఇండియన్ హీరో చేయలేదు. చిన్న సీన్లు లేదా ఎపిసోడ్లలో కనిపించడం మాములే కానీ ఫుల్ లెన్త్ సినిమాలో చేసిన దాఖలాలు లేవు. ఒకదానితో మరొకటి సంబంధం లేకుండా ట్రీట్మెంట్ డిఫరెంట్ గా ఉంటుందని, అవెంజర్స్, డ్యూన్ తరహాలో ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని అంటున్నారు. హాలీవుడ్ స్టాండర్డ్ కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా అట్లీ రాసుకున్నారని సమాచారం. తెరకెక్కించడం కూడా అదే స్థాయిలో ఉండబోతోందట. అల్లు అర్జున్ కెరీర్ లోనే తొలి సైన్స్ ఫిక్షన్ మూవీగా బడ్జెట్ పరంగా ఎలాంటి రాజీ ఉండబోవడం లేదని చెన్నై టాక్.


## స్టార్ సినిమాను తొక్కేసిన చిన్నసినిమా

సూర్య.. తమిళంలో టాప్ స్టార్లలో ఒకడు. కార్తీక్ సుబ్బరాజ్‌కు దర్శకుడిగా మంచి స్థాయే ఉంది. పూజా హెగ్డే, జోజు జార్జ్, నాజర్.. ఇలా పెద్ద క్యాస్టింగ్ తోడై భారీ బడ్జెట్లో తెరకెక్కిన చిత్రం.. రెట్రో. చాలా ఏళ్లుగా సరైన విజయం లేక ఇబ్బంది పడుతున్న సూర్యకు ఇది పెద్ద బ్రేక్ ఇస్తుందనే అంచనాలు ఏర్పడ్డాయి విడుదలకు ముందు. రిలీజ్ రోజు ఈ సినిమాను తమిళ మీడియా, సూర్య ఫ్యాన్స్ ఆకాశానెత్తేశారు. కల్ట్ మూవీగా ప్రచారం చేశారు. కానీ తెలుగు ప్రేక్షకులు 'రెట్రో' సినిమా చూసి తలలు పట్టుకున్నారు. అసలు ఈ సినిమా కథేంటో.. హీరో పాత్రేంటో అర్థం కాక.. ఏమాత్రం ఎంగేజ్ చేయని సన్నివేశాలతో విసుగెత్తిపోయి థియేటర్ల నుంచి బయటికి వచ్చారు. కానీ తమిళ జనాలు మాత్రం ఈ సినిమా గురించి తొలి వీకెండ్లో ఎలివేషన్లు ఇచ్చుకుంటూనే సాగిపోయారు. కానీ తీరా చూస్తే ఈ చిత్రం తమిళనాట కూడా ఆశించిన వసూళ్లు రాబట్టలేకపోయింది. తెలుగులో తొలి రోజే డిజాస్టర్ అని తేలిపోయింది. తమిళంలో ఓ వారం రోజులు ఓ మోస్తరు వసూళ్లు రాబట్టిన 'రెట్రో' తర్వాత చల్లబడిపోయింది. 'టూరిస్ట్ ఫ్యామిలీ' అనే చిన్న సినిమా.. సూర్య మూవీకి చెక్ పెట్టింది. దర్శకుడు శశికుమార్, సీనియర్ నటి సిమ్రన్ ముఖ్య పాత్రలు పోషించిన సినిమా



ఇది. స్టార్లు లేకపోయినా కంటెంట్‌తో ఈ సినిమా ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంది. అభిషన్ అనే కొత్త దర్శకుడు చాలా హృద్యంగా ఈ సినిమాను తీసి ప్రేక్షకులను మెప్పించాడు.

## యమదొంగ లెక్క ఎందుకు తప్పింది



రీ రిలీజుల ట్రెండ్ ఎప్పటికప్పుడు అయిపోయింది అనుకున్నప్పుడంతా ఏదో ఒక సినిమా భారీ వసూళ్లు రాబట్టడం, మళ్ళీ ఇంకొన్ని క్యూ కట్టడం పరిపాటిగా మారిపోయింది. దీంతో ఈ ధోరణిని ఎలా అనాలసిస్ చేసుకోవాలో అర్థం కాక బయ్యర్లు తలలు పట్టుకుంటున్నారు. నిన్నటి నుంచి థియేటర్లలో అడుగు పెట్టిన యమదొంగకు ఆశించిన స్థాయిలో భారీ స్పందన లేకపోవడం చూసి ఎగ్జిబిటర్లు ఆశ్చర్యపోతున్నారు. పలు చోట్ల హౌస్ ఫుల్స్ కనిపించినప్పటికీ అన్ని సెంటర్లలో ఒకే తరహా స్పందన లేదు. మే 20 జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కాకుండా రెండు రోజుల ముందే విడుదల చేయడం కలిసి రాలేదు. ఆర్ఆర్ఆర్ లాంటి ఇంటర్నేషనల్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన రాజమౌళి దర్శకుడు. దేవర లాంటి రికార్డులు బద్దలు కొట్టిన జూనియర్ ఎన్టీఆర్ చేసిన మూవీ, వీటికి తోడు కీరవాణి సూపర్ హిట్ పాటలు. ఇవి చాలు అభిమానులు సెలబ్రేట్ చేసుకోవడానికి. కానీ యమదొంగకు రెస్పాన్స్ తగ్గిన విషయంలో పలు కారణాలు కనిపిస్తున్నాయి. జక్కన్న ఫిల్మోగ్రఫీలో యమదొంగ టాప్ 5 లో లేదు. బాహుబలి, మగధీర, విక్రమార్కుడు, ఛత్రపతి, సింహాద్రి తర్వాతే మూవీ లవర్స్ దీనికి చోటిస్తారు. పైగా శాటిలైట్ ఛానల్స్ లో చాలాసార్లు ప్రసారం కాగా యూట్యూబ్ లో 4k క్లారిటీతో ఉచితంగా అందుబాటులో ఉంది. గమనించాల్సిన పాయింట్ మరొకటి ఉంది. ఇటీవలే జగదేకవీరుడు అతిలోకసుందరిని వింటేజ్ సినీ ప్రియులు థియేటర్స్ లో చూసి ఎంజాయ్ చేశారు. దాని స్థాయికి తగ్గ కలెక్షన్లు వచ్చాయి.

## పెద్దాయన చేయనంటే సినిమా ఆపేయండి



బాలీవుడ్ కామెడీ బ్లాక్ బస్టర్స్ లో హేరాఫేరీది ప్రత్యేక స్థానం. 2000 సంవత్సరంలో వచ్చిన మొదటి భాగం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. మలయాళం సూపర్ హిట్ రాంజీరావ్ స్పీకింగ్ కు రీమేక్ అయినప్పటికీ ఒరిజినల్ వెర్షన్ కన్నా గొప్పగా ఆడిన ఈ క్లాసిక్ కి కొనసాగింపుగా హేరాఫేరీ 2 ఆరేళ్ళ తర్వాత 2006లో వచ్చింది. ఇది కూడా బ్లాక్ బస్టరే. దర్శకుడు ప్రియదర్శన్ ఒక కొత్త ఒరవడికి దారి చూపారని పత్రికలు ప్రశంసలతో ముంచెత్తాయి. అయితే సుమారు రెండు దశబ్దాలు అవుతున్నా మూడో భాగం అదిగో ఇదిగో అంటున్నారు తప్ప ఇప్పటిదాకా కార్యరూపం దాల్చలేదు. ఫైనల్ గా స్క్రిప్ట్ సిద్ధం చేసుకుని ప్రకటనకు రెడీ అయ్యారు. మరికొద్ది రోజుల్లో స్టార్టవుతుందనంగా హేరాఫేరీ 3లో తాను నటించడం లేదంటూ పరేష్ రావల్ పేర్కొనడం మూవీ లవర్స్ గుండెల్లో బాంబు వేసినట్టయ్యింది. ఎందుకంటే సోడాబుడ్డి కళ్లద్దాలు పెట్టుకుని బాబురావు గణపత్ రావు ఆప్టేగా ఆయన పెర్ఫార్మన్స్ హేరాఫేరీ రెండు భాగాలను నెక్స్ట్ లెవెల్ కు తీసుకెళ్లింది. ఇద్దరు హీరోలు అక్షయ్ కుమార్, సునీల్ శెట్టి ఉన్నప్పటికీ చాలా సీన్లలో తనదైన టైమింగ్ తో పరేష్ రావల్ డామినేట్ చేయడం రిపీట్ ఆడియన్స్ ని తీసుకొచ్చింది. హేరాఫేరీని తెలుగులో ధనలక్ష్మి ఐ లవ్ యుగా రీమేక్ చేస్తే అంత అనుభవమున్న సీనియర్ నరేష్ సైతం పరేష్ ని మ్యాచ్ చేయలేకపోయారు. కారణాలు ఏమైనా పరేష్ రావల్ లేకపోతే హేరాఫేరీ 3 ఆపేయమంటున్నారు సినీ ప్రియులు. బాబురావు ఆప్టే లేకుండా ఈ సిరీస్ ని చూడలేమంటూ తేల్చి చెబుతున్నారు.

## ఆయ్ హీరో మొదటి సినిమా



జూనియర్ ఎన్టీఆర్ బావమరిదిగా ఇండస్ట్రీకి వచ్చినా బ్యాక్ టు బ్యాక్ మూడు హిట్లతో బాగానే దూసుకుపోతున్న హీరో నితిన్ నార్నె ఇటీవలే శ్రీవిష్ణు సింగిల్ లో చిన్న క్యామియో చేశాడు. అయితే ఇప్పటిదాకా నితిన్ నార్నె డెబ్యూ మూవీ రిలీజ్ కాలేదంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా అదే నిజం. శ్రీశ్రీశ్రీ రాజావారు పేరుతో రూపొందిన లవ్ కం యాక్షన్ ఎంటర్‌టైనర్ జూన్ రెండో వారంలో విడుదల చేసేందుకు ప్లానింగ్ జరుగుతోందట. దీని ట్రైలర్ చాలా కాలం క్రితమే వచ్చింది. కొంచెం అటుఇటుగా రెండేళ్ల ముందే షూటింగ్ అయిపోయింది. కానీ రకరకాల కారణాల వాయిదా పడుతూ చివరికి మోక్షం దక్కించుకోనుందట. అలాని ఇదేదో అనుభవం లేని డెబ్యూ డైరెక్టర్ తీసిన సినిమా కాదు. శతమానం భవతి లాంటి నేషనల్ అవార్డు ఫ్యామిలీ మూవీ ఇచ్చిన సతీష్ వేగ్నేశ దర్శకుడు. ఇంత బ్రాండింగ్ ఉండి కూడా శ్రీశ్రీశ్రీ రాజావారు లేట్ కావడం ఆశ్చర్యమే. మ్యాడ్, ఆయ్, మ్యాడ్ స్క్వేర్ మూడు విజయవంతమయ్యాక నితిన్ నార్నెకు బాగానే మార్కెట్ పెరిగింది. వాటి సక్సెస్ లో తనది సోలో క్రెడిట్ కాకపోయినా ప్రామిసింగ్ హీరోగా మారిపోయాడు. కాకపోతే డెబ్యూ మూవీ ఇంత ఆలస్యం రావడం బిజినెస్ పరంగా నిర్మాతకు ఉపయోగపడుతుందేమో కానీ హీరోగా నితిన్ నార్నెకు దక్కే అడ్వాంటేజ్ తక్కువేనని చెప్పాలి టాక్ ఎక్స్ ట్రాడినరిగా వస్తే తప్ప. గతంలో విజయ్ దేవరకొండ, నిఖిల్ లాంటి యూత్ హీరోలు సైతం ఈ సమస్యను ఎదురుకున్నారు. ఒక బ్లాక్ బస్టర్ రాగానే ల్యాబ్ లో రిలీజ్ ఆగిపోయిన సినిమాలు తీసుకొచ్చి రిలీజ్ చేయడం జరిగింది.

## రాజాసాబ్ ఇప్పట్లో వస్తాడా..



ప్రభాస్ ఫ్యాన్స్ విపరీతమైన అంచనాలతో ఎదురు చూస్తూ వచ్చిన ది రాజా సాబ్ హఠాత్తుగా అప్డేట్లు ఆపేయడంతో కొన్ని నెలలు అయోమయం నెలకొన్న మాట వాస్తవం. ఒకపక్క ఫౌజీ షూట్ వేగంగా జరగడం లేనిపోని అనుమానాలను తీసుకొచ్చింది. తాజా సమాచారం మేరకు ది రాజా సాబ్ చిత్రీకరణ ఇంకో 30 రోజులు చేస్తే అయిపోతుందట. ఆ మేరకు దర్శకుడు మారుతీ ప్లానింగ్ సిద్ధం చేసి ఎక్కడ టాకీ పార్ట్ తీయాలి, పాటలకు ఏ లొకేషన్లు కావాలి వగైరా హోమ్ వర్క్ మొత్తం చేసి డార్లింగ్ డేట్స్ కోసం ఎదురు చూస్తున్నట్టు తెలిసింది. అన్నీ కుదిరితే ఈ నెలాఖరులో టీజర్ లాంచ్ చేయాలని చూస్తున్నారు. విదేశాల నుంచి ప్రభాస్ తిరిగి వచ్చేశాడు కాబట్టి ప్రధాన టెన్షన్ తీరినట్టే. ముందు రాజా సాబ్ టీజర్ డబ్బింగ్ చెప్పాక డేట్ల వ్యవహారం చూడబోతున్నాడు. ప్రస్తుతం తను అవసరం లేని సీన్లను తీస్తున్నారు. సంజయ్ దత్ తో పాటు ఇతర క్యాస్టింగ్ ఇందులో పాల్గొంటోందట. అంతా బాగానే ఉంది కానీ ప్రభాస్ ఏకబికిన ముప్పై రోజుల కాల్ షీట్స్ ఇవ్వడం అంత సులభంగా కనిపించడం లేదు. ఎందుకంటే ఫౌజీ కూడా సమాంతరంగా జరుగుతోంది. రెండింటికి అడ్జస్ట్ చేయగలిగితే ఇబ్బంది లేదు. కాకపోతే లుక్స్ పరంగా రెండూ ఒకటే కాదు కాబట్టి ఈ ఒక్క విషయంలో ఎలాంటి జాగ్రత్త తీసుకుంటారో చూడాలి. విడుదల తేదీ విషయంలో ది రాజా సాబ్ ఎలాంటి ఆప్షన్లు పెట్టుకోలేదని తెలిసింది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీనే నిర్మించిన మిరాయ్ ఆగస్ట్ 1 విడుదల కాబోతున్న నేపథ్యంలో ప్రభాస్ మూవీని వీలైతే డిసెంబర్ లో థియేటర్లకు తీసుకొచ్చేలా ప్రణాళిక సిద్ధమవుతోందని అంటున్నారు.

## జూన్ లో 'ఫణి' విడుదల

టాలెంటెడ్ డైరెక్టర్ డాక్టర్ వీఎన్ ఆదిత్య రూపొందిస్తున్న గ్లోబల్ మూవీ "ఫణి". ఈ థ్రిల్లర్ సినిమాను ఓ. ఎం. జీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై, ఏయు & ఐ స్టూడియో సమర్పణలో డాక్టర్ మీనాక్షి అనిపిండి ఇంగ్లీషు, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఒక నల్ల పాము(బ్లాక్ పైన్) ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ విజువల్ వండర్ మూవీలో కేథరిన్ ట్రెసా, మహేష్ శ్రీరామ్, నేహాకృష్ణ, తనికెళ్ల భరణి, కాశీ విశ్వనాథ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ రోజు నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి అనిపిండి పుట్టినరోజు సందర్భంగా ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన మూవీ టీమ్ సినిమా రిలీజ్ అప్డేట్ ఇచ్చారు. జూన్ నెలాఖరులో "ఫణి" చిత్రాన్ని గ్లోబల్ మూవీగా రిలీజ్ చేయబోతున్నట్లు వెల్లడించారు. సంగీత దర్శకురాలైన డాక్టర్ మీనాక్షి అనిపిండి అమెరికాలో మీనాక్షి సుస్వర అకాడెమీ ద్వారా లైట్ మ్యూజిక్, కర్ణాటిక్ మ్యూజిక్, లలిత సంగీతం నేర్పిస్తూ నేటి తరానికి మన సంగీత వారసత్వాన్ని అందిస్తున్నారు. మరోవైపు "ఫణి" చిత్రంతో ఒక విభిన్న ప్రయత్నం చేస్తూ నిర్మాతగా తన అభిరుచి చాటుకుంటున్నారు డాక్టర్ మీనాక్షి అనిపిండి. ఈ చిత్రానికి ఆమె నిర్మాణ బాధ్యతలతో పాటు సంగీతాన్ని అందించారు. డాక్టర్ మీనాక్షి అనిపిండి "ఫణి" చిత్రానికి అందించిన సంగీతం ప్రధాన ఆకర్షణ కాబోతోంది. ప్రేక్షకులకు ఒక సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేందుకు "ఫణి" మూవీ సిద్ధమవుతోంది.



## మిథున్ చక్రవర్తికి బీఎంసీ నోటీసులు

ప్రముఖ బాలీవుడ్ సినీనటుడు మిథున్ చక్రవర్తికి బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) షోకాజ్ నోటీసులిచ్చింది. మలాడ్‌లోని ఆయన ఆస్తిలో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారంటూ... ఈ నెల 10వ తేదీన బీఎంసీ అధికారులు ఈ నోటీసును పంపినట్లు తెలుస్తుంది. బీఎంసీ నోటీసు ప్రకారం... మిథున్ చక్రవర్తి తన ప్రాంగణంలో గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మెజనైన్ ఫ్లోర్‌ను ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించారు. మెజనైన్ ఫ్లోర్ అంటే రెండు అంతస్తుల మధ్య ఉండే అదనపు అంతస్తు. వీటితో పాటు, ఇటుకలతో కట్టిన గోడలు, చెక్క పలకలు, గాజు అద్దాలు, ఏసీ షీట్లతో 10X10 అడుగుల విస్తీర్ణంలో మూడు తాత్కాలిక నిర్మాణాలను కూడా అనుమతి లేకుండానే నిర్మించినట్లు బీఎంసీ గుర్తించింది. ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని బీఎంసీ మిథున్ చక్రవర్తిని ఆదేశించింది. అలా చేయని పక్షంలో ముంబై మున్సిపల్ కార్పొరేషన్ చట్టంలోని సెక్షన్ 475 ఎ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ఒకవేళ అనుమతి లేని నిర్మాణాలను తొలగించడంలో విఫలమైతే, ఈ సెక్షన్ కింద చర్యలు తీసుకునే అధికారం బీఎంసీకి ఉంటుంది.



# అందాల పోటీలే కాదు.. అగ్ని ప్రమాదాలు పట్టించుకోండి

**హైదరాబాద్ :** అందాల పోటీల మీద పెట్టే ఖర్చు ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలన్నారు. పాతబస్తీ చార్మినార్‌లోని గుల్జార్ హౌస్ సమీపంలో జరిగిన అగ్ని ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని సోమవారం నాడు కేటీఆర్ పరిశీలించారు. హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద అగ్నిప్రమాదం, ఎక్కువ ప్రాణాలు పోయిన దుర్ఘటన ఇదన్నారు. క్షతగాత్రులను, బాధిత కుటుంబసభ్యులను కేటీఆర్ ఓదార్చారు. ప్రభుత్వం అందాల పోటీలపై చూపే శ్రద్ధ, అగ్నిప్రమాదాలు, వాటి నివారణపై పెడితే బాగుండేదన్నారు. చనిపోయిన తరువాత ఏదో రూ.5 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు, ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలు కాదు రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎప్పటినుంచో వ్యాపారి కుటుంబం అక్కడే నివాసం



ఉంటోంది. దురదృష్టవశాత్తూ అగ్నిప్రమాదం జరిగి, ఒకే కుటుంబంలో ఏకంగా 17 మంది చనిపోవడంపై విచారం వ్యక్తం చేశారు. వారు జీవనోపాధికి దోహద పడాలంటే భారీ పరిహారం అందించి ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కుటుంబంలో జరిగిన విషాదం, మరో కుటుంబానికి జరగకుండా ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ లోనే కాదు జిల్లాల్లోనూ రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో తక్షణం వారికి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి కేటీఆర్ సూచించారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటుంబ సభ్యులను కోల్పోయామని బాధితులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారని కేటీఆర్ గుర్తుచేశారు. అగ్నిప్రమాదం జరిగిందని సమాచారం తెలియగానే అవసరమైన పరికరాలు లేకుండా అంబులెన్స్, అరకొర నీళ్లతో ఫైరింజన్లు వస్తే ఏం లాభమన్నారు.ఆ కుటుంబంలో 17 మంది చనిపోయినా వారు ఎలాంటి రాజకీయాలు చేయడం లేదని, తమకు చుట్టుపక్కల వారు సాయం చేశారని.. మరో కుటుంబానికి ఈ గతి పట్టకుండా చూడాలని మాత్రమే బాధిత కుటుంబం చెప్పిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గుర్తించాలన్నారు. పక్కనే పోలీస్ స్టేషన్ ఉంటే అక్కడ నుండి ఇద్దరు పోలీసులు మాత్రమే వచ్చారు అంటూ బాధిత మహిళ తన గోడు కేటీఆర్‌కు వెళ్లబోసుకున్నారు. నిర్లక్ష్యం కారణంగానే వారి ప్రాణాలు దక్కలేదని, ఆక్సిజన్ మాస్కులు ఉంటే కొందరైనా బతికేవారని అన్నారు.

# జూన్ ఫస్ట్ నుంచి థియేటర్స్ బంద్ ఎగ్జిబిటర్స్ వర్సెస్ డిస్ట్రిబ్యూటర్స్

**హైదరాబాద్ :** మూవీ లవర్స్‌కు ఇది నిజంగా షాకింగ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు మూవీ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన సినిమాలు ప్రదర్శించలేకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. తెలుగు ఫిల్మ్ ఛాంబర్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, సురేశ్ బాబు సహా 60 మంది ఎగ్జిబిటర్స్ హాజరయ్యారు.ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య చాలాకాలంగా పర్సంటేజీలపై చర్చ సాగుతోంది. రెంటల్ విధానంలో మూవీస్ ప్రదర్శించడం సాధ్యం కాదని ఎగ్జిబిటర్స్ వాదిస్తుంటే.. వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్స్ తేల్చిచెప్పారు. దీంతో ఇరువురి మధ్య ఆ సమస్య అలాగే ఉండిపోయింది. ఈ వ్యవహారం నిర్మాతలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఏర్పాటైన ఎగ్జిబిటర్ల సంయుక్త సమావేశంలో పర్సంటేజీలు, గవర్నమెంట్ పాలసీలపై చర్చించారు. నిర్మాతలకు లేఖ రాయాలని నిర్ణయించారు.పర్సంటైల్ విధానాన్ని గతంలో 3 భాగాలుగా డివైడ్ చేస్తూ తెలంగాణ ఎగ్జిబిటర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారు. వాటిని ఓసారి పరిశీలిస్తే..

రూ.30 కోట్ల కంటే ఎక్కువగా నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 75 శాతం డిస్ట్రిబ్యూటర్, 25 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 55 శాతం డిస్ట్రిబ్యూటర్, 45 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండేది.

రూ.10 కోట్ల నుంచి రూ.30 కోట్ల వరకూ నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 60 శాతం డిస్ట్రిబ్యూటర్, 40 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. నాలుగో వారం 30 శాతం డిస్ట్రిబ్యూటర్,



70 శాతం ఎగ్జిబిటర్ పర్సంటైల్‌గా ఉండాలి.

రూ.10 కోట్ల లోపు నైజాం హక్కులు కలిగిన సినిమాలకు ఫస్ట్ వీక్ 50 శాతం డిస్ట్రిబ్యూటర్, 50 శాతం ఎగ్జిబిటర్.. సెకండ్ వీక్ 40 శాతం డిస్ట్రిబ్యూటర్, 60 శాతం ఎగ్జిబిటర్.. థర్డ్ వీక్ 30 శాతం డిస్ట్రిబ్యూటర్, 70 శాతం ఎగ్జిబిటర్‌కు ఉండేది.

అలాగే.. పెద్ద, మీడియం సినిమాలకు 73 శాతం డిస్ట్రిబ్యూటర్, 27 శాతం ఎగ్జిబిటర్ తీసుకునేలా నిర్ణయించారు. తాజాగా.. ఎగ్జిబిటర్స్, డిస్ట్రిబ్యూటర్స్ మధ్య సమస్య తేలకపోవడంతో థియేటర్స్ బంద్ చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల రిలీజ్ అయ్యే మూవీస్‌కు ఈ నిర్ణయం నిజంగా ఇబ్బందే అనే చెప్పాలి.

జూన్‌లో భారీ మూవీస్మరోవైపు.. జూన్‌లో భారీ మూవీస్ రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేశారు. పవర్ స్టార్ ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచర్ 'హరిహర వీరమల్లు' జూన్ 12న రిలీజ్ కానుంది. అటు.. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలు పోషించిన అవెయిటెడ్ మూవీ 'కుబేర' జూన్ 20న రిలీజ్ కానుంది. ఇక మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' సైతం జూన్ 27న రిలీజ్ కానున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. పాన్ ఇండియా మూవీస్ రిలీజ్ కావాల్సిన టైంలో థియేటర్స్ బంద్ అంటూ ఎగ్జిబిటర్స్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది.

# సిబిల్ స్కోరు నిబంధనలపై యువత ఫైర్

**హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం స్కీమ్ దరఖాస్తుదారులకు 'సిబిల్ స్కోర్ టెన్షన్ పట్టుకుంది. దీని ఆధారంగానే బ్యాంకర్లు రుణాలు మంజూరు చేస్తే? తమ పరిస్థితేంటన్న భావనలో చాలా మంది ఉన్నారు. మరోవైపు సిబిల్ స్కోర్ ఆధారంగా ఎంపిక ఉండదని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటన చేసినప్పటికీ? దరఖాస్తుదారుల్లో అనుమానాలు తొలగిపోవటం లేదు.రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు రాయితీలపై రుణ సదుపాయం అందించేందుకు ప్రభుత్వం? రాజీవ్ యువ వికాసం స్కీమ్ అమలు చేస్తోంది. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ పథకానికి అన్ని జిల్లాల నుంచి భారీగా అప్లికేషన్లు అందాయి. ఏకంగా 15 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి. అర్హతలకు తగ్గటుగా? అందుబాటులో ఉన్న యూనిట్లకు దరఖాస్తు చేసుకున్నారు.మరోవైపు రాజీవ్ యువ వికాసం స్కీమ్ అర్హుల ఎంపిక ప్రక్రియపై తెలంగాణ సర్కార్ కసరత్తు కొనసాగుతోంది. ప్రస్తుతం మండల స్థాయిలో వెరిఫికేషన్ జరుగుతుండగా? ఆపై జిల్లా కమిటీలకు సిఫార్సు చేస్తున్నారు. ఆ తర్వాత అర్హుల జాబితాలను వెల్లడిస్తారు.ఇదిలా ఉంటే అర్హుల ఎంపికలో బ్యాంకర్లు సిబిల్ స్కోర్ ను ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటున్నారనే ప్రచారం జోరుగా జరుగుతోంది. సిబిల్ స్కోర్ బాగుంటేనే స్కీమ్ కు అర్హత లభించే అవకాశం ఉంటుందన్న వార్తలు వినిపిస్తున్నాయి. ఈ వార్తలతో చాలా మంది దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.సిబిల్ స్కోర్ నిబంధన వార్తల నేపథ్యంలో ఇటీవలనే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క స్పందించారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని చేస్తున్న ప్రచారం అవాస్తవమని కొట్టిపారేశారు. ఇలాంటి వార్తలను నమ్మవద్దని కోరారు. జూన్ 2వ తేదీ నుంచి నియోజకవర్గాల వారీగా శాంక్షన్ లెటర్ల పంపిణీ




జరుగుతుందన్నారు.ఉముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ సిబిల్ స్కోర్ నిబంధన అంశంపై ప్రచారం ఆగటం లేదు. సిబిల్ స్కోర్ 700 పైగా ఉండాలని? అలాంటి వారికే ప్రాధాన్యత ఉంటుందనే వార్తలు తెరపైకి రావడంతో నిరాశకు లోనవుతున్నారు.దరఖాస్తుదారుల బ్యాంక్ లావాదేవీల పరిశీలనతో పాటు పాన్ కార్డు ద్వారా వివరాలను సేకరిస్తున్నారు. గతంలో ఏమైనా రుణాలు తీసుకున్నారా..? తీసుకుంటే ఏ విధంగా రుణాల చెల్లింపు ప్రక్రియ జరిగింది..? వంటి అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు వైపు నుంచి పకడ్బందీగా ధ్రువపత్రాల పరిశీలన కొనసాగుతుండగా? సిబిల్ స్కోర్ ను కూడా ప్రమాణికంగా తీసుకుంటున్నారా..? అనే చర్చ జోరుగా జరుగుతోంది.సిబిల్ స్కోర్ అనేది ప్రతి ఒక్కరికి ఉండకపోవచ్చు. దీంతో చాలా మంది దరఖాస్తులు అయోమయానికి గరువుతున్నారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటన చేసినప్పటికీ? ఈ ప్రచారం మాత్రం ఆగటం లేదు. మరోవైపు లబ్ధిదారుల జాబితాల వెల్లడికి సమయం దగ్గరపడుతోంది. జూన్ 2న మంజూరు పత్రాలను అందజేస్తారు. సమయం దగ్గరపడుతున్న వేళ?. సిబిల్ స్కోర్ విషయంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలని పలువురు దరఖాస్తుదారులు కోరుతున్నారు?!సిబిల్ స్కోర్ వార్తలు ప్రచారమవుతున్న వేళ తెలంగాణ ప్రభుత్వం నుంచి స్పష్టమైన ప్రకటన ఉంటుందా..? దరఖాస్తుదారుల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుంటుందా..? అనేది ఉత్కంఠగా మారింది?!

## దేశంలో తెలంగాణ నంబర్ వన్

-మొదటిపేజీ తరువాయి

చేశారు. సోలార్ విద్యుత్‌తో ఆదాయం వచ్చేలా చేస్తామని తెలిపారు. తెలంగాణలో కోటి 35 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి సాధించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. పండిన సన్నబియ్యం ప్రతి పేదవాడికీ అందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పుకొచ్చారు. 50 లక్షల పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టామని, మహిళా సంఘాలను పెట్రోల్ బంక్‌లకు యజమానులను చేశామని అన్నారు. హైటెక్ సిటీలో తమ ఉత్పత్తులు అమ్ముకునేలా 3 ఎకరాలు కేటాయించామని పేర్కొన్నారు. మహిళలే ఆర్టీసీ బస్‌లు అద్దెకు తిప్పుకునేలా చేశామని సీఎం రేవంత్ రెడ్డి ఉద్ఘాటించారు.

**దేశంలో తెలంగాణ నంబర్ వన్..**

'అచ్చంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీకృష్ణకు ఎంత బాధ్యత ఉందో.. ఈ ప్రాంత బిడ్డగా నాకూ అంతే ఉంది. ఆనాడు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం ధర్నాలు చేశారు. ఇప్పుడు త్వరగా నోటిఫికేషన్‌లు ఇవ్వవద్దని నిరుద్యోగులు కోరుతున్నారు. నిత్యావసర సరకుల ధరలు పెరగకుండా నియంత్రించడంలో దేశంలో తెలంగాణ నంబర్ వన్. శాంతి భద్రతల విషయంలో దేశంలో మన రాష్ట్రం నంబర్ వన్. నిరుద్యోగ సమస్య పరిష్కారంలో దేశంలో నంబర్ వన్. పాలమూరు బిడ్డలకు పరిపాలన చేతకాదని అన్న వారికి.. మనం నంబర్ వన్‌లో ఉండి గట్టి సమాధానం చెప్పాం. ఇదే సరిపోదు.. ఇంకా అభివృద్ధి పనులు చేయాలి. 54 ఏళ్ల క్రితం పాకిస్థాన్‌తో యుద్ధం చేసి.. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేసిన ఘనత ఇందిరమ్మది. ఇప్పటికీ ప్రతీ ఇంటిలో ఇందిరమ్మ అంటే అభిమానం. ఇందిరమ్మ పేరుతోనే ఈ పథకం తెచ్చాం. నల్లమల డిక్లరేషన్‌లో భాగంగా తండాలు, గూడాల్లో ఆరు లక్షల ఎకరాల్లో సోలార్ విద్యుత్ ద్వారా పంటలు పండించి వారి జీవితాల్లో వెలుగులు నింపుతాం. మాకు మీ అండ ఉంది. సోషల్ మీడియాలో కొంతమంది చేస్తున్న విమర్శలు మాకు లెక్క కాదు. వారిని నేను పట్టించుకోను' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## అద్భుత క్షేత్రం కాళేశ్వరం

-మొదటిపేజీ తరువాయి

ఆతిథ్యమిచ్చిందని, కాళేశ్వరం పుష్కరాలకు విచ్చేసే 50 లక్షల మందికి ఆతిథ్యం ఇవ్వాలని అన్నారు. సోమవారం మధ్యాహ్నం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణతో కలిసి కాళేశ్వరం విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు కేంద్ర సహాయ మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి సంజయ్ కి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్ని ఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా ఈరోజు కాళేశ్వరం విచ్చేసి పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం రు. 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 60 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.

# వైభవంగా 'గుండా' వారి నిశ్చితార్థం!



వరంగల్, మే 19(ఉదయం జిల్లా ప్రతినిధి) : గిఫ్ట ఆర్టికల్స్ ప్రముఖ వ్యాపారి గుండా నిర్మల అమర్నాథ్ గుప్తా ప్రథమ పుత్రిక చిలసౌ సాయి శివానీ విత్ చి హర్షవర్ధన్ ల నిశ్చితార్థం గోల్డెన్ పంక్షన్ హాల్ లో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, గణేష్ పల్లి మాజీ సర్పంచ్ వేముల సౌందర్య, తెలంగాణ ఆన్ లైన్ మీడియా వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి, ఢీంబాయ్ టీవీ సీఈవో వేముల సదానందం నేత, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ, అంచూరి శ్రీదేవి అంచూరి కరుణాకర్ లు పాల్గొన్నారు. అతిత్వరలో వివాహం చేసుకొని వైవాహిక జీవితంలో అడుగిడనున్న నూతన వధూవరులకు ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు.

# మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన...

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు

కోరుట్ల మే 19 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల మండలం జోగినపల్లి గ్రామంలో నూతనంగా స్థానిక రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించి సోమవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో జువ్వడి కృష్ణారావు తో పాటు కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాళ్ళ సత్యనారాయణ కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు ఇంద్రాల హరీష్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి సైదు గంగాధర్ సహదేవ్ అశోక్ అంబేద్కర్ రమేష్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.